సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER
ఆదివారం • 4 మార్చి 2018 । సంపుటి : 20 సంచిక : 216 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad
Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com
/leaderramanamurthy/

విజయం మాదే..


త్రిపుర, నాగాలాండ్‌ల్లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించామని శనివారం దసపల్లా హెూటల్‌లో జరిగిన బీజేపీ కోర్ కమిటీ సమావేశంలో విజయ సంకేతం చూపుతున్న బీజేపీ నేతలు జాతీయ సంయుక్త కార్యనిర్వహక కార్యదర్శి సతీష్, ఎంపీ హరిబాబు, ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు - న్యూస్ లీడర్ / విశాఖపట్నం

ఈశాన్య రాష్ట్రాల్లో బీజేపీ పాగా

కాంగ్రెస్‌దే మేఘాలయ

త్రిపుర..నాగాలాండ్‌లో బీజేపీ కూటమి హవా

త్రిపుర (60)	ఆధిక్యం	గెలుపు	నాగాలాండ్ (60)	ఆధిక్యం	గెలుపు	మేఘాలయ (60)	ఆధిక్యం	గెలుపు
బీజేపీ	41	0	బీజేపీ	31	00	బీజేపీ	6	00
కాంగ్రెస్	0	0	కాంగ్రెస్	0	0	కాంగ్రెస్	21	0
సీపీఎం	18	0	ఎన్‌పీఎఫ్	24	0	ఎన్‌పీపీ	16	0
ఇతరులు	0	0	ఇతరులు	5	0	ఇతరులు	5	0



ప్రత్యేక ప్రతినిధి:
ఈశాన్య రాష్ట్రాలైన త్రిపుర, మేఘాలయా, నాగాలాండ్‌లో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఓట్ల లెక్కింపు భారీ భద్రత నడుమ కొనసాగింది. ఇప్పటికే ఈశాన్య భారతంలోని మూడు రాష్ట్రాల్లో అధికారాన్ని కైవసం చేసుకున్న భారతీయ జనతా పార్టీకి ఈ మూడు రాష్ట్రాల ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా మారాయి. కమ్యూనిస్టుల కంచుకోటగా ఉన్న త్రిపురలో భాజపా కూటమి ఆధిక్యంలో దూసుకెళ్లింది. పాతికేళ్లుగా అధికారంలో ఉన్న వామపక్షాలను గద్దె దిచ్చి కమల జెండా ఎగురవేయానున్నారు. భాజపా, వామపక్షాల మధ్య హోరాహోరీ పోరు సాగింది. ఇక మేఘాలయాలో మాత్రం కమలం పార్టీ వెనుకబడిపోయింది. కాంగ్రెస్ పార్టీకి ఇదో ఊరట. ఆ పార్టీ ఆధిక్యంలో దూసుకుపోయింది. నాగాలాండ్‌లోనూ భాజపా కూటమి పార్టీ అయిన ఎన్‌పీఎఫ్+ ఆధిక్యంలో ఉంది. బీజేపీకి గట్టి పోటీనే ఎదురైంది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను నిజం చేస్తూ రెండు రాష్ట్రాల్లో బీజేపీ జోరు కొనసాగించింది.

త్రిపురలో హోరాహోరీ..
త్రిపురలో వామపక్షాలకు ఈసారి ఎదురుదెబ్బ తగిలే అవకాశముందని.. భాజపా జయకేతనం ఎగురవేస్తుందని ఇప్పటికే ఎగ్జిట్ పోల్స్, ప్రీపోల్స్ సర్వేలు చెప్పాయి. ప్రస్తుతం వెలువడిన ఫలితాలు కూడా ఆ ప్రకారంగానే ఉన్నాయి. తొలి గంటల్లో వామపక్షాల కూటమి ఆధిక్యం దిశగా సాగినప్పటికీ.. ఆ తర్వాత భాజపా అధిగమించింది. త్రిపురలో మొత్తం 60 స్థానాలకుగాను 59 స్థానాల్లో ఫిబ్రవరి 18న ఎన్నికల పోలింగ్ నిర్వహించారు. భాజపా 41 స్థానాల్లో ముందంజలో ఉండగా.. లెఫ్ట్ కూటమి 18 స్థానాల్లోని ఆధిక్యంలో కొనసాగుతోంది. ఇక త్రిపురలో కాంగ్రెస్ ఇంకా ఖాతా తెరవలేకపోయింది.



మేఘాలయాలో కాంగ్రెస్ హవా..
మేఘాలయాలో కాంగ్రెస్ దూసుకుపోయింది. మొత్తం 59 సీట్లు ఉన్నాయి. ప్రభుత్వ ఏర్పాటుకు 31 సీట్లు కావాలి. కాంగ్రెస్ 21 స్థానాల్లో, ప్రత్యర్థి నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పీపీ) 16 సీట్లు, బీజేపీ కేవలం 6 సీట్లలో మాత్రమే ఆధిక్యంలో ఉంది. ఇతరులు 5 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నారు. మేఘాలయాలో హంగ్ ఏర్పడే అవకాశాలున్నాయని మిగతా 2లో ▶

ఎల్‌జీ పాలిమెర్స్‌లో ప్రమాదం

ఒకరు సజీవ దహనం

సింహాచలం,న్యూస్‌లీడర్
వెంకటాపురంలో వున్న ఎల్‌జీ పొలిమెర్స్‌లో శనివారం ఉదయం ఘోర ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో నూనెలు కుమార్ రాజా అనే వ్యక్తి కాలి శవమయ్యాడు. ఎల్ జి పొలిమెర్స్ నిర్లక్ష్యం వలనే ఈ సంఘటన జరిగినట్లుగా తెలుస్తోంది. గత రెండు నెలలుగా అక్కడి తోటలో టేక్ మొక్కల నుండి రాలిన ఎండు ఆకులను యాజమాన్యం తగలపెట్టిస్తోంది. అయితే చనిపోయిన కుమార్ రాజా తో పాటు మరి కొంతమంది కాంట్రాక్ట్ కార్మికులు ఆకులను కాల్చే పనిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఉదయం 8 గంటలకే ఇక్కడ పనిలోకి వచ్చిన సిబ్బంది ఆకులు మంట పెడదామనుకుంటే గాలికి మంటలు భారీగా వ్యాపించి, అందులో చిక్కుకుని కుమార్ రాజు మృతి చెందాడు. యాజమాన్యం ఎటువంటి ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వలనే ఈ ప్రమాదం జరిగిందని మృతుని బంధువులు ఆరోపిస్తున్నారు.



సిరియాలో ఆగని నరమేధం..



డమస్కస్ : కల్లోల సిరియాలో నరమేధం ఇంకా ఆగలేదు. అంతర్జాతీయ సమాజం అభ్యర్థనను పక్కనపెడుతూ, ఐక్యరాజ్యసమితి ఆదేశాలను బేఖాతరుచేస్తూ సిరియా సైన్యం మరోసారి వైమానిక దాడులు జరిపింది. తూర్పుగౌటాలోని నివాస మిగతా 7లో ▶

మళ్లీ తుపాకుల మోత

కాల్పులతో దద్దరిల్లుతున్న కోడిపుంజుల గుట్ట

పోలీసులు, మావోయిస్టుల మధ్య కొనసాగుతున్న కాల్పులు

ప్రత్యేక ప్రతినిధి
తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని అటవీప్రాంతంలో శుక్రవారం జరిగిన భారీ ఎన్‌కౌంటర్ మరవకముందే మరో సారి ఆ ప్రాంతం కాల్పులతో దద్దరిల్లుతోంది. పక్కా సమాచారంతో పోలీసులు మావోయిస్టుల కదలికలను గుర్తించి దాడి చేయడంతో కాల్పుల మోత మోగుతోంది. పూజారి కాకేరు తడపాల అడవుల్లో పోలీసులు, మావోయిస్టుల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి. దీంతో కోడిపుంజుల గుట్ట కాల్పులతో దద్దరిల్లుతోంది. శుక్రవారం జయశంకర్ మిగతా 2లో ▶



మూడు పొగడ్తలు.. ఆరు ప్రశంసలు..

ఇదీ... వైకాపా శిక్షణా తరగతుల తీరు



విజయనగరం, న్యూస్‌లీడర్: మూడు పొగడ్తలు.. ఆరు ప్రశంసలు.. మూడు ఆహాలు.. ఆరు ఓహోలు.. ఇది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయనగరం జిల్లా పరిధిలో మూడు రోజుల పాటు జరిగిన శిక్షణా తరగతుల సారాంశం. భూత్‌లెవిల్ కమిటీ సభ్యులకు నియోజకవర్గాల వారీగా శిక్షణా తరగతులను విజయనగరంలోని ఒక ఫంక్షన్‌హాల్‌లో మూడు రోజుల పాటు నిర్వహించారు. రోజుకి 800 మంది చొప్పున కమిటీ సభ్యులు హాజరైన ఈ శిక్షణా తరగతుల్లో అన్ని విభాగాలకు సంబంధించి అవగాహన కల్పించేలా చర్యలు తీసుకున్నారు. సభ్యులందరికీ పార్టీకి సంబంధించిన నవరత్నాలతో పాటు, వ్యక్తిత్వ వికాసం, స్థానిక సంస్థలు, సమాచార హక్కుచట్టంపై అవగాహన కల్పించారు. రాజకీయ బోధనే ఎక్కువ.. కాగా శిక్షణా తరగతుల్లో ఎక్కువ భాగం రాజకీయ బోధనకే కేటాయించారు. వాటికి రాజకీయ శిక్షణా తరగతులని పేరుపెట్టారు. అలాగనీ రాజకీయ శాస్త్రాన్ని, రాజకీయ స్థితిగతులనీ, నాయకత్వ లక్షణాలని బోధించిన పాపాన పోలేదు. కేవలం రాజకీయంగా అధికారపక్ష నాయకులను, వారు చేపడుతున్న మిగతా 2లో ▶

మరోసారి ఆర్థిక సంక్షోభంలో అమెరికా

న్యూయార్క్ : అగ్రరాజ్యం అమెరికా మరోసారి ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతోందట. 2008లో ఎదుర్కొన్న సంక్షోభం మాదిరే మళ్లీ తలెత్తే అవకాశాలున్నాయని మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ తెలిపారు. ఇటీవల జరిగిన మిగతా 7లో ▶



ఎలుకల రైలు ప్రయాణం

సురక్షిత స్థావరాలుగా ఎంచుకున్న మూషికాలు

- కడుపునిండా తిండి.. విశాలమైన విహారం
- ప్రయాణీకులకు, సిబ్బందికి తప్పని తిప్పలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: విశ్వంలో తమకూ సమాన హక్కులు న్నాయంటున్నాయి ఎలకలు. తమకంటే రైలు పరుగు ఎక్కువా ఏంటి అంటూ...పరుగులు పెడుతున్నాయి... ఇళ్లు, కార్యాలయాలు, సంధులు గొందులు, పుట్టలు, పొలాలు ఇలా అక్కడా.. ఇక్కడా తిరిగి తిరిగి వాటికి బోరుకొట్టాయి కాబోలు.. ఇప్పుడు ఏం చక్కా రైలెక్కి ప్రయాణీకులతో పోటీపడుతున్నాయి. పైసా ఖర్చు మిగతా 7లో ▶



జగమేమాయ!



ఇది మామూలు 'సన్'స్ట్రోక్ కాదు సార్.. డబుల్ స్ట్రోక్‌లా ఉంది..!

వన్ షాట్.. త్రీ బర్డ్స్

ఏసీబీ దూకుడు

రెడ్‌హ్యాండ్‌గా పట్టుబడ్డ ముగ్గురు అవినీతి ఉద్యోగులు

చిరు ఉద్యోగాలైనా... సంపాదించింది భారీగానే

వివిధశాఖల్లో ఏసీబీ గుబులు

విశాఖపట్నం(క్రైం),న్యూస్ లీడర్: రెవెన్యూ, జీవీఎంసీ శాఖలో కింది స్థాయి నుండి పాతుకుపోయిన అవినీతిని ఏసీబీ బట్టబయలు చేసింది. అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా వున్న రెవెన్యూ, జీవీఎంసీ పట్టణ విభాగాల్లో జరుగుతున్న అవినీతి భాగోతాలపై చాలా కాలంగా ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో అటువైపుగా ఏసీబీ దృష్టిసారించి కొరఢా ఝులిపించింది. ఆయా శాఖల్లో చేసేది చిరుద్యోగమైనా పెద్ద ఎత్తున అక్రమ ఆస్తులు కూడేసుకుంటున్న మిగతా 7లో ▶



దారి మళ్లించి దెబ్బతీసిన ఏసీబీ

అవినీతి నిరోధక శాఖ ఇటీవల కాలంలో తనదైన శైలిలో వ్యవహరిస్తోంది. గతంలో ఏసీబీ ముమ్మరంగా దాడులు నిర్వహించినా కేవలం కిందిస్థాయి సిబ్బంది మాత్రమే వీరికి పట్టుబడేవారు. దీంతో "పెద్ద చేపలను వదలి .. చిన్న చేపలనే" పట్టుకుంటున్నారంటూ అపవాద మోసింది. దీన్ని సవాల్‌గా తీసుకున్న ఏసీబీ మిగతా 7లో ▶

సంచలన వార్తాపత్రిక
లీడర్ క్లాసిఫైడ్స్

విశాఖపట్నం | ఆదివారం 4-3-2018

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

అప్పుడు డిపాజిట్లే దక్కలేదు.. ఇప్పుడు అధికారం

ఢిల్లీ: త్రిపురలో భాజపా విజయం దాదాపు ఖరారైపోయింది. కమ్యూనిస్టుల కంచుకోటగా ఉన్న త్రిపుర ఈసారి భాజపా ఖాతాలోకి వెళ్లిపోయింది. గతంలో ఇక్కడ డిపాజిట్లు కూడా దక్కని భాజపాకు ఈసారి స్పష్టమైన మెజార్టీని ఆ రాష్ట్ర ప్రజలు కట్టబెట్టారు. ఈ విజయానికి ప్రధాని నరేంద్ర మోదీయే కారణమని పలువురు భాజపా నేతలు అభిప్రాయపడుతున్నారు. త్రిపురలో నాలుగు దఫాలుగా ముఖ్యమంత్రిగా కొనసాగుతూ అవినీతి మచ్చ అంటని మాణిక్ సర్కార్ ప్రాభవాన్ని సైతం వెనక్కి నెట్టి భాజపా దూసుకుపోవడం గమనార్హం. రాష్ట్రంలో 59 స్థానాలకు ఎన్నికలు జరుగగా ప్రస్తుతం వెలువడిన ఫలితాల ప్రకారం త్రిపురలో భాజపా కూటమి 41 స్థానాల్లో ముందంజలో ఉండగా, కమ్యూనిస్ట్ పార్టీ 16 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. కాంగ్రెస్ ఒక్క చోట కూడా ఆధిక్యంలో లేదు. 2013 అసెంబ్లీ ఎన్నికల్లో త్రిపురలో భారతీయ జనతా పార్టీ 50 స్థానాల్లో పోటీ చేయగా 49 స్థానాల్లో కనీసం డిపాజిట్లు కూడా దక్కలేదు. అయితే గత ఎన్నికల్లో కమ్యూనిస్ట్ పార్టీ 55 స్థానాల్లో పోటీ చేయగా 49 స్థానాల్లో విజయం సాధించింది. కాంగ్రెస్ 48 స్థానాల్లో పోటీ చేసి 10 స్థానాలు దక్కించుకుంది. అయితే ఈ ఎన్నికల్లో ఆ సీన్ రివర్స్ అయ్యింది. నరేంద్ర మోదీ, అమిత్‌షా నేతృత్వంలో పార్టీ నిర్వహించిన ప్రచారం ప్రజల్లోకి బాగా వెళ్లినట్లు కనిపిస్తోంది. 'మార్పు, అభివృద్ధి' నినాదంతో ముందుకెళ్లిన భాజపాకు మంచి ఫలితాలు దక్కాయి.

మళ్లీ తుపాకుల మోత

(మొదటి పేజీ తరువాయి)

భూపాలపల్లి జిల్లా వెంకటాపురం మండలం తిప్పాపురం సమీపంలోని తడపలగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ పోలీసులు సంయుక్తంగా చేపట్టిన ఈ ఆపరేషన్‌లో పది మంది మావోయిస్టులు, ఒక గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ చనిపోయారు. మృతుల్లో మావోయిస్టు అగ్రనేతలు హరిభూషణ్ అలియాస్ యాప నారాయణ, ఆయన భార్య సమ్మక్క, బడే చొక్కారావు అలియాస్ దామోదర్, కొయ్యాద గోవన్న అలియాస్ సాంబయ్య అలియాస్ ఆజాద్, కంకణాల రాజిరెడ్డి ఉన్నట్లు కథనాలు వెలువడ్డాయి. అయితే ఈ ఎన్‌కౌంటర్‌లో తప్పించుకున్న అగ్రనేతలను మట్టుబెట్టేందుకు పోలీసులు ఈ కాల్పులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. శుక్రవారం సాయంత్రం వరకు ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలను భద్రాచలం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మరణించిన గ్రేహౌండ్స్ జవాన్ సుశీల్ మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.

మూడు పొగడ్తలు.. ఆరు ప్రశంసలు..

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాలను, కార్యక్రమాల్లో పాల్గొన్న నాయకులు వ్యక్తిగతంగా ఎదుర్కొన్న రాజకీయాంశాలను వివరించారు. మధ్యమధ్యలో ఆ నాయకులు ఎవరా లేనప్పుడు, ఖాళీ సమయంలో సభ్యులకు వ్యక్తిత్వ వికాసం, స్థానిక సంస్థలు, సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించారు. అయితే ఒక రకంగా పలు అంశాలపై సభ్యులకు అవగాహన కలిగింది. రాజకీయ పరిస్థితిపై పూర్తిగా ఆకళింపు జరిగింది. కానీ రాజకీయపరమైన అంశాలపై చర్చ ఎక్కువగా జరగడంతో శిక్షణ అన్నదానికి అర్థం, పరమార్థం లేకుండా పోయింది. ఆహా ఓహోలు.. రాజకీయపరమైన శిక్షణా తరగతులు కావడంతో ఈ కార్యక్రమానికి పార్టీకి చెందిన ప్రముఖ నాయకులు, స్థానిక నాయకులు కూడా పాల్గొన్నారు. దీంతో రాజకీయ ప్రశంసలు ఎక్కువయ్యాయి. వేదికపైన ఆశీనులయ్యే వారి సంఖ్య భారీగానే ఉంది. శిక్షణా తరగతులు అంటే కేవలం కొన్ని అంశాలను ఎంపికచేసి వాటిపై హాజరైన సభ్యులకు అవగాహన కల్పించాలి. శిక్షణా తరగతులను ఎలా జరుగుతున్నాయో పరిశీలకులు, రాజకీయ నాయకులు పర్యవేక్షించాలి. అంతే తప్ప వచ్చిన రాజకీయ నాయకులందరూ ఊకదంపుడు రాజకీయ ఉపన్యాసాలు ఇవ్వడంతో రోజులో ఎక్కువభాగం వాటికే సరిపోయింది. దీనికి తోడు ప్రతీ నాయకుడు ఇక తప్పదన్నట్టు ప్రసంగానికి ముందు, తరువాత, మధ్యమధ్యలో అటు వైఎస్ రాజశేఖరరెడ్డిని, ఇటు వైఎస్ జగన్‌ని ఆకాశమే హద్దుగా పొగడ్తలతో ముంచెత్తడంతోనే సరిపోయింది. దీనికి తోడు పార్టీ తరఫున ప్రవేశపెట్టిన నవరత్నాలపై ఎవరి భావాలను వారు చెప్పుకుంటూ ప్రసంగాలను పూర్తిచేశారు. ఇదంతా వింటున్న సభ్యులకు, కార్యకర్తలకు శిక్షణా తరగతులు, రాజకీయ సభలా అన్న అనుమానం కలగడంలో ఆశ్చర్యమేమీలేదు. మూడురోజుల పాటు జరిగిన ఈ శిక్షణా తరగతులకు పార్టీకి చెందిన పెద్దనాయకులందరూ కూడా హాజరయ్యారు. పార్టీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు, మాజీ మంత్రి, సీనియర్ నేతలు పెనుమత్స సాంబశివరాజు, పార్టీ జిల్లా అధ్యక్షుడు బెల్లాన చంద్రశేఖరంతో పాటు ఉత్తరాంధ్ర రాష్ట్రస్థాయి పార్టీ నాయకులు ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొన్నారు.

విజయనగరం కమిటీ ఏదీ? ఎక్కడ?:

మూడురోజుల పాటు జరిగిన శిక్షణా తరగతుల్లో జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు చెందిన బూత్‌లెవిల్ కమిటీలు హాజరయ్యాయి. కానీ విజయనగరం నియోజకవర్గానికి సంబంధించి కమిటీ హాజరు కాలేదు. ఎందుకంటే ఈ కమిటీని ఇంకా నియమించలేదు. ఈ కారణంగానే విజయనగరం నియోజకవర్గానికి సంబంధించి పార్టీకి చెందిన క్రియాశీలక కార్యకర్తలందరినీ హాజరయ్యేలా చర్యలు తీసుకున్నారు. వైకాపాలో బొత్స వర్గం ఈ శిక్షణా తరగతుల్లో చురుగ్గా పాల్గొంది. మరోవర్గం సభ్యులు కనిపించలేదు. బొత్స వర్గానికి దూరంగా వుంటూ వస్తున్న కోలగట్ల వీరభద్రస్వామి వర్గీయులు ఎవరుకూడా ఈ శిక్షణా తరగతులకు హాజరైన దాఖలాలు లేవు. అనుకోని విధంగా కోలగట్ల రెండవ కుమార్తె వివాహం ఈ నెల ఒకటవ తేదీన జరగడం, గత నెల 27న రిసెప్షన్ ఏర్పాటు చేయడంతో ఈ కారణంగా కోలగట్ల వర్గీయులు శిక్షణా తరగతులకు హాజరు కాలేదని అనుకోవాలి.

కోలగట్ల హాజరు కాకపోతే అలా అనుకోవచ్చుకాని ఆయన వర్గీయులందరూ కనీసం ఒక్కరోజు కార్యక్రమానికైనా హాజరు కాకపోవడం చర్చనీయాంశమైంది. అన్నిటికీ మించి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు బూత్‌లెవిల్ కమిటీలను నియమించినా ఒక్క విజయనగరం నియోజకవర్గం పరిధిలో నియామకం జరగలేదు. ఈ బాధ్యతని గతంలో పార్టీ బరువు బాధ్యతలని తన భుజస్కంధాలపై వేసుకున్న కోలగట్ల కమిటీని నియమించలేదని శిక్షణా కార్యక్రమానికి హాజరైన ఒకరిద్దరు

నాయకులు పెదవివిరవడం గమనార్హం. దీనిపై తమకెందుకన్న ధోరణితో బొత్స వర్గీయులు పట్టీపట్టనట్టు వ్యవహరించినట్లు కనిపిస్తోంది. మొత్తంమీద వైకాపా మూడురోజుల శిక్షణా తరగతులు పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని కలిగించాయనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఈ ఉత్సాహాన్ని వైకాపాలోని రెండువర్గాలు నీరుగారుస్తాయా, ఉత్తేజంగా మార్చుతాయా అన్నది వేచిచూడాలి.

కొనసాగుతున్న థియేటర్ల బంద్

ప్రత్యేక ప్రతినిధి

తెలుగు రాష్ట్రాల్లో సినిమా థియేటర్ల బంద్ రెండో రోజు కూడా కొనసాగుతోంది. డిజిటల్ సర్వీసు ప్రొవైడర్ల వైఖరిని నిరసిస్తూ దక్షిణాది నిర్మాతల మండలి ఇకాన బంద్‌కు పిలుపు నివ్వడంతో రెండు రోజులుగా థియేటర్లన్నింటికి తాళాలు పడ్డాయి. నిన్న సాధారణ థియేటర్లతోపాటు మల్టీప్లెక్స్‌లు కూడా మూతపడగా ఇవాళ మల్టీప్లెక్స్‌లు పాక్షికంగా బంద్ పాటిస్తున్నాయి. మల్టీప్లెక్స్‌లో తెలుగు చిత్రాలు మినహా ఆంగ్ల, హిందీ చిత్రాలను ప్రదర్శిస్తున్నారు. మరోవైపు డిజిటల్ సర్వీసు ప్రొవైడర్లను నిర్మాతల మండలి ఇకాన చర్చలకు ఆహ్వానించింది. ఇరువురి మధ్య చర్చల్లో నిర్మాతల డిమాండ్లకు డిజిటల్ సర్వీసు ప్రొవైడర్లు అంగీకరిస్తే వాతే థియేటర్ల తాళాలు తెరుచుకోనున్నాయి. లేదంటే ఈ వారమంతా కూడా థియేటర్లను మూసివేయాలని నిర్మాతలు ముందే నిర్ణయం తీసుకున్నారు.



సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖపట్నం సిటీ

5న శ్రీదేవి సంతాప సభ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : సినీతార దివంగత హీరోయిన్ శ్రీదేవి సంతాప సభను ఈ నెల 5న ఏయూ మానవ వనరుల అభివృద్ధి కేంద్రం సెమినార్‌లో నిర్వహించనున్నట్టు వైజాగ్ ఫిలిం సొసైటీ కార్యదర్శి నరవ ప్రకాశరావు ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తేదీ సోమవారం సాయంత్రం 4.30గంటల నిర్వహించే ఈ సంతాప సభ కార్యక్రమంలో సొసైటీ గౌరవాధ్యక్షుడు ఆచార్య పి.విశ్వనాధం తదితరులు పాల్గొంటారన్నారు. సినిమా అభిమానులంతా ఈ సమావేశంలో పాల్గొనాల్సిందిగా ఆయన కోరారు.

విశాఖపట్నం ఆదివారం 4-3-2018

కూలీ రేట్లు పెంచాలి

విశాఖజిల్లా ముఠా కార్మిక సంఘం



అక్కయ్యపాలెంలో ర్యాలీ నిర్వహిస్తున్న ముఠా కార్మికులు

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: నగరంలో పనిచేస్తున్న ముఠా కార్మికుల కూలీరేట్లు పెంచకపోతే పనులు బంద్ చేస్తామని విశాఖపట్నం జిల్లా ముఠా కార్మిక సంఘం (ఏఐటీయూసీ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం ఏఐటీయూసీ, సీఐటీయూ సంయుక్త ఆధ్వర్యంలో పూర్ణమార్కెట్ నుండి అక్క య్యపాలెం కార్మికశాఖ కార్యలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ మేరకు కార్మిక నేతలతో ఏసీఎల్ పండా కలిసి చర్చ పెట్టి సమస్య పరిష్కరిస్తామని చెప్పారు. సిఐటీయూ ప్రధాన కార్యదర్శి ఎం. సుబ్బారావు మాట్లాడుతూ చర్చల్లో సమస్య పరిష్కరించకపోతే పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. యజమానులు కళాసీల పట్ల నిర్లక్ష్యమైన వైఖరి విడనాడి కూలీ రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. పూర్ణమార్కెట్ అల్లూరి సీతరామరాజు విగ్రహం నుండి డాల్ఫిన్ హోటల్ అల్లిపురం, డొండపర్తి మీదుగా అక్కయ్యపాలె కమిషనర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటయూసీ ప్రధాన కార్యదర్శి ఎం. మన్మధరావు, ఉపాధ్యక్షుడు ఎస్‌కె. రెహ్మాన్, సిఐటీయూ నాయకులు వై. రాజు, మేస్త్రీలు అప్పలరెడ్డి, బి. సాంబయ్య, నాయుడు, ఎం. ఆదినారాయణ, ఎ. పైడిరాజు, జి. హరిబాబు పాల్గొన్నారు.

హామీల విషయం కేంద్రం చూసుకుంటుంది

ఎంపీ కంభంపాటి హరిబాబు


హరిబాబుకు కేకు తినిపిస్తున్న దృశ్యం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: బీజేపీ రాష్ట్రస్థాయి శాసనసభా పక్ష సమావేశం శనివారం విశాఖలో జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ సమీకరణాలు మారుతున్న దృష్ట్యా ఈ సమావేశానికి ప్రాచుర్యం సంతరించుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మంత్రులు, ఎమ్మెల్సీలు,ఎంపీలు, తదితర నాయకులంతా ఈ సమావేశానికి హాజరయ్యారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, స్థానిక ఎంపీ కంభంపాటి హరిబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఈనెల 5వ తేదీ నుంచి జరుగుబోవు అసంబ్లీ సమావేశాల్లో బీజేపీ నిర్వర్తించాల్సిన పాత్రపై చర్చించారు. ప్రత్యేక హెూదా విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వైరం ఏర్పడిన దృష్ట్యా అంసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహ-ప్రతివ్యూహాలను ఎలా ఎదుర్కోవాలో సమావేశంలో చర్చించారు. రాష్ట్రంలో వున్న అధికార ప్రతిపక్ష విపక్ష పార్టీలన్నీ ఏకాదాటిపై వచ్చి బీజేపీని ఒంటరి చేస్తూ కేంద్రంపై విరుచుకుపడడంతో రాష్ట్ర బీజేపీ నేతలంతా ఒక్క తాటిపైకొచ్చి మాటల దాడులను తిప్పికొట్టేందుకు సిద్ధమయ్యారు. కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ హెూదా, ప్యాకేజీ విభజన అంశాలు కేంద్రం చూసుకుంటుందని, ఈ సమావేశం కేవలం శాసనసభలో బీజేపీ పాత్ర అనే అంశంపై చర్చ జరుగుతుందన్నారు. ఈ శాన్య భారతంలో త్రిపుర, మేఘాలయ, నాగాల్యాండ్‌లో, బీజేపీ హవా కొనసాగడం అభినందనీయమన్నారు. దేశవ్యాప్తంగా ప్రజలు నరేంద్రమోడీ పాలనవైపే చూస్తున్నారన్నారు. విభజన చట్టంలో పొందుపరిచిన అంశాలు, విశాఖ రైల్వేజోన్, వెనుకబడిన జిల్లాలకు బడ్జెట్ కేటాయింపు వంటి అంశాలపై పార్లమెంటులో చర్చిస్తామన్నారు. ఏపీకి ఇవ్వాల్సిన అన్ని నిధులను కేంద్రం ఇస్తుందని బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి మాణిక్యాల రావు , ఎంపీల్సీలు సోము, వీర్రాజు, మాధవ్, జాతీయ జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సతీష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రవీంద్రరాజు, ఎంపీ గోకరాజు గంగరాజు, శాసనమండలి పక్ష నేత కంటేటిసత్యన్నారాయణ రాజు, నగర అధ్యక్షుడు నాగేంద్ర, ఇతర ముఖ్య నేతలు సమావేశంలో పాల్గొన్నారు.

బీజేపీ నేతలను కలిసిన పోలవరం రైతులు:

పోలవరం గ్రామంలో మూర్లంక ప్రాంతంలో భూములు కోల్పోయిన నిర్వాసితులు శనివారం బీజేపీ పక్ష నేతలను కలవడానికి విశాఖ చేరుకున్నారు. తమ సమస్యలను విన్నవించుకునేందుకు సిద్ధమయ్యారు. నిర్వాసితుల్లో ఒకరైన కోటమరాజు రామచంద్రరావు రైతుల బాధలను వివరిస్తూ ప్రాజెక్టులు అదనపు డంపింగ్ యార్డ్ కోసం సుమారు 84 ఎకరాలు ప్రభుత్వం భూసేకరణ చేయడం దారుణమన్నారు. ఇప్పటికే ఈ అవసరాల నిమిత్తం గతంలో 200 మూడు ఎకరాలు తీసుకున్నారని, అందులో ఇంకా 100 ఎకరాలు మిగిలి ఉందని, ప్రక్కనే ప్రభుత్వ బంజరుభూమి మరో 50 ఎకరాలు ఉందని, వెరసి 150 ఎకరాలు ప్రభుత్వ అధీనంలో ఉండగా మరలా రైతుల నుంచి భూమి లాక్కోవడం అన్యాయమన్నారు. ఈ విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబును కలవగా నాచేతుల్లో ఏమీ లేదని కేంద్ర ప్రభుత్వమే చూసుకుంటుందని చెప్పారన్నారు. నంగినేడి కృష్ణ, గోడపాటి శ్రీనివాసరావు, కామిశెట్టి విష్ణుమూర్తి, జల్లేపల్లి రామచంద్రరావు, మధుకూరి ప్రసాద్, బీజేపీ నేతల్ని కలిసిన వారిలో ఉన్నారు.

విద్యుత్ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన


అర్ధనగ్నంగా రిలేనిరాహార దీక్ష చేస్తున్న కార్మికులు

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: విద్యుత్ ఒప్పంద కార్మికులను రెగ్యులైజ్ చేయాలని విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం దరి చేపడుతున్న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రిలేనిరహార దీక్షలు శనివారం పదకొండవ రోజు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. సిఐటీయూ నాయకులు మద్దతుగా భారీ ర్యాలీగా దీక్ష శిబిరంలో పాల్గొన్నారు. ఈ మేరకు కార్మిక నేతలు మాట్లాడుతూ కాంట్ర క్ట్ కార్మికులందరికీ క్రమబద్దీకరించడం లేదా విలీనం చేయాలన్నారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులుకు పీసీరేట్ విధానాన్ని రద్దు చేయాలని, ఉద్యోగ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి నెల 1వ తేదీన బ్యాంకుల ద్వారా జీతాలు చెల్లించాలన్నారు. థర్డ్ పార్టీ విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్. చంద్రశేఖర్, డి. చంద్రశేఖర్, కెఎస్. మూర్తి, కె.జగదీష్, ఎ. వాసు, సిఐటీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు

ప్రత్యేక హోదా, రైల్వేజోన్ తక్షణమే ఇవ్వాలి

సామాన్య ప్రజాపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, రైల్వేజోన్ కేంద్రం ఇవ్వాల్సిందేనని సామాన్య ప్రజాపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీకి ప్రత్యేకహోదా, రైల్వే జోన్‌తో పాటు రాష్ట్రానికి రావలసిన అన్ని రాయితీలు కేంద్రం తక్షణమే ప్రకటించాలని ఆయన డిమాండ్ చేసారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మాయ చేసే విధానాన్ని ఇప్పటికైనా మానుకోవాలని ఎస్‌పీపీ డిమాండ్ చేసింది. ఈ నెల 7వ తేదీ సాయంత్రం 5గంటలకు ఆర్కేబీచ్ వద్దగల కాళీమత దేవాలయం నుంచి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్నామని ఈ ర్యాలీలో ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తురగా గోపాలకృష్ణ, ఐటీ కన్వీనర్ ఎం.వెంకటరమణ, టీసీ యువ నాయకుడు పితేబుబాబు, ఎస్.కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రవాణారంగ కార్మికుల పోస్టర్ ఆవిష్కరణ



విశాఖసిటీ,న్యూస్‌లీడర్: కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు తయారు చేసిన నూతన రోడ్డు రవాణా సవరణ బిల్లును రద్దు చేయాలని అఖిలపక్ష ఆటోమోటార్ కార్మికుల సంఘం అధ్యక్షుడు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్ జీఎస్‌టీ పరిధిలోకి తేవాలని ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్, పెన్షన్‌తో కూడిన సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంమై ఈనెల 6వ తేదీన దేశ వ్యాప్తంగా కార్మికులంతా ఆందోళన చేయనున్నట్లు తెలిపారు. రవాణ కార్మికులు రిజిస్ట్రేషన్ , ఇన్సూరెన్స్, జరిమానాలు 5 నుంచి 10రెట్లు వరకు పెంచారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూఈ నేత పడాల గోవింద్, కె.సింహాద్రి, సీఐటీయూ నేత శ్యామసన్, ఉలవల బాబ్జీరావు , కె.వి.రమణ, డి.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సొమ్మును వెనక్కు తేవాలి

- బీజేపీది ప్రజావ్యతిరేక పాలన
- అఖిల భారత యువజన సమాఖ్య



నినాదాలు చేస్తు ఏఐవైఎఫ్ నాయకులు

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: బ్యాంకుల్లో దాచుకున్న ప్రజల సొమ్మును దోచ కొని విదేశాల్లో మూలుగుతున్న జల్సారాయుల నుండి బీజేపీ ప్రభుత్వం వెనక్కితీసుకురావాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి పాత్రపల్లి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. మద్దిలపాలెం జంక్షన్ దరి వున్న తెలుగుతల్లి విగ్రహం వద్ద శనివారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి వైట్‌కాలర్ నేరాలు విపరీతంగా పెరిగిపోయాయని ఆరోపించారు. ప్రజల సొమ్మును కార్పొరేట్ బాబులకు దారదత్తం చేస్తున్న నరేంద్రమోడీ నాయకత్వంలో ఎన్‌డీఏ ప్రభుత్వం దోచిపెడుతున్న విధానాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. బ్యాంకుల్లో వున్న లొనుగులను అసారాగ చేసుకుని ప్రజల సొమ్ము వేల కోట్లను బడాబాబులకు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. రైతులు, నిరుద్యోగులు అప్పుకోసం వెళ్తే లక్షరూపాయాలకు లక్ష ప్రశ్నలు అడిగి ఆఖరికి మొండిచెయ్యి చూపించే బ్యాంకులు కోట్ల రూపాయాలు దారదత్తం చేసి, రుణమాఫీలు ఎలా చేస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. తక్షణమే ఎగొట్టిన ప్రజల సొమ్మును విదేశాల్లో జలాసాలు చేస్తున్న బడాబాబులు నుండి వసూళ్ళు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి అమర్, జిల్లా నాయకులు కన్నబాబు, మోహన్, శ్రీరామ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షణకు

చట్టాలు సక్రమంగా అమలు చేయాలి

[redacted]


సమావేశంలో పాల్గొన్న శ్యాంప్రసాద్

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: ప్రభుత్వాలు వున్న చట్టాలను సక్రమంగా అమలు చేసి ప్రజలఆరోగ్యాన్ని రక్షించే పర్యావరణాన్ని కాపాడుకునేవిధంగా చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల కౌన్సిల్ కార్యదర్శి శ్యామ్‌ప్రసాద్ అన్నారు. పర్యావరణ పరిరక్షణ మానవ హక్కుల అంశంపై నగరంలో శనివారం రాయల్‌ఫోర్ట్ హోటల్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ మేరకు శ్యామ్‌ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ ఆధునిక ప్రపంచానికి పర్యావరణ సమస్య అతిపెద్ద సవాలుగా మారిందని అన్నారు. పారిశ్రామిక అభివృద్ధి పేరిట జరుగుతున్న ఉనికి వలన సాంకేతిక విప్లవం సమస్య మానవాళికే కాకుండా భూగోళానికి కూడా ముప్పు వాటిల్లుతుందని వెల్లడించారు. భూమి, గాలి, నీరు కలుషితమౌవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణ విద్యలో భాగంగా చేయాలని ఐక్యరాజ్య సమితి తీర్మానించనప్పటికి మన పాలకుల నిర్లక్ష్యంతో పర్యావరణ దెబ్బతింటుందని ఆరోపించారు. న్యాయవాది ఐఎం. అహ్మద్ మాట్లాడుతూ పర్యావరణ అంశాలపై పాలకులుకు అవగాహన లేదని, పరిశ్రమలు అభివృద్ధి పేరుతో పర్యావరణానికి ప్రాధాన్యత ఇవ్వటం లేదని మండిపడ్డారు. భారతదేశం కాలుష్యప్రమాదంలో ఏడోవ స్థానంలో వుందన్నారు. ఇప్పటికే నగరాల్లో జల, వాయు కాలుష్యాలతో పౌరులపాలిట శ్యాపంగా మారిందని అన్నారు. దీని పరిష్కరించే దిశగా యుద్ధప్రాతిపదికన ప్రభుత్వాలు పర్యావరణాన్ని రక్షించుకునే చర్యలు చేపట్టాలన్నారు. చర్చా కార్యక్రమంలో పాల్గొన విద్యార్థులు వారివారి అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మానవహక్కుల కౌన్సిల్ ప్రతినిధి కె. ఎ. నరసింహం, శ్రీనివాస్, గుండు అప్పలరాజు, సన్‌మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై లైంగిక దాడులు అరికట్టాలి

జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి దామోదరం



మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి దామోదరం

విశాఖసిటీ, న్యూస్‌లీడర్: మహిళల అక్రమ రవాణా, లైంగిక దోపిడీని అరికట్టడానికి ప్రతి ఒక్కరూ పాటు పడాలని జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి దామోదరం అన్నారు. శనివారం బీచ్ ప్రాంగణంలో యూత్ హాస్టల్లో గ్రామ స్వరాజ్య సమితీ, మహితా, ప్లాన్ ఇండియా, సంయుక్తంగా నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయంగా ప్రతి సెకన్‌కు 8 మంది మహిళలు అక్రమ రవాణా అవుతున్నారన్నారు. పనిచేసే చోట మహిళలు లైంగిక వేదింపులకు గురవుతున్నారన్నారు. గౌరవ ప్రధంగా జీవించే హక్కు కోల్పోతున్నారన్నారు. వారి శరీర అవయవాలపై వారి కున్న హక్కును కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకో టూరిజం నుంచి సెక్స్‌వల్ టూరిజంగా ప్రపంచం మారిపోతుందని అన్నారు. ఏడు నుంచి 12 బిలియన్ల డాలర్ల వ్యాపారం ఈ మహిళల అక్రమ రవాణా ద్వారా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్వరాజ్య సమితి ప్రతినిధులు డి.వై.నాయుడు, శ్రీనివాసు, లలితా , ఇందిర, సిడీపీవో ఉషా, సీఆర్‌పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గండు సీతారాం, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

రోటరీ కాన్సర్ సెంటర్ ప్రారంభం


సమావేశంలో మాట్లాడుతున్న పోర్టు చైర్మన్ కృష్ణబాబు



దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: విశాఖపట్నం గోల్డెన్ జూబ్లీ పోర్టు హాస్పిటల్‌లోని హోమీ బాబా కాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ సెంటర్‌లో రోటరీ కాన్సర్ సెంటర్‌ను పోర్టు చైర్మన్ కృష్ణబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాన్సర్ చికిత్సకు ఉపయోగించే కోటి రూపాయల అత్యాధునిక పరికరాలను కృష్ణబాబు ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించారు. రోటరీ క్లబ్ విశాఖ పోర్టు సిటీ, రోటరి క్లబ్ సికింద్రాబాద్ వెస్ట్, రోటరీ క్లబ్ అఫ్ నేవర్ విల్లే క్లబ్‌లు సంయుక్తంగా ఈ పరికరాలకు అవసరమైన నిధులను అందజేశాయి. అత్యాధునిక వసతులు కలిగిన అంబులెన్స్, కొల్పోస్కోప్, హెటిరో స్కోపీ, బ్లడ్ సెల్ సెపరేటర్, దయాలసిస్ మెషీన్, పేషెంట్ సిటిటి, ఆర్వో ప్లాంట్‌లను పోర్టు చైర్మన్ కృష్ణబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరి జిల్లాగవర్నర్లు అబ్రహాం, జివి రామారావు, పట్రిసియా మెరీ వెదర్ తదితరులు పాల్గొన్నారు. పోర్టు గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్ వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక ప్రభుత్వాలను బలోపేతం చేయాలి

విశాఖసిటీ, న్యూస్‌లీడర్: స్థానిక ప్రభుత్వాలను బలోపేతం చేసి జన్మభూమి కమిటీలను రద్దుచేయాలని జన చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు వి.లక్ష్మణరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం వీజేఎఫ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక స్వయంపాలన బలంగా ఉంటేనే గ్రామాలు పురోగమిస్తాయన్నారు. తక్షణమే మే నెలలో స్థానిక ఎన్నికలు అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ప్రణా ళిక కమిటీలు లేకపోవడంతో ఇన్‌ఛార్జ్ మంత్రుల హావాలో జిల్లాలు నడవం దారుణమన్నారు. గ్రామాల్లో అధికార పార్టీల నేతలు జన్మభూమి కమిటీల పేరుతో పంచాయితీలపై పెత్తనం చాలాయిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం లో ప్రొఫెసర్లు కె.ఎస్.చలం, వి.బాలామోహన్‌దాస్, జన విజ్ఞాన వేదిక జాతీయ ఆర్గనైజింగ్ అధ్యక్షుడు ఎం.వి.ఆర్.కృష్ణాజి, మాజీ చీఫ్‌ఇంజినీర్‌యస్. నారాయణమూర్తిరాజు, సీనియర్ న్యాయవాది జి.అప్పారావు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్లు కేటాయించే వరకు పోరాటం

ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు



కార్యవర్గాన్ని అభినందిస్తున్న దృశ్యం

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇల్లు ఇచ్చేంతవరకు పోరాటం కొనసాగించాలని ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు డిమాండ్ చేశారు. నగరంలో శనివారం సీ తమ్మధార నార్లభవన్‌లో ఏపీడబ్ల్యూజేఎఫ్ సర్వసభ్య సమావే శం, ఎలక్షన్‌లు జరిగాయి. ఈ మేరకు నగర అధ్యక్షుడిగా పి. నారాయణ, కార్యదర్శి ఎం. అనురాధ, కోశాదికారి శాంబశి రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా డి. రవికుమార్ ఎన్నుకోబ డ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్కింగ్ జర్నలి స్ట్ లపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాన్ని కాపాడుకుని జర్నలిస్టులు ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తే తప్ప జర్నలిస్టులకు న్యాయం జరగదని ఆయన అన్నారు. రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ట్రిబుల్ బెడ్రూం విషయంలో వెనక్కి తగ్గేది లేదన్నారు. విశాఖ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయములో కోర్టులో కేసు కారణంగా కొంత ఇబ్బంది జరిగిందని, ఇదే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని ఆంజనేయులు తెలిపారు ఏదిఏమైనా జర్నలిస్టులకు ఇళ్లు వచ్చే అంతవరకూ ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరంతరం ఉద్యమాలు జరుగుతాయని తెలిపారు.

అలరించిన చిన్నారులు క్యాట్‌వాక్


వేదికపై అరించిన చిన్నారులు

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: పిల్లలో వున్న సృజన్మాతకను వెలికితీసేందుకు మోటల్ క్యాట్‌వాక్ కార్యక్రమాన్ని నిర్వహించామని నిర్వహకులు లిటల్ మిస్, మిస్టర్ గెలాక్సీ ఇండియా జాతీయ డైరక్టర్ వనెంటన మిశ్రా తెలిపారు. నగరంలో రాయల్ ఫోర్ట్ హోటల్లో నిర్వహించిన లిటిల్ మిస్, మిస్టర్ గెలాక్సీ పోటీల్లో చిన్నారులు పాల్గొని క్యాట్‌వాక్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎప్రిల్ 2018లో జార్జియా వద్ద నిర్వహించే బెస్ట్ ప్రిన్స్, ప్రినెస్ అఫ్ ది వరల్డ్ టర్కీ వద్ద నిర్వహించే మోడల్, టాలెంట్ అంతర్జాతీయ పోటీ లకు భారతదేశం తరుపున ప్రాతినిధ్యం వహించుటకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఇంకా ఆశక్తి గల 4 నుంచి 17సంవత్సరాల బాల బాలి కలు పాస్‌పోర్టు కలిగిన వారు లిటిల్ గ్యాలెక్స్ ఇండియా జి మెయిల్‌కు పం పించాలని కోరారు. మార్చి నెలలో ఈ ఆడిషన్స్ ముగిస్తుందని తెలిపారు. అనంతరం క్యాట్‌వాక్ మోడల్‌లో గెలుపొందిన చిన్నారుతకు సర్టిఫికేట్లు, మెమోంటోలతో సత్కరించారు.

పంచాంగం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిరరుతువు
ఫాల్గుణ మాసం
శుక్లపక్షం

బ.తదియ రా. 1:08 వరకు
హస్త రా. 8:05 వరకు
వర్జ్యం (మర్నాడు సూ.ఉ.ముందు)
తె.4:07 నుండి 5:43 వరకు
దు.ము. సా. 4-24 నుండి 5-18 వరకు
రా.కా. సా. 4-30 నుండి 6-07 వరకు

ఆయుధ పోటీ

అమెరికా పోటీగా చైనా ఆయుధ వ్యవస్థను పెంచుకుంటుంది. ఈ పరిణామం అనివార్యంగా భారత్‌పై పడుతుంది. ఇక ఈ పోటీకి అంతం ఎప్పుడూ ఉండదు. ఆయుధాల ద్వారా భద్రత చేకూరుతుందనే తప్పుడు ఆలోచనాధోరణి నుంచి బయటపడినప్పుడే ప్రపంచానికి ఈ ముప్పు తప్పుతుంది. నాటో రక్షణ వ్యవస్థలకు దొరుకకుండా లక్ష్యాన్ని ఛేదించే కొత్తరకం క్షిపణులను తయారు చేసుకున్నట్టు రష్యా అధ్యక్షుడు పుతిన్ వెల్లడించడంతో పెద్ద రాజ్యాల మధ్య మళ్ళా ఆయుధపోటీ తీవ్రమవుతుందనే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. రష్యా విధానం వల్ల మళ్ళా ప్రచ్ఛన్నయుద్ధం తలెత్తే ప్రమాదం ఉందని అమెరికా శిబిరంలోని వారు వ్యాఖ్యానిస్తున్నారు. కానీ పుతిన్ మాత్రం అమెరికా విధానమే తాము కొత్త ఆయుధాలు రూపొందించుకోవడానికి ప్రేరేపించిందని ఆరోపించారు. పుతిన్ వెల్లడించిన వివరాల ప్రకారం- రష్యా రూపొందించుకున్న కొత్త క్షిపణి అణుశక్తితో తక్కువ ఎత్తులో ప్రయాణిస్తుంది. అమెరికా రక్షణ వ్యవస్థకు దొరుకకుండా సాగడమే కాకుండా, ఎంత దూరమైనా ప్రయాణించగలదు. ఆకాశం నుంచి ఉల్క మాదిరిగా దూసుకువచ్చే మరో క్షిపణి ధ్వని కన్నా అనేక రెట్లు వేగంగా ప్రయాణించగలదనీ, అజేయమైనదని పుతిన్ వివరించారు. రష్యా పార్లమెంటులో ఈ వివరాలను వెల్లడించిన పుతిన్, ఈ సందర్భంగా వీడియో ద్వారా క్షిపణులను ప్రదర్శించారు. రష్యా అధ్యక్ష ఎన్నిక ఈ నెల పద్దెనిమిదవ తేదీన జరుగనుంది. ఈ ఎన్నిక నేపథ్యంలో ప్రజాభిమానం పోగు చేసుకోవడాని కి పుతిన్ ఈ క్షిపణుల కథనాన్ని వినిపించారని అమెరికా శిబిరం అంటూనే, రష్యా విధానం ఆయుధ పోటీని పెంచేదిగా ఉందని కూడా తప్పుపడుతున్నది. పుతిన్ రష్యాలో బలమైన నాయకుడిగా అవతరించారు. రాబోయే ఎన్నికలలో ఆయన గెలుపు దాదాపు ఖాయమనే అభిప్రా యం వ్యక్తమవుతున్నది. ఈ నేపథ్యంలో నిరాధారమైన కథనాలు వినిపించవలసిన అవసరం పుతిన్‌కు లేదు. పైగా అగ్రరాజ్యమైన అమెరికాను రెచ్చగొట్టే, కీలకమైన ప్రకటనలను అంత అలవోకగా చేస్తారని ఊహించలే ము. పుతిన్ చెబుతున్న కొత్తరకం క్షిపణులు ఇంకా అమ్ముల పొది లో చేరనప్పటికీ, చివరి దశ తయారీలోనైనా ఉండి ఉంటాయని భావించవచ్చు. ఇప్పటికే భూగోళాన్ని అనేకసార్లు సర్వనాశనం చేయగలిగే ఆయుధాలు కుప్పలుతెప్పలుగా ఉన్నా యి. ఈ పరిస్థితుల్లో రష్యా మళ్ళా కొత్తరకం క్షిపణులను తయారుచేయడం సమర్థనీయం కాదు. కానీ ఈ ఆయుధ పోటీ పెరుగడంలో అమెరికా బాధ్యత కూడాఉన్నది. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో, ఆ తరువాత ఆయుధ వ్యవస్థ తగ్గింపు ఒప్పందా లు కుదిరాయి. ఈ నిరాయుధీకరణ పరిణామాన్ని మరింత ముందుకు తీసుకుపోతే బాగుండేది. క్షిప ణి ప్రయోగ వ్యవస్థల తగ్గింపు కోసం 1970 దశకంలోనే వ్యూహాత్మక ఆయుధాల పరిమితి చర్చలు (సాల్ట్) సాగి రెండు ఒప్పందాలు కుదిరాయి. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో ఇదొక పెద్ద ముందడుగుగా చెప్పుకోవచ్చు. 1986లో రెక్జవిక్‌లో అమెరికా అధ్యక్షుడు రీగన్, సోవియెట్ యూనియన్ అధినేత గోర్బచేవ్ సమావేశమైన నేపథ్యంలో దీర్ఘశ్రేణి వ్యూహాత్మక ఆయుధాలు తగ్గించుకోవడం సాధ్యమయ్యేది. కానీ అమెరికా క్షిపణి నిరోధక వ్యవస్థపై పరిశోధనలు మొదలుపెట్టడం వివాదాస్పదమైంది. ఆ తర్వాత 1990 దశకం ఆరంభంలో వ్యూహాత్మక ఆయుధ తగ్గింపు ఒప్పందాలు (స్టార్ట్1, స్టార్ట్ 2) కుదిరాయి. సోవియెట్ యూనియన్‌విచ్ఛిన్నమైనా, అణ్వాయుధాలు గల రష్యా, మూడు రిపబ్లిక్‌లు నిరాయుధీకరణ స్ఫూర్తిని కొనసాగించాయి. ప్రచ్ఛన్నయుద్ధం కూడా ముగిసినందువల్ల ఆయుధ పోటీ సమసిపోతుందనే అభిప్రాయం నెలకొన్నది. కానీ మళ్ళా ఆయుధ పోటీ కొత్త రూపం సంతరించుకొని ముందుకురావడం ఆందోళనకరం. రష్యా తాజాగా కొత్త క్షిపణులను తయారుచే యడం గతంలో కుదిరిన నిరాయుధీకరణ ఒప్పందాలను ఉల్లంఘించడమేనని అమెరికా విమర్శిస్తున్నది. కానీ అమెరికా క్షిపణి నిరోధక వ్యవస్థను నిర్మించుకోవడం వల్లనే తాము దానికి అతీతమైన క్షిపణి వ్యవస్థను వృద్ధి చేసుకోవలసి వచ్చిందని పుతిన్‌విమర్శించడం గమనార్హం. ఆయుధాలు భద్రత కల్పించినట్టు కనిపిస్తుంది కానీ, ఈ ఆయుధ పోటీ పెరిగే కొద్దీ ప్రమాదం పెరుగుతుంది. అమెరికా, రష్యా, చైనా మొదలైన పెద్ద దేశాలు ఈ భారీ ఆయుధ సంపత్తి తమకు భద్రత కల్పించలేదని గ్రహించాలె. ఎప్పుడూ ఒక దేశాన్ని మించి మరో దేశం ఆయుధాలను తయారుచేస్తూనే ఉంటుంది. ఈ పోటీ ఒక దగ్గర ఆగదు. ఆకాశంలో గూఢచార ఉపగ్రహాలు తిరుగుతున్నాయి. సముద్రంలో జలాంతర్గాములు తిరుగుతున్నాయి. ఖండాంతర క్షిపణులు తయారయ్యాయి. వీటికి రక్షణ వ్యవస్థలు ఏర్పడ్డాయి. తాజాగా రక్షణ వ్యవస్థలకు అతీతమైన క్షిపణులు తయారయ్యాయి. రెండు శిబిరాలు ఆయుధ పోటీకి దిగినట్టే, ప్రతి ప్రాంతంలో వైరిదేశాల మధ్య ఆయుధ పోటీ ఉంటుంది. అమెరికా పోటీగా చైనా ఆయుధ వ్యవస్థను పెంచుకుంటుంది. ఈ పరిణామం అనివార్యంగా భారత్‌పై పడుతుంది. ఇక ఈ పోటీకి అంతం ఎప్పుడూ ఉండదు. ఆయుధాల ద్వారా భద్రత చేకూరుతుందనే తప్పుడు ఆలోచనాధోరణి నుంచి బయటపడినప్పుడే ప్రపంచానికి ఈ ముప్పు తప్పుతుంది. ఈ పోటీని నివారించడం అగ్రదేశాల నుంచే ప్రారంభం కావాలె.

బలహీనులపై మూకదాడులు

ఇలాంటి మూక మనస్తత్వంతో అమాయకులపై దాడులకు ప్రజల్లో ఉన్న భూస్వామ్య సాంస్కృతిక భావనలు, తమనేమీ చేయలేరనే ఆధిపత్య అహంకారం కారణమని మనస్తత్వ శాస్త్రవేత్తలు అంటున్నారు. అంతేగాక చట్టం తమనేమీ చేయలేదనే భావన కూడా కారణం. కేరళలో జరిగిన మధు చిందాకి అనే ఆదివాసీ యువకుని హత్య దేశవ్యాప్తంగా చర్చనీయాంశమవుతున్నది. మధు ఆహారపదార్థాలను దొంగిలించాడన్న నెపంతో 16 మంది అతడిని కట్టేసి తీవ్రంగా కొట్టారు. ఆ దెబ్బలకు అతడు చనిపోయాడు. ఈ ఘటన ను దాడిచేసిన మూక వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పెట్టింది. దీంతో మధు ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమవుతున్నది. ఈ ఘట న గురించి సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న కేరళ హైకోర్టు సుమో టో కేసుగా స్వీకరించి విచారణకు ఆదేశించింది. నిజానికి మధు చిందాకి కావాలని ఏదో దొంగతనం చేయలేదు. ఆకలికి తట్టుకోలేక ఆహారపదార్థాలను దొంగిలించాడు. అవి కూడా అప్పటి ఆకలిబాధ తీర్చుకునేందుకే. అంత దానికే ఆ యువకున్ని తీవ్రంగా హింసించి, ప్రాణాలు తీశారు. ఇలాంటి ఘటనలు ఈ మధ్య కేరళలో ఎక్కువయ్యాయి. రోజురోజుకూ కేరళ సమాజంలో ఇలాంటి మూక దాడులు పెరిగిపోతున్న తీరు పట్ల సామాజిక కార్యకర్తల్లో, మేధావుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతున్నది.

కేరళలో ఈ మధ్యకాలంలో ఒక నెల రోజుల్లో జరిగిన మూక హత్యల్లో మధు హత్య ఆరవది. ఈ ఘటనకు కొద్దిరోజుల ముందే కొజికోడ్ జిల్లా కోడెన్‌చెర్రి ప్రాంతంలో ఓ నిండు గర్భిణీని ఆరుగురు వ్యక్తులు అతి దారుణంగా హింసించారు. హృదయవిదారకమైన ఈఘటనలో పాలకపక్షం మార్క్సిస్టు పార్టీ కార్యకర్తలుండటం గమనార్హం. జనవరి 28 జరిగిన ఈ ఘటన పట్టపగలు వందలమంది సమక్షంలో జరిగింది. ఇదం తా ఎందుకు జరిగిందంటే ఓ భూమి తగాదాలో





ఆ స్త్రీ భర్త అక్కడి మార్క్సిస్టు పార్టీ నేత చెప్పినట్లు వినలేదు.

ఆ భూమి విషయమై స్థానిక అధికారపక్ష నేతలను ఎదిరించాడు. దీంతో స్థానిక మార్క్సిస్టు పార్టీ నేత ఆధ్వర్యంలో అతని కుటుంబంపై దాడిచేసి తీవ్రంగా కొట్టారు. ఆ దాడిలో ఆ స్త్రీ తీవ్రంగా గాయపడగా, వారి చిన్నారి బిడ్డ కన్నుమూసింది. ఈ ఘట న జరిగి వారం గడువకముందే కన్నూరు జిల్లాలో ఓ ఒడిషా కార్మికుడిపై దాడి జరిగింది. స్థానికంగా ఉన్న చిన్నపిల్లలను కిడ్నాప్ చేస్తున్న గ్యాంగు లో సభ్యుడిగా ఉన్నాడన్న అనుమానంతో అతన్ని తీవ్రంగా కొట్టారు. ఇదంతా ఎందుకు చేశారంటే ఒడిషా కార్మికుడైన చొట్టూ దగ్గర ఓ పాఠశా ల పిల్లవాడి ఫొటో దొరికింది. నిజానికి ఆ ఫొటో పాఠశాల బస్సు డ్రైవరు దగ్గరి నుంచి ఎప్పుడో పడిపోయింది. అది రోడ్డుమీద పడి ఉండటంతో దాన్ని చొట్టూ జేబులో వేసుకున్న పాపానికి అతన్ని చితకబాదారు. ఈ ఘటనపై విచారణ చేపట్టిన పోలీసులు కూడా చొట్టూ అమాయకుడని తేల్చారు. అలాగే జనవరి 30కన్నా ముందే ఎర్నాకులం జిల్లా వ్యాపీన్‌లో ఓ మతిస్థిమితం లేని మహిళపై అక్కడి జనం దాడిచేసి తీవ్రంగా కొట్టారు. ఆమె ఆ ప్రాంతంలో సంచరిస్తూ న్యూసెన్స్ చేస్తున్నదన్న ఆరోపణతో దాడి చేశారు. కర్రలతో కొట్టుకుంటూ రోడ్డు వెంట ఈడ్చుకెళ్లారు. కాల్చిన ఇనుప రాడ్‌తో ఆమె పాదాలపై కాల్చారు. పద్నాలుగేండ్ల ఆమె కూతురు దాడిని ఆపేందుకు ప్రయత్నిస్తే ఆమెపై కూడా దాడిచేశారు. ఆమె తీవ్ర గాయాలతో దవాఖాన పాలైంది. ఇలా జరుగుతున్న మూక దాడుల పట్ల సామాజిక కార్యకర్తలు, మేధావులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ఇదొక మానసిక జాడ్యంగా కేరళలో మారిందని వాపోతున్నారు.


కేరళలో జరుగుతున్న ఈ మూక దాడుల పట్ల మానసిక వైద్యులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. కేరళ సమాజంలోని రుగ్మతకు అద్దంపడుతున్నదని అంటున్నారు. మూకుమ్మడిగా ఒక నిస్సహాయునిపై దాడి చేస్తూ, అదే తన హీరోయిజానికి ప్రతీకగా చాటుకుంటున్న తీరుకు నిదర్శనమని కొచ్చీకి చెందిన సీనియర్ మానసిక వైద్యుడు డాక్టర్ సీజే జాన్ అంటున్నారు. ఇలాంటి పోకడలు ఇటీవలి సినిమాల ప్రభావంతో కూడా ఎక్కువగా జరుగుతున్నాయని అంటున్నారు. ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడు తూ ఆ ఘటనను సోషల్ మీడియాలో ఎందుకు పెడుతున్నారన్న దానికి సమాధానంగా, వారి దౌర్జన్య, హింసాత్మక వికృత చేష్టలను హీరోయిజా నికి నిదర్శనంగా చూసుకునే మానసిక వికృతత్వానికి నిదర్శనంగా భావించాలి. సాధారణంగా ఇలాంటి మూక దాడులు బడుగు బలహీన వర్గాలపైనే జరుగుతుండటం గమనార్హం. డాక్టర్ సీజే జాన్ ప్రకారం.. బలహీన వర్గాలు, నిస్సహాయులైన ట్రాన్స్‌జెండర్లు, వలసకూలీలు, దళితులపైనే ఎక్కువగా దాడులు జరుగుతున్నాయి. ఏ సామాజిక సమూహానికైతే కనీస ప్రతిఘటన చేసే శక్తిలేదో వారిపైనే ఈ దాడులు జరుగుతున్నాయి.

ఇతర రాష్ట్రాలనుంచి జీవనోపాధికోసం వచ్చిన వారిపై దాడులు ఎక్కువగా జరుగుతున్నాయి. అసోంకు చెందిన ఓ వలస కూలీని కొట్టా యం జిల్లా చింగవనంలో గతేడాది కొట్టి చంపారు. దొంగతనం చేశాడన్న కారణంతో యాభై మంది చూస్తుండగా కైలాష్ జ్యోతి బేహ్రా అనే కూలీని చెట్టు కు కట్టేసి కొట్టిచంపారు. ఈ ఘటనపై విచారణ చేపట్టిన పోలీసులు ప్రజల ఆరోపణ అవాస్తవమని తేల్చారు. అయినా ఏ ఘటన జరిగినా వలస కూలీలవైపే ఎందుకు అనుమానంగా చూస్తారంటే..

అంతకుముందు ఏడాది న్యాయ శాస్త్రం చదువుతున్న ఓ దళిత విద్యార్థి అసోం వలస కూలీ చేతిలో హతుడయ్యాడు. దీంతో ఆ ప్రాంతంలో ఎక్కడేమి జరిగినా వలసకూలీలనే అనుమానించే స్థితి వచ్చింది. ఇక హిజ్రాల పరిస్థితి మరింత దయనీయంగా తయారైంది. పిల్లలను కిడ్నాప్ చేస్తున్నారనే అనుమానంతో తిరువనంతపురం వలియతుర ప్రాంతంలో ఓ హిజ్రాను నడిబజార్‌లో బట్టలూడదీసి చిత్ర హింసలకు గురిచేశారు. రాత్రి వేళ కనిపిస్తే చాలు పోలీసులు పట్టుకొని హింసిస్తున్నారు. తిరువనంతపు రంలో ఓ పాఠశాల వేడుకల్లో పాల్గొని ఇంటికి తిరిగి వస్తున్న హిజ్రాలను పోలీసు లుతీవ్రంగా హిం సిం చారు. ఈ క్రమంలో ఓ హిజ్రా ప్రాణాలు కూడా పోయాయి.

పనిలో ఏకాగ్రత అవసరం

బుద్ధుడు సందేశాలు



ఆమెకు గంపెడు పిల్లలు, మనుమలు ఉండేవారు. ఆమె బౌద్ధ ధర్మం వైపు ఆకర్షితురాలైంది. పూర్వారామం అనే ఉద్యానవనాన్ని బౌద్ధ సంఘానికి దానం చేసింది. గృహస్థులైన బౌద్ధ స్త్రీలకు ఉత్తర కోసలలో ఆమే తొలి నాయకురాలు. బుద్ధుడు శ్రావస్తిలో విడిది చేసినప్పుడు ఒకసారి విశాఖ ఆయన వద్దకు వెళ్లి తన ఇంట్లో భోజనానికి ఆహ్వానించింది. ఆమె ఆహ్వానాన్ని బుద్ధుడు అంగీకరించాడు. ఆనాటి రాత్రి బారీ వర్షం కురిసింది. తెల్లవారినా వర్షం ఆగలేదు. భిక్షువులు తమ దుస్తులను తీసివేసి, పొడిగా ఉండేందుకు భద్రపరుచుకొన్నారు. శరీరాలు తడిసినా నష్టం లేదని తడుస్తూనే తమ పనులు చేసుకొన్నారు. ఆహ్వానం మేరకు బుద్ధుడు విశాఖ ఇంటికి వెళ్లి భోజనం చేశాడు. తదనంతరం విశాఖ ఆయన ప్రక్కన కూర్చొని, "స్వామీ! నాకు ఎనిమిది వరాలివ్వాలి', అని అడిగింది. "నీ కోరికలేమిటో తెలియంది తథాగతుడు వరాలివ్వడు", అని అడిగింది. " నీ కోరికలేమిటో తెలియంది తథాగతుడు వరాలివ్వడు" అని బుద్ధుడు సమాధానం చెప్పాడు. "నేనడిగేవి యుక్తమైనవి, నిరభ్యంత రకరమైనవి", అన్నది విశాఖ. "సరే అడుగు" అని బుద్ధుడు అనుమతి ఇవ్వగా విశాఖ ఇలా అడిగింది. "నేను బ్రతికి ఉన్నంత కాలం వర్షాకాలంలో బౌద్ధ భిక్షువులకు దుస్తులు ఇవ్వాలని, వెలుపలి నుంచి వచ్చే వారికి, బయటకు వెళ్లే భిక్షువులకు ఆహారం ఇవ్వాలని, జబ్బు పడ్డ వారికి, వారికి సేవ చేసే వారికి ఆహారం ఇవ్వాలని, రోగులకు మందులు ఇవ్వాలని, సంఘంలోని వారికి ఎల్లప్పుడూ పాయసాన్నం అందించాలని, భిక్షుణులకు, బౌద్ధ స్త్రీలకు స్నానం చేసేటప్పుడు అవసరమ య్యే దుస్తులు ఇవ్వాలని నా కోరిక. ఈ వరాలు మీరు అనుగ్రహించాలి." "విశాఖా! ఏ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈ వరాలు అడుగుతున్నావో చెప్పు" అన్నాడు బుద్ధుడు. దానికి విశాఖ విపులంగా ఈ విధంగా సమాధానమిచ్చింది. "వెళ్లి, భోజనం సిద్ధంగా ఉందని శ్రమణులకు చెప్పు. అని దాసిని ఆదేశించాను. ఆమె విహారానికి వెళ్లి చూస్తే భిక్షువులు వస్త్రాలు లేకుండా వానలో తడుస్తూ పనులు చేసుకుంటున్నారు. వీళ్లు భిక్షువులు కాదు. ఎవరో దిగంబర సాధువులు అని భావించి దాసి తిరిగి వచ్చి నాకు చెప్పింది. ఆమె పొరపాటు పడిందని చెప్పి మళ్లీ పంపించవలసి వచ్చింది.

దిన ఫలాలు

ఆదివారం -4-3-2018

మేషం: చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుంది. సన్నిహితుల నుంచి శుభవార్తలు అందుకుంటారు. వాహనాలు నడిపేటప్పుడు నిర్లక్ష్యం తగదు.

వృషభం: సన్నిహితులతో ఏర్పడిన విభేదాలను పరిష్కారించుకుంటారు. అనారోగ్య సమస్యలు కొంతవరకు తీరడంతో ఊరట చెందుతారు. అనుకోని ప్రయాణాలు లాభిస్తాయి.

మిథునం: ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడతారు. రుణాలు కొంతవరకు తీర్చుతారు. ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు ఏర్పడతాయి. ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

కర్కాటకం: దూరప్రాంతాల నుంచి అందిన సమాచారం సంతోషాన్ని కలిగిస్తుంది. ఆప్తుల నుంచి ధన, వస్తు లాభాలు పొందుతారు. చిన్ననాటి మిత్రుల నుంచి అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

సింహం: అనారోగ్య సమస్యలు నుంచి బయటపడటంతో ఊరట చెందుతారు. క్లిష్ట సమయంలో కుటుంబసభ్యుల నుంచి సహాయసహకారాలు లభిస్తాయి.

కన్య: దూరపు బంధువులతో కలిసి ఆనందంగా గడుపుతారు. ఆకస్మిక ధనలాభం పొందుతారు. ఉద్యోగ ప్రయత్నాలు కలిసి వస్తాయి. సంఘంలో ఆదరణ పొందుతారు.

తుల: ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నా అవసరాలకు డబ్బు అందుతుంది. జీవితభాగస్వామి సలహాతో కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. స్వల్ప లాభాలు పొందుతారు.

వృశ్చికం: దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. ముఖ్యమైన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు. సోదరుల నుంచి శుభవార్తలు వింటారు.

ధనస్సు: కొత్త ఉద్యోగ ప్రయత్నాలు ప్రారంభిస్తారు. ఆస్తి వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. సమాచారం అందుతుంది.

మకరం: మిత్రులతో ఏర్పడిన విబేధాలను పరిష్కరించుకుంటారు. కుటుంబంలో ఏర్పడిన విభేదాలు సమసిపోతాయి. ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి. వస్తువులను సేకరిస్తారు.

కుంభం: ఆకస్మిక ప్రయాణాలు చేస్తారు. కొత్త మిత్రులతో పరిచయాలు ఏర్పడతాయి. రుణాలు తీరుస్తారు. గృహని ర్మాణ ఆలోచనలు సాగిస్తారు. ఆహ్వానాలను అందుకుంటారు.

మీనం: కొత్త కార్యక్రమాలలో సన్నిహితులు సహాయం లభిస్తుంది. శ్రమకు తగిన ప్రతిఫలం అందుతుంది. చేపట్టిన పనులలో విజయం సాధిస్తారు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

ఆరోగ్యం



బరువు పెరగాలంటే...

సన్నబడటానికి డైట్ ప్రణాళిక ఉంటుంది కానీ, బరు వు పెరగడానికి ఏం చేయాలి? వయసు, ఎత్తుకు తగ్గ బరువుం డాలని అంటారు కదా అదేలా? డైట్ ప్లాన్ చెప్పండి.

బరువు పెరగడానికి మూడు ముఖ్య సూత్రాలుం టాయి.

1. ప్రతిసారి ఆహారం తిన్న తర్వాత పాలతో చేసిన తీపి పదార్థాలు లేక స్వీట్ తీసుకోవాలి. ఉదాహరణకు పాయసం, గులాబ్ జామూన్, కలాకంద్, లడ్డూ, నువ్వుల ఉండలు, డ్రై ఫ్రూట్ లడ్డూ లాంటివి. వీటివల్ల తక్కువ మోతాదులోనే ఎక్కువ శక్తి (క్యాలరీస్) అందుతాయి.

2. తక్కువ మోతాదులో ఎక్కువసార్లు ఆహారం తీసుకోవాలి. దీనికి చక్కటి ఉపాయం ఉంది. టిఫిన్ రెండు భాగాలుగా చేసి ఉదయం 8 గంటలకు ఒకసారి, 11 గంటలకు ఒకసారి తీసుకోవచ్చు. అదేవిధంగా మధ్యాహ్నం లంచ్ రెండు భాగాలుగా చేసి పప్పు, అన్నం ఒంటిగంటకు, పెరుగన్నం 3 గంటలకు తీసుకోవాలి. ఈ విధంగా ఆహారాన్ని విభజించి తీసుకుంటూ ప్రతీసారి ఒక స్వీట్ కూడా తీసుకుంటే శరీరానికి అధిక పోషకాలు లభిస్తాయి. పొట్ట బరువెక్కకుండా ఉంటుంది.

3. సరైన సమయానికి ఆహారం తీసుకోవాలి. ఆకలి ఉన్న సమయంలో టీ, కాఫీలు తాగితే భోజనం తక్కువగా తినడమో, లేదా మొత్తానికి మానేయడమో జరుగుతుంది. దీనివల్ల పౌష్టికాహారం శరీరానికి అందదు.

బరువు పెరగడానికి డైట్ ప్లాన్

ఉదయం 6 గంటలకు: ఫ్రూట్‌తో పాటు బాదం పలుకులు

8 గంటలకు: దోస, ఇడ్లీ, ఉప్మా (వీటలో ఏదో ఒకటి)తో పాటు నువ్వుల లడ్డు

11 గంటలకు: దోసతో పాలు, మధ్యాహ్నం ఒంటి గంటకు: అన్నం, పప్పు, ఆకు కూరతో ఒక టీ స్పూను నెయ్యి.

సాయంత్రం 4 గంటలకు: పెరుగన్నంతో ఒక అరటిపండు

6 గంటలకు: మొలకెత్తిన విత్తనాలు, శాండ్‌విచ్, బజ్జి (వీటిలో ఏదో ఒకటి)తో పాటు పళ్లరసం.

రాత్రి 8 గంటలకు: కూరగాయలు, ఎగ్, చికెన్ కర్రీ (వీటిలో ఏదో ఒకటి)తో పాటు చపాతీ, తర్వాత కలాకంద్ స్వీట్, 10 గంటలకు: పాలు

చరిత్రలో మార్చి 4



భారత జాతీయ భద్రతా దినోత్సవం.

1856 : ప్రముఖ భారతీయ రచయిత్రి తోరూదత్ జననం.

1961 : భారత మొదటి విమాన వాహక నౌక ఐ.ఎన్.ఎస్.విక్రాంత్ పని మొదలుపెట్టింది.

1973 : తెలుగు సినిమా దర్శకుడు చంద్రశేఖర్ యేలేటి జననం.

1980 : ప్రముఖ టెన్నిస్ క్రీడాకారుడు రోహన్ బోపన్న జననం.

1987 : ప్రముఖ తెలుగు సినిమా నటి శ్రద్ధా దాస్ జననం.

1962 : ప్రముఖ రంగస్థల నటీమణి బుర్రా విజయదుర్గ జననం.

బుర్రా విజయదుర్గ ప్రముఖ రంగస్థల నటీమణి. ఈవిడ మూడువేలకు పైగా పౌరాణిక, చారిత్రక, సాంఘీక నాటక ప్రదర్శనలు ఇచ్చారు. వీరు చింతామణి, చంద్రమతి, బాలనాగమ్మ, లక్ష్మీ, పద్మావతి పాత్రలలో ప్రసిద్ధులు. బుర్రా విజయదుర్గ మార్చి 4, 1962 లో విజయవాడలో జన్మించారు. ఈవిడ తండ్రి ములుగు వీరభద్రరావు కూడా రంగస్థల కళాకారుడే. విజయదుర్గ 11 సంవత్సరాల వయసు లోనే నాటకాలలో నటించ డం ప్రారంభించారు. 1977 లో గాలివాన అనే సాంఘీక నాటకంలో మొదటిసారిగా నటించారు. మోతుకూరి జా క్సన్ రచించిన దేవాలయం, నటనాలయం నాటకాలు, మండువా లోగిలి వంటి నాటకాలలో నటించారు. షణ్ముఖ నాట్యమండలి, శ్రీ సాయిబాబా నాట్యమండలి, శ్రీ కనకదుర్గ విజయసాయి నాట్య మండలి వారి సంస్థల నాటక ప్రదర్శనలలో నటించారు. రేడియో, దూరదర్శన్ లలో కూడా చేశారు. వీరి కుమార్తె అమృతవర్షిణి కూడా రంగస్థలంపై నటిగా రాణిస్తున్నారు.

విలువ లేని వారితో వాదించించటం, వాళ్ళ మాటలకి స్పందించటం వల్ల వాళ్ళ విలువ మనం పెంచటమే అవుతుంది



శ్రీవేంకటేశ్వర వైభవము

అపార కారుణ్య వారాశియ (తిరుమల) శ్రీ శేషగిరియందు లోక రక్షణార్థమై అర్చావతారమున వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి సన్నిధానమున ప్రతి సంవత్సరము చైత్రశుద్ధ నవమీ శుభదినమున శ్రీరామ స్వామివారికి ఆస్థానము జరుగును.

శ్రీ మహావిష్ణువు త్రేతాయుగమునందు అయోధ్య పురవాసుల పూర్వజన్మ సహస్రార్జిత పుణ్యఫలమై కౌసల్యా దశరథుల తప: ఫలరాశియై సూర్యవంశమునందు చైత్ర శుద్ధ నవమీ శుభవాసరమున సూర్యాంగారక శని గురుశక్రులు అయిదు గ్రహములు ఉచ్చస్థులై యుండగా పునర్వసు నక్షత్రయుత కర్కాటక లగ్నమునందు శ్రీరాముడుగా అవతరించెను. అందుచే చైత్ర శుద్ధ నవమీ శుభవాసరమున సూర్యాంగారక శని గురుశుక్రులు అయిదు గ్రహములు ఉచ్చస్థులై యుండగా పునర్వసు నక్షత్రయుత కర్కాటక లగ్నమునందు శ్రీరాముడుగా అవతరించెను. అందుఏ చైత్ర శుద్ధ నవమీ దినము పవిత్రాతి పవిత్రమైంది. ఆ దినమున సాయంకాలము శ్రీరామస్వామివారికి చతుర్వీథులలో సర్వపరివారములతో మంగళవాద్యములతో హనుమద్వాహనోత్సవము జరుగును. వెంటనే శ్రీ స్వామివారి సువర్ణద్వారము ముందు సర్వభూపాల వాహనములో శ్రీరామ చక్రవర్తి స్వామివారు శ్రీ సీతామహాదేవి శ్రీలక్ష్మణస్మాఇవారు ఆస్థానమునకై వేంచేయుదురు. శ్రీ ఆంజనేయ స్వామివారు మరియొక పీఠము మీద దక్షిణాభిముఖముగా వేంచేయుదురు. ఆస్థానమండపము శ్రీస్వామివార్లతోను కైంకర్యపరులతోను అధికారులతోను భక్తజనముతోను పరివారముతోను నిండియుండ చూచువారలకు ఆనందపులకాంకురములుత్కటమై శరీర విస్మృతి కలిగి అయోధ్యయందలి శ్రీరామచక్రవర్తి ఆస్థానమును ధ్యానించు చుందురు. అంతట శ్రీరామస్వామివారికి ఆరాధనము జరుగును. ప్రసాదము నివేదింపబడును. అక్షతారోపణము జరుగును. పిమ్మట శ్రీరామస్వామివారి పాదారవిందముల యందుంచిన శ్రీరామాయణమును ఆరాధకులు మీరాశీదార్లగు పౌరాణికుల కిచ్చెదరు. వారు సంప్రదాయానుసారముగ శ్రీరామజనన భాగమును అతిమనోహరముగా

శ్రీరామ నవమి



అతిశ్రావ్యముగా పురాణ కాలక్షేపము చేయుదురు. పిమ్మట వారికి బహుమానము జరుగును. వెంటనే శ్రీస్వామివారికి హారతులు జరిగి పిమ్మట శ్రీజియ్యంగారు వారికి సర్కారు వారికి మర్యాదలు జరిగి, ఆస్థాన మర్యాదల ప్రకారం గోష్టికి చందన తాంబూల ప్రసాద వినియోగము జరుగును. తరువాత శ్రీరామ స్వామివారు శ్రీసీతామహాదేవి శ్రీలక్ష్మణస్వామివారు శ్రీఆంజనేయస్వామివారు కొలువుచాలించి శ్రీవారి సన్నిధికి వేంచేయుదురు.

శ్రీరామపట్టాభిషేకాస్థానోత్సవము

భక్తజన సంరక్షణార్థమై సప్తాచలమునందు(తిరుమల) అర్చావతారమున వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామివారి సన్నిధానమున ప్రతి సంవత్సరము చైత్రశుద్ధదశమీ శుభవాసరమున శ్రీరామచక్రవర్తి స్వామివారికి పట్టాభిషేక మహెూత్సవనిమిత్తమగు ఆస్థానము జరుగును.

శ్రీ వేంకటేశ్వరస్వామివారికి ప్రాత:కాలారాధనము మధ్యాహ్నికారాధనము పూర్తి అయిన పిమ్మట సాయంకాలము శ్రీ సీతారామలక్ష్మణులను ఒక సువర్ణతిరుచ్చిలోను, ఆంజనేయస్వామి వారిని వేరొక తిరుచ్చిలోను వేంచేపుచేసి విశేషాభరణములతో విశేష కౌశేయములతోను, పుష్పమాలికలతోను అలంకరించెదరు. శ్రీరామస్వామివారికి శ్రీ ఆంజనేయులవారు అభిముఖముగానుండునట్లు యేర్పాటు చేసే చతుర్వీథులలో స్వపరివారములతో మంగళవాద్యములతో ఉత్సవము జరుగును. పిమ్మట శ్రీస్వామివారి బంగారువాకిలి ముందుగల ఆస్థానమండపములో సర్వభూపాలవాహన ములో వేంచేయుదురు. కపికుల చక్రవర్తియగు సుగ్రీవుడు, యువరాజుగు అంగదుడు, శ్రీ ఆంజనేయస్వామివారు శ్రీవారికి ఎడమపార్శ్వములో దక్షిణాభిముఖముగా వేరు పీఠముల మీద వేంచేయుదురు. ఆచార్యర్చక పరిచారక యజమానులతో టీయూ, పరివారములతో టీయూ, భక్తజనముతో టీయూ నిండి ప్రకాశించు ఆ ఆస్థానమందు, శ్రీవార్లకు ఆరాదనము ఆరగింపు జరుగును. తరువాత త్రేతాయుగమున, అయోధ్యనగరమున అవతరించి దుష్టశిక్షణము శిష్టరక్షణముకావించి పిదప అయోధ్యానగరము నందు ఛత్ర చామరాది కైంకర్యపరులైన లక్ష్మణ భరత శత్రుఘ్నుల తోటియు, విభీషణాది రాక్షసవీరులతోటీయు, సుగ్రీవాంగద జాంబవద్ధనుమదాది వానరవీరులతోటీయూ బ్రహ్మేంద్రాదులతో టీయు, దేవబృందములతోటీయు, వశిష్ట వామదేవాల్మీకి విశ్వామిత్ర మార్కండేయాది మహర్షులతోటీయూ, మహారాజులతోటీయూ పౌరజన సహస్రములతోటీయూ, నిండి ప్రకాశించుచుండును.

సంచలన వార్తాపత్రిక
లీడర్
అనకాపల్లి
విశాఖపట్నం
ఆదివారం 4-3-2018

వర్గీకరణపై బిల్లు ప్రవేశపెట్టాలి

అనకాపల్లి, న్యూస్‌లీడర్: దళిత వర్గీకరణపై పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాలిక నిరీక్షణకుమార్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు లోక్‌సభకు రాకుండా అడ్డుకుంటున్నారని ఆయన తెలిపారు. దళితులను ఏ ప్రభుత్వం విస్మరిస్తే ఆ ప్రభుత్వం పతనమవ్వడం ఖాయమన్నారు. ఇప్పటికైనా బిల్లు ప్రవేశపెట్టాలని నిరీక్షణ్‌కుమార్ కోరారు.

ఆకట్టుకున్న సైన్స్ ఎక్స్‌ఫో

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
పట్టణంలోని బాష్యం స్కూల్‌లో శనివారం ఉదయం సైన్స్ ఎక్స్‌ఫోను ప్రముఖ వైద్యులు, టీడీపీ నాయకులు కె.విష్ణుమూర్తి, కె.సత్యవతిలు జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. ముందుగా భారత మాజీ రాష్ట్రపతి స్వర్గీయ అబ్దుల్ కలాం, సీవీరామన్‌ల చిత్రపటాలను పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ జీవితంలో సైన్స్‌కు ఎంతో ప్రాధాన్యత ఉందని, విద్యార్థి దశ నుంచే సైన్స్‌పై మక్కువ పెరగాలని వీరు విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఇటువంటి ప్రదర్శనలద్వారా విద్యార్థుల్లోని నైపుణ్యతను వెలికి తీసేందుకు అవకాశం ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన 80 పైగా వివిధ రకాల ప్రాజెక్టులు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. స్కూల్‌లో చదువుతున్న 1 నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ ప్రదర్శనను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శేషగిరిరావు, వైస్ ప్రిన్సిపల్ ప్రసాద్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



అబ్దుల్ కలాంకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం


ప్రాజెక్టులను తిలకిస్తున్న దృశ్యం


సైన్స్ ఎక్స్‌ఫోను ప్రారంభిస్తున్న దృశ్యం

రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యలపై

రౌండ్ టేబుల్ సమావేశం

సమావేశంలో ప్రసంగించిన పలువురు వక్తలు

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్:
రైతులు, వ్యవసాయ కార్మికులు, అసంఘటిత కార్మికులు, వృత్తిదార్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పట్టణంలోని కార్మిక, కర్షక నిలయంలో శనివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం మాజీ కార్యదర్శి ఈఏఎస్ శర్మ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించడం లేదన్నారు. అలాగే రైతు ఆత్మహత్యలను నివారించడంలో, రుణమాఫీలో విఫలం అయ్యాయన్నారు. అలాగే కార్పొరేట్ సంస్థలకే ఈ ప్రభుత్వాలు ప్రాధాన్యత ఇస్తున్నాయన్నారు. రైతులకు ఎంతో అవసరమైన సుగర్ ఫ్యాక్టరీలను అభివృద్ధి చేయడంలో ఎటువంటి చర్యలు ఈ ప్రభుత్వాలు తీసుకోవడంలేదన్నారు. వ్యవసాయ రంగానికి వడ్డీ రాయితీగానీ కార్పొరేట్ సంస్థలకు మాత్రం వేలకోట్లు మాఫీ చేస్తున్నారన్నారు. అంబానికీ కేటాయించిన సహజవాయువులకు కేటాయించి భూములు చాలావరకు కూరుకుపోయాయన్నారు. అమరావతిలో అవసరం లేకపోయిన భూ దందాలు నిర్వహించిన భూ సేకరణ చేపట్టి రైతులకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. రైతులు పండించి పంటలకు గిట్టుబాటు ధరకూడా కల్పించడంలేదన్నారు. అలాగే బ్యాంకుల దివాలా తేసేందుకు మోదీ ప్రభుత్వమే ప్రధాన కారణమన్నారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ రైతులకోసం పోరాడుతున్నామని చెబుతున్నారు తప్ప పోరాడింది మాత్రం ఎక్కడా కనబడలేన్నారు. ఆనాడు రైతులకు మేలు చేసేవిధంగా ఎన్టీఆర్ పాస్‌పుస్తకాలు విధానం తెచ్చారని, వాటితో రైతులు తక్షణమే రుణం పొందేందుకు అవకాశం ఉండేది. అయితే ప్రస్తుతం వాటిని ఆన్‌లైన్ విధానంవల్ల పూర్తిగా ఈ వ్యవస్థ నిర్వీర్యం అయిపోతుందన్నారు. అలాగే అనకాపల్లి నియోజకవర్గంలో చాలా భూములు 22ఏగా నమోదు కావడంతో రైతుల అవసరాలు తీర్చుకొనేందుకు నానా అవస్థలు పడాల్సి వస్తుంన్నారు. అలాగే చాలాచోట్ల చెరువులు, ప్రభుత్వ భూములు కబ్జాలకు గురువుతున్నాయన్నారు. వ్యవసాయరంగానికి అత్యవసరంగా ఉపయోగపడే సుగర్ ఫ్యాక్టరీలను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయన్నారు. కో-ఆపరేటివ్ సెక్టార్లనుకూడా ప్రస్తుతం నిర్వీర్యంచేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. మాజీ మంత్రి వడ్డే శోభానాద్రీశ్వరరావు మాట్లాడుతూ భారతదేశంలో ఎక్కువ మంది వ్యవసాయరంగంలో ఆధారపడి ఉన్నారన్నారు. అయితే ఈ రంగాన్ని అభివృద్ధి చేస్తేనే దేశంకూడా అభివృద్ధి చెందుతుందన్నారు. వ్యవసాయ సంక్షోభాన్ని పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. అనంతరం శర్మను మాజీ మంత్రులు దాడి వీరభద్రరావు, వడ్డే శోభానాద్రీశ్వరరావులు శాలువతో సత్కరించారు. ఈ సమావేశంలో కౌలు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జలమయ్య, పీఎస్ అజయ్‌కుమార్, ఎ.బాలకృష్ణ, మళ్ల సత్యనారాయణ, వైఎస్ భద్రం, కర్రి అప్పారావు, బుద్ద చక్రధర్, గంటా శ్రీరామ్, బుద్ద శ్రీనివాసరావు, కాత్యాయిని తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న శర్మ, దాడి

ఎంవీవీఎస్ మూర్తికి మరోసారి రాజ్యసభకు ఎంపిక చేయాలి

టిఎన్‌టియూసి ప్రధాన కార్యదర్శి బొడ్డు డిమాండ్

గాజువాక : న్యూస్‌లీడర్
తెలుగుదేశం పార్టీ కష్ట కాలంలో ఉన్న సమయంలో జిల్లాలో అటు పార్టీ కేడర్‌తో పాటుగా ఇటు టిఎన్‌టియూసికి అండగా ఉన్న యంవివిఎస్ మూర్తికి రాజ్యసభ సీటును మరోమారు కేటాయించాలని టిఎన్‌టియూసి ప్రదాన కార్యదర్శి బొడ్డు పైడిరాజు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా శనివారం ఉక్కు డిడికేషన్ పార్కులో జరిగిన టిఎన్‌టియూసి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెదెపా కార్యకర్తలకు నేనున్నా నంటూ బరోసాను కల్పించే నాయకుడు జిల్లాలో ఎవరైనా ఉన్నారంటే ప్రథమ స్థానం యంవివిఎస్ మూర్తికే దక్కిందని తెలిపారు. ఈమధ్యకాలంలో ఉక్కులో జరిగిన గుర్తింపు ఎన్నికల్లో టిఎన్‌టియూసి ఛలపరిచిన సిఐటియూ అభ్యర్థులు గెలవడానికి ఆయన చేపట్టిన కృషి మరువలేనిదని తెలిపారు. ఉక్కు ఎన్నికల్లో జరిగిన కుట్రరాజకీయనేతలకు సింహస్వప్నమైయ్యారని, వారి గుండెల్లో దడ పుట్టించిన మహానేతగా యంవివిఎస్ మూర్తి దక్కించుకొన్నారని తెలిపారు. టిఎన్‌టియూసి ఆయనకు దీర్ఘకాలంగా రుణపడి ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితో పాటుగా జాతీయ ప్రదాన కార్యదర్శి నారా లోకేష్ దృష్టికి యంవివిఎస్ మూర్తికి ఎమ్మెల్సీ అవకాశం మరళా కల్పించాలని తెలియ జేసేందుకు టిఎన్‌టియూసి ముందుకొచ్చిందని తెలిపారు. ఇదే అంశాన్ని తమ అధినేతల ముందు ఉంచుతున్నట్లు తీర్మాణం చేసారు. ఈ కార్యక్రమంలో కరణం సత్యారావు, బాలాజీ, నర్సింగరావు, శ్రీను, ఎంకెరెడ్డి, కోన ముసలయ్య, ప్రకాష్, టిఎన్‌టియూసి కార్మిక నేతలు పాల్గొన్నారు.



సమాన పనికి సమానవేతనం అమలు చేయాలి

కాంట్రాక్ట్ విద్యుత్ ఉద్యోగుల నిరసన

గాజువాక : న్యూస్‌లీడర్
సమానపనికి సమాన వేతనం అమలు చెయ్యాలని కాంట్రాక్టు విద్యుత్ కార్మికులు తలపెట్టిన సమ్మెకు సిపియం వామపక్షాలతో పాటుగా ఐద్వా విభాగం సంఘీబావాన్ని ప్రకటించారు. ఆటోనగర్ సబ్‌స్టేషన్ వద్ద నిరసనలు తెలియ జేస్తూ సమ్మె చేపట్టిన కాంట్రాక్టు కార్మికులకు శనివారం వామపక్షాలు సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు మూడవ పార్టీకి సంభందం లేకుండా నేరుగా ప్రభుత్వమే జీతాలు చెల్లించాలని, తమను విద్యుత్ విభాగంలో విలీనం చేసుకోవాలని పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళారు. సమానపనికి సమానవేతనం అనేది చట్టంలో ఉన్న అంశమని తెలిపారు. చట్టాన్ని అమలు చేయవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందిచాలని లేని పక్షంలో జాతీయ ఉద్యమంగా తాయారు కావడం ఖాయమని హెచ్చరిస్తూనే తమకు న్యాయం చెయ్యాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు విద్యుత్ ఉద్యోగులతోపాటుగా సిఐటియూ, ఐద్వా నాయకులు పాల్గొన్నారు.


కాంట్రాక్టు విద్యుత్ ఉద్యోగులకు వామపక్షాల సంఘీభావం

బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం ఇవ్వాలి

అనకాపల్లి, న్యూస్‌లీడర్:


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న గుడాల తదితరులు

పట్టణంలోని ఉడ్‌పేటలో రిజర్వేషన్ ప్రొటెక్షన్ ఫోర్సు ఆఫ్ ఇండియా (ఆర్‌పీఎఫ్) కేంద్ర కార్యాలయంలో శనివారం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆర్‌పీఎఫ్ జాతీయ కన్వీనర్ గుడాల సత్యనారాయణ ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో ఒకే కులం, ఒకే దేశం, ఒకే రిజర్వేషన్ విధానం అమలు చేస్తే సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. బడుగు, బలహీన వర్గాలవారికి రాజ్యాధికారం వచ్చినపుడే ఈ దేశ ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు అవుతుందన్నారు. ఈ సందర్భంగా ఆర్‌పీఎఫ్ బడుగుల రాజ్యాధికారమే లక్ష్యం అనే ప్రచార పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షులు పలివెల శ్రీనివాస్, వానపల్లి శ్రీనివాస్, గొరపల్లి శివ, కనిశెట్టి బాబ్జీరావు, సూరంపూడి రఘురామయ్య, సూదికొండ మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రాంగణ నియామకాలలో డీవీఎన్ విద్యార్థులు ఎంపిక

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో విశాఖపట్నం డాక్టర్ వీఎస్ కృష్ణా గవర్నమెంట్ కళాశాలలో జరిగిన నియామకాల్లో స్థానిక దాడి వీరునాయుడు వీరునాయుడు డిగ్రీ కళాశాలకు చెందిన ఆరు గురు విద్యార్థులు బహుళజాతి సంస్థ అయిన బెంగుళూరుకు చెందిన ఐసీఈ సంస్థలో ఉద్యోగాలు పొందారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కొరిబిల్లి రమేష్ మాట్లాడుతూ సుమారు 50 కళాశాలల నుంచి వెయ్యి మంది విద్యార్థులు పాల్గొన్న ఈ ఎంపికలో తమ కళాశాల నుంచి ఎంపికైన ఆరుగురు విద్యార్థులు కూడా రెండు నెలల్లో కేరళలో పోస్టింగులకు వెళ్లవలసి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాల కోసం మరిన్ని కంపెనీలను కళాశాలకు ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను రత్నాకర్ అభినందించారు.


విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రమేష్

రెండవ రోజు మూతపడిన పట్టణంలోని థియేటర్లు

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
పట్టణంలోని సినిమా థియేటర్లు రెండవరోజు మూత పడ్డాయి. డిజిటల్ ప్రొవైడర్ల ఛార్జీల మోతను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు ఇచ్చిన పిలుపు మేరకు 2వ తేదీ నుంచి సినిమా థియేటర్ల బంద్‌కు పిలుపునిచ్చారు. దీంతో పట్టణంలోగల ఎనిమిది థియేటర్లు రెండవరోజుకూడా తెరచుకోలేదు. దీంతో పట్టణవాసులు, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చేవారు వినోదంకోసం సినిమాలు చూస్తూ ఉంటారు. అయితే అనుకోకుండా థియేటర్లు బంద్‌తో నిలిచిపోవడంతో ప్రేక్షకులు తీవ్ర నిరాశకు గురువుతున్నారు.

థియేటర్లకు నష్టం తప్పడంలేదు...
బుద్ద శ్రీనివాసరావు, థియేటర్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్, అనకాపల్లి డిజిటల్ ప్రొవైడర్ల ఛార్జీలు విపరీతంగా పెంచడంతో నిర్మాతలకు డిస్ట్రిబ్యూటర్లకు, ఎగ్జిబిటర్లకు అధిక భారం పడుతుంది. ఈ నేపథ్యంలో ఛార్జీలు తగ్గించాలని కోరిన డిజిటల్ ప్రొవైడర్లు ముందుకు రాకపోవడంతో సినిమా థియేటర్ల బంద్ అనివార్యమయింది. గతనెల 26న ప్రొవైడర్లతో జరిగిన సమావేశంలో కూడా ఈ సమస్య ఒక కొలిక్కి రాకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు పిలుపునిచ్చారు. దీంతో థియేటర్లు మూసివేయక తప్పడంలేదు. అయితే డిజిటల్ ప్రొవైడర్లు పెంచిన ఛార్జీలవల్ల థియేటర్లకు అధిక భారం పడుతుంది. అలాగే థియేటర్లు మూసివేసిన రోజువారి నిర్వహణ, విద్యుత్ ఛార్జీలు, సిబ్బంది జీతాలు వంటివి చెల్లించక తప్పదు. దీంతో థియేటర్లకు ఏ విధంగానైన నష్టం చవిచూడక తప్పని పరిస్థితి నెలకొంది. అలాగే రెండు మూడు రోజుల్లో తిరిగి చర్చలు జరిగే అవకాశం ఉంది. అప్పటికీ డిజిటల్ ప్రొవైడర్లు తమ డిమాండ్లకు ఒప్పుకోక పోతే నిర్మాతలు దీనికి ప్రత్యామ్నాయం చూసే అవకాశం ఉంది.


మూతపడిన పట్టణంలోని థియేటర్ | బుద్ద శ్రీనివాసరావు

డేకే పౌండేషన్ ఆర్థిక సహాయం

గోపాలపట్నం, న్యూస్‌లీడర్: 66 వ వార్డు కొత్తపాలెం ప్రాంతానికి చెందిన అవనాపు దేముడు గుండెపోటుతో మరణించాడు. నిరుపేదకుటుంబానికి డికె పౌండేషన్ చైర్మన్ వైఎస్సార్‌సీపి అధ్యక్షుడు దొడ్డి కిరన్ 10 వేలు నగదును అందచేసి మానవత్వం చాటుకున్నారు. కిరన్ మాట్లాడుతూ డీకె పౌండేషన్ ద్వారా పేదలను ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బాబురావు. శ్రీను.గౌరీ.స్వామి తదితరులు పాల్గొన్నారు.




మేడపై నుండి జారిపడి వృద్ధురాలి మృతి

ఎన్ఏడి, న్యూస్‌లీడర్:



మేడపై నుండి జారి పడి వృద్ధురాలు మృతి చెందిన ఘటన రెడ్డి కంచరపాలెం వద్ద చోటు చేసుకుంది. ఈమేరకు కంచరపాలెం పోలీసు తెలిపిన వివరాలు ప్రకారం రెడ్డి కంచరపాలెం వద్ద నివసిస్తున్న బి సీతారత్నం (54) తాను నిర్మించు కుంటున్న ఇంటికి సంబంధించి వాటరింగ్ చేస్తున్న సమయంలో రెండవ అంతస్తు నుండి ప్రమాదవశాత్తూ జారి కింద పడి అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న కంచరపాలెం పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకుని స్థానికుల వద్ద వివరాలు సేకరించారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజిహెచ్‌కు తరలించారు. సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎస్.ఐ ఉమామ హేశ్వరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

టీడీపీ హాయంలో అభివృద్ధి




మల్కాపురం, న్యూస్‌లీడర్:
జీవీఎంసి 49 వార్డు త్రినాథపురంలో 3 లక్షలతో నిర్మించే కాలువలకు శనివారం 49 వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మజ్జి సోమేశ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు, కాలువలకు, మెట్లల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ఘనత తెలుగుదేశందేన్నారు. 49 వార్డు త్రినాథపురం అభివృద్ధికి నోచుకొని కాలువలు మెట్లులు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే పి.గణబాబు, తెలుగుదేశం ప్రభుత్వం వల్లన అభివృద్ధి మోక్షం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జోజి, ఆది, టిడిపి మహిళ కార్యాకర్తలు, పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ప్రదర్శన విజయవంతం చేయాలని

గోడ పత్రిక ఆవిష్కరణ

మల్కాపురం, న్యూస్‌లీడర్: మల్కాపురం జీవీఎంసి 49 వార్డు మల్కాపురం గ్రామమండలిలో శనివారం విశాఖ రైలే జోన్ వెంటనే ప్రకటించాలని మార్చి 4న జరగబోయిన కొవ్వొత్తులు ప్రదర్శనను జయప్రదం చేయాలని నగర సిపిఐ సహాయ కార్యదర్శి కె.సత్యాంజనేయ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వామనమూర్తి, సిపిఐ జోన్ కన్వీనర్ జి.రాంబాబు, కనకరాజు, చంటి, మాధవరావు, పాల్గొన్నారు.



విమానాశ్రయములో బంగారం పట్టివేత



ఎన్ఏడి, న్యూస్‌లీడర్:
విదేశాల నుంచి అక్రమంగా తరలిస్తున్న బంగారాన్ని కస్టమ్స్ అధికారులు విశాఖ విమానాశ్రయంలో గుర్తించి, నిందితులను అదుపులోకి తీసుకున్నారు. కస్టమ్స్ కమిషనర్ డి.కె.శ్రీనివాస్ ఓ ప్రకటనలో వివరాలు వెల్లడించారు. పల్లి శ్రీనివాసరావు గురువారం ఎయిర్‌ఏషియా విమానంలో కౌలాలంపూర్ నుంచి విశాఖ విమానాశ్రయానికి చేరుకున్నాడు. టెర్మినల్ భవనంలోని గ్రీన్‌ఛానల్ వద్దకు చేరుకున్న శ్రీనివాసరావు కదలికలపై అనుమానం వచ్చిన కస్టమ్స్ అధికారులు తనిఖీలు చేశారు. నిందితుడి చేతిలో ఉన్న సూట్‌కేసుకు అంటించిన బంగారు తీగలను, చేతికి ఉన్న బ్రాస్‌లెట్‌ను గుర్తించారు. మొత్తం 376.50 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. దాని విలువ రూ.11,67,800 ఉంటుందని వారు తెలిపారు. మరో ఘటనలో ఫిబ్రవరి 20వ తేదీన ఎయిర్ ఏషియా విమానంలో కౌలాలంపూర్ నుంచి విశాఖ వచ్చిన ఎం.అబ్దూరహమాన్‌ను తనిఖీ చేయగా రెండు బంగారు బిస్కెట్లు దొరికాయి. 250 గ్రాములు ఉన్న వాటి విలువ రూ.7,75,000 ఉంటుందన్నారు. నిందితులను కస్టమ్స్ అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు ఆయన తెలిపారు.

'6న ఆటోలు నిలిపివేస్తాం'

మల్కాపురం, న్యూస్‌లీడర్:
మల్కాపురం జీవీఎంసి 49 వార్డు గ్రామ మండలిలో జరిగిన ట్రాన్స్ పోర్టు రంగం రక్షణకు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వామనమూర్తి ఆధ్వర్యంలో మార్చి 6 జరగబోయే ప్రదర్శనకు ఉదయం నుండి 12 గంటల వరకు ఆటోలు నిలిపివేయడం జరుగుతుందన్నారు. రోడ్డు రవాణా సవరణ బిల్లు ఉపసంహరించుకోవాలని, పెట్రోల్ డీజల్, జిఎస్‌టి పరిధిలోకి తేవాలని, ధరలు తగ్గించాలని, ఇఎస్ఐ, పిఎఫ్ పెన్షన్‌తో కూడిన సమగ్ర చట్టం తేవాలని, నగరంలో పార్కింగ్ స్థలాలు కేటాయించాలని ఆటో, లారీ డ్రైవర్లు జయప్రదం చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో చంటి, జోన్ కన్వీనర్ జి.రాంబాబు, నగర సిపిఐ సహాయ కార్యదర్శి కె.సత్యాంజనేయ పాల్గొన్నారు.





రసజ్ఞ సాంస్కృతిక సేవా సంస్థ నిర్వహణలో 5వ రాష్ట్ర స్థాయి ఆహ్వాన నాటకోత్సవం ఈ నెల 11, 12, 13 తేదీల్లో విజయనగరం గురజాడ కళాభారతి రంగస్థల ప్రాంగణంలో ప్రతి రోజూ సాయంత్రం 6 గంటలకు జరుగుతుందని లోక్‌సత్తాపార్టీ అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ డాక్టర్ వేమలి త్రినాథరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పదాల సంతోష్‌కుమార్, అల్లంశెట్టి నాగభూషనం, జామి ఎర్నిబాబు పాల్గొన్నారు.
-న్యూస్‌లీడర్, విశాఖపట్నం

ఐదవ సెమిస్టర్‌లో డీవీఎన్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
పట్టణంలోని డీవీఎన్ కళాశాల విద్యార్థులు ఆంధ్రా విశ్వవిద్యాలయం శుక్రవారం విడుదల చేసిన డిగ్రీ తృతీయ సంవత్సర ఐదవ సెమిస్టర్ ఫలితాలలో స్థానిక దాడి వీరునాయుడు కళాశాల విద్యార్థులు సంచలన ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ కోరిబిల్లి రమేష్ తెలిపారు. ఈ ఫలితాల్లో బీయస్సీ విభాగానికి చెందిన ఎస్.నరేష్ 9.50, పి.అనుష 9.50, జి.లావణ్య 9.50, ఎల్.జ్యోతి 9.40, పి.హేమలత 9.30, జి.మోహిని 9.30, బి.సాయి త్రుశిత 9.30 వీరితో పాటు బీకాం విభాగంలో ఎం.వైదేహి వాణి 8.33, బి.హేమంత్ 8.33, 50 మంది విద్యార్థులు 9గ్రేడు పాయింట్లుపైగా సాధించి యూనివర్శిటీ స్థాయిలో అత్యధిక ఉత్తీర్ణతా శాతం సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల టాపర్స్‌ను కరస్పాండెంట్ దాడి రత్నాకర్ అభినందించారు.



సిరియాపై జరుగుతున్న దాడులకు నిరసనగా ప్లకార్డులు ప్రదర్శన

ఎన్ఏడి, న్యూస్‌లీడర్:
సిరియాపై జరుగుతున్న వైమానిక దాడులను జమాఅతే ఇస్లామీ హింద్ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఎండి మాజీద్ జిల్లా ఆర్గనైజర్ మహమ్మద్ ఇబ్రహీం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎన్ఏడి మసీద్ వద్ద ముస్లిం సోదరులు ప్లకార్డులతో నిరసన ప్రదర్శించారు. సంఘం జాతీయ అధ్యక్షుడు మౌలానా జలాలుద్దీన్ ఇమ్రి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టామని సిరియా దాడుల్లో సుమారు 520 మందికి పైగా మృత్యువాత పడ్డారని, వేల సంఖ్యలో క్షతగాత్రులయ్యారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ దాడుల్లో మరణించిన వారిలో పసిపిల్లలు ఎక్కువగా ఉండటం అత్యంత విషాదకరమని ఆయన ఆవేదనవ్యక్తం చేశారు. క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్న డాక్టర్లపై, ఆసుపత్రులపై దాడులు చేయడం అత్యంత అమానుషమని ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సిరియాలో జరుగుతున్న మారణ హోమాన్ని నిలువరించాలని అమెరికా రష్యా సిరియా ప్రభుత్వాలతో పాటు ఐక్యరాజ్యసమితి గల్ఫ్ కో - ఆపరేషన్ కౌన్సిల్‌కు విజ్ఞప్తి చేశామన్నారు. అక్కడ అంతర్యుద్ధాన్ని వెంటనే నిరోధించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. ఈ అంతర్యుద్ధంలో అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ సంక్షోభాన్ని పరిష్కరించే మార్గాలు రోజురోజుకూ మూసుకు పోతున్నాయి. జనజీవన ప్రాంతాల్లో బాంబుల వర్షం కురిపించి ప్రజల ప్రాణాలు తోడేస్తున్న సిరియా సైన్యం ప్రజా సంక్షోభాన్ని సృష్టించి సృష్టిస్తుందని ఆయన ఆందోళన వెలుబుచ్చారు తమ దేశ పౌరుల ప్రాణాలకు రక్షణ కల్పించడంలో సిరియా ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని మూలన తీవ్రంగా విమర్శించారు. యుద్దాల ద్వారా హింస ద్వారా ఏ సమస్యకు పరిష్కారం దొరకదని చరిత్ర ద్వారా తెలుసుకోవాలని తీవ్రంగా హెచ్చరించారు. ఐరాస సిరియా యుద్ధాన్ని నిలువరించడంలో తీవ్రంగా విఫలమైందని మౌలానా విమర్శించారు. వైద్య సదుపాయాలు పలురకాల సహాయ సహకారాలు సిరియా పౌరులకు అందేలా ఏర్పాటు చేసేలా సిరియా ప్రభుత్వంపై అంతర్జాతీయ సమాజం ఒత్తిడి పెంచాలని మౌలానా విజ్ఞప్తి చేశారన్నారు. సిరియా సమస్యను అంతర్జాతీయ సమస్యగా దేవన్న లేవనెత్తాలని భారత ప్రభుత్వాన్ని కోరినట్లు ఆర్గనైజర్ మహమ్మద్ ఇబ్రహీం తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నగర అధ్యక్షుడు ఎండి రెహ్మా తుల్లా, జిల్లా అదనపు కాజీ షంషుద్దీన్, ఎస్‌కే శివాజీ, ఎస్‌కే ముగ్దల్ ఎస్ఎం బషీరుద్దీన్ సయ్యద్ హమీద్ బాషా ఎస్‌కే బాజి అబ్దుల్ సలీం పాల్గొన్నారు.



సంచలన వార్తాపత్రిక
లీడర్
ఉత్తరాంధ్ర జోన్
విశాఖపట్నం
ఆదివారం 4-3-2018

ముగిసిన టెన్నీస్ పోటీలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : 13వ ఏఐఎస్‌టీపీ టెన్నీస్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. ఈ పోటీలలో గెలుపొందిన విజేత లకు ఆదివారం ఉదయం ఆఫీసర్స్ క్లబ్‌లో బహుమలు అందజేయనున్నట్టు కార్యక్రమం నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ హాజరుకానున్నట్టు ఏఐఎస్‌టీపీ టోర్నమెంట్ వైస్ ప్రెసిడెంట్ కె.ప్రేమ్‌చంద్ తెలిపారు.

కైట్‌లో ప్రత్యేక హోదా సమావేశం



అచ్యుతాపురం,న్యూస్‌లీడర్ : మండల కేంద్రంలో కైట్ కాలేజీ లో భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్రీ అప్పారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విభజన హామీ లపై మోసం చేసిందని బీజేపీ టీడీపీ పార్టీలు ఆంధ్ర రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారన్నారు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు ప్రకన్న పెట్టా రనీ ఆయన మాట్లాడుతూ ఇకపైన కేంద్ర ప్రభుత్వం కళ్లు తెరిసి ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలోరొంగలి రాము రాములమ్మ సూర్యనారాయణ సోమినాయుడు తదితరులు పాల్గొన్నారు

నూతన ప్రతినిధులు ఎంపిక

సీతంపేట న్యూస్‌లీడర్ .ఆదివాసీ సంఘాల నూతన ప్రతినిధులను శు క్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు .జిల్లా గౌరవ అధ్యక్షులుగా హెచ్ . రామస్వామి ,జిల్లా అధ్యక్షులుగా బిడ్డకి శ్రీనివాసరావు ,జిల్లాఉపాధ్యక్షులుగా హెచ్ ప్రసాద్,బాబురావు ,సాయి రామారావులను, ప్రధాన కార్యదర్శిగా హరిక గణేష్,కోశాధికారిగా పాలక కృష్ణారావు ఉప కోశాధికారిగా కె.రవిని ఎన్నుకొన్నారు .ఆదివాసీ సంఘాల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.తేజేశ్వరరావు, మన్మధరావు ,అరిక భాస్కరరావు సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు .ఈ కార్యక్రమంలో గిరిజన ఐక్యవేదిక నాయకులు సమ్మక కాంతా రావు ,పదాల భూదేవి తదితరులు ఉన్నారు .

నరేంద్రపురంలో టీడీపీ దళిత తేజం



దళిత తేజంలో పాల్గొన్న మంత్రి అచ్చెన్న

టెక్కలి, న్యూస్‌లీడర్ :నియోజకవర్గం సందిగాం మండలం నరేంద్రపురంలో ఎంపీ నిధులుతో నిర్మించిన ప్రయాణికుల విశ్రాంతి భవనం ప్రారంభించిన గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, దళిత తేజం- తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా సందిగాం మండలం ప్రతాప విశ్వనాథ పురం పంచాయతీ పరిధిలో గల దళిత వాడల్లో పర్యటించి ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ నేతలు నాయకులు పాల్గొన్నారు

విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి

మెంటాడ,న్యూస్‌లీడర్ : మండలంలోని జక్కువ గ్రామంలో విద్యుత్‌వైర్లు షాక్‌కు గురై యువకుడు సిరిపురపు సత్యనారాయణ (20) అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామ దేవత ఇలవేల్పు పండుగ ప్రతి సంవత్సరం సుందరమ్మ యాత్ర జరుపుకోవడం గ్రామస్తులకు అనవాయితీ. ఎప్పటిలాగే ఈ సంవ త్సరం పండగ జరుపుకుంటున్నారు. అయితే గ్రామ దేవత పండగకు మూ దుర్తి సరస్వతి కృష్ణ బాగగారింటికి పండగకు రమ్మని సత్యనారాయణ అక్క సరస్వతి చెప్పగా పండుగకు వచ్చాడు. సుందరమ్మ గుడికి విద్యుత్తు కనెక్షను ఉంది. దీని నుంచి వేరేచోటకు బల్బు అమర్చడానికి ప్లగ్ అమర్చారు. అయితే బల్బు వెలగలేదని వెలిగించే ప్రయత్నంలో చేసాడు సత్యనారాయణ. స్విచ్‌బోర్డు వద్ద ప్లగ్ పెడుతుంగా ప్లగ్ వైర్లు చేతికి తగిలి షాక్‌కు గురై గుడి ప్రాంతంలోనే మృతి చెందాడు. అక్కవాళ్ల ఇంటికి పండగకు వెళ్లి తిరిగి వస్తాడని ఎదురుచూస్తున్న తల్లిదండ్రులకు ఈ విషాద వార్తను విని తట్టుకోలేకపోయారు. విద్యుత్‌షాక్‌కు గురైన సత్యనారాయణను గజపతి నగరం సిహెచ్‌సికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఆంధ్ర ఎస్‌ఐ భాస్కరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎంపీడీఓ ఆధ్వర్యంలో చెంబు యాత్ర



యాత్రలో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు, మహిళలు

వేపాడ, న్యూస్‌లీడర్ : మరుగుదొడ్ల నిర్మాణం, వాడకానికి సంబంధించి ప్రజ ల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు వీలుగా జిల్లా కలెక్టర్ రూపొందించిన స్వచ్ఛ శక్తి కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం వేపాడలో శుక్రవారం చెంబు యాత్ర నిర్వహించారు. ఎంపిడిఓ కె.వి.ఆర్.పట్నాయిక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ చెంబు యాత్రలో ఉప తహాశీల్దార్ ఉమామహేశ్వరరావు మండల సర్వే యర్ ప్రకాశరావు ఉపాధి హామీ టిఎలు, క్షేత్ర సహాయకులు, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, గ్రామంలోని పలువురు మహిళలు చేతిలో చెంబులతో యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ పట్నాయిక్ మాట్లాడుతూ ప్రతి కుటుంబం మరుగుదొడ్లను నిర్మించుకోవడమే కాకుండా వాటి ని విధిగా వాడుతూ కుటుంబ ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవాలన్నారు. అలాగే బహిరంగ మలవిసర్జనకు శాస్వతంగా స్వస్తి పలికి సామాజిక ఆరోగ్యాన్ని కూడా కాపాడాలని ఆయన కోరారు.

గజలక్ష్మీదేవికి పంచామృతాభిషేకాలు

విజయనగరం : ప్రముఖ భారతీయ తత్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో కొలువైయున్న అష్టలక్ష్మీసమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాలయంలో గజలక్ష్మీదేవికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. దేవాలయం ప్రధాన అర్చకులు అంపోలు లక్ష్మీనరసింహాచార్యులు వేదమంత్రాల నడుమ గజలక్ష్మీదేవికి స్నపనము, అర్చన, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్త దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదాతోనే ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధి



దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న విజయకుమార్

విజయనగరం, న్యూస్‌లీడర్ : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహెూదా లభిస్తేనే ఉత్తరాంధ్ర జిల్లాలు అభివృద్ధి చెందుతాయని వై.యస్సార్.కాంగ్రెస్ పార్టీ జిల్లానాయకులు పిళ్లా విజయకుమార్ పేర్కొన్నారు. ఆర్టీసి కాంప్లెక్స్ వద్ద వామపక్ష పార్టీలు ఏర్పాటు చేసిన నిరశన దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. విభజన చట్టంలో పేర్కొన్న ఉత్తరాంధ్ర విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల అభివృద్ధికి కేటాయించిన నిధులు కేంద్రం ఇవ్వకుండా కేవలం యాభైకోట్లు మాత్రమే విడుదల చేసి ఉత్తరాంధ్ర ప్రజలను మోసం చేస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పట్టించుకోకపోవడం దురదృష్ట కరమని ఆయన అన్నారు. విశాఖరైల్వేజోన్ ఏర్పాటు కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దోబూచులాట మధ్య ప్రకటనకు కూడా నోచుకోలేదని విజయకుమార్ అసహనం వ్యక్తం చేశారు. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లాకు, ఉత్తరాంధ్రకు శాసనసభలో పలు వరాలు ప్రకటించి, వాటిని అమలు చేయకుండా నాలుగేళ్లుగా కాలయాపన చేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రత్యేకహెూదా సాధించేవరకు వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ విశ్రమించదని కలిసి వచ్చిన వారందరితో కలసి పోరాడుతుందన్నారు. రాష్ట్రంలో వై.యస్.జగన్, బొత్స సత్యనారాయణల నాయకత్వంలో విభజన హామీలుతో పాటు చంద్రబాబునాయుడు ప్రకటించిన వరాలు అమలు జరిగే వరకు తమ పోరాటం ఆగదని విజయకుమార్ అన్నారు. ఈ దీక్ష శిబిరాన్ని వైసిపి నాయకులు పిలకా శ్రీను, ముల్లు త్రినాథ్, పిన్నింటి చంద్రమౌళి, రెడ్డి రాము, డి.సోమునాయుడు, ఫృధ్వి, మహంతి గణపతి తదితరులు సందర్శించారు.

కాపులను బీసీల్లో చేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర కాపు సమావేశంలో మంత్రి గంటా



అఖిల భారత కాపు సమాఖ్య సభలో పాల్గొన్న మంత్రి గంటా

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కాపులను బీసీల్లో చేర్చడం జరిగిందని మంత్రి గంటా శ్రీనువాసురావు అన్నారు. న్యూకాలనీ సుబ్బలక్ష్మీ కల్యాణ మండపంలో జరిగిన అఖిల భారత కాపు సమాఖ్య కార్యనిర్వహక కార్య దర్శి కరణం రెడ్డి నర్సింగ్‌రావు అధ్య ఎమర్యంలో రాష్ట్ర స్థాయి సదస్సు జరి గింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి గంటా శ్రీనివాస్ రావు హాజరైయ్యారు. ఈ మేరకు మంత్రి మాట్లాడుతూ బీసీలో శాశ్వతం గా ఏ ఆటంకం లేకుండా చేయాలని ఉద్దేశ్యంతోనే శాస్త్రీయంగా బీసీల్లో చేర్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. బీసీ మంజునాథ కమిషన్ అలస్యం కావడం వలనే కాలయాపన జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చొరవతో తీసుకుని తక్షణమే కాపులను బీసీలో చేర్చారని తెలిపారు. కేంద్రంలో బిల్లు వుందని, తప్పకుండా కాపులను బీసీల్లో శాశ్వతంగా చేర్చేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని వెల్లడించారు. వీజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ కాపులందరినీ ఒకే వేదికపై తీసుకొచ్చి ఇటువంటి సమావేశాలు నిర్వహించడం వలన జాతి అభివృద్ధికి మేలు జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమం చేపట్టిన కరణంరెడ్డి నర్సింగ్‌రావుకు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఇటీవలే కాపు సామా జిక భవనానికి మంత్రి గంటా చేతులు మీదుగా శంకుస్థాపన జరగడం శు భసూచికమన్నారు. కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ చలమశెట్టి రామనుజయ మాట్లాడుతూ కాపులు ఐక్యంగా వుండి ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలును అందిపుచ్చుకోవాలని అన్నారు. కాపు లకు ఇచ్చిన మాటను తూచ తప్పకుం డా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు రానున్న ఎన్నికల్లో మళ్ళీ ముఖ్యమంత్రిగా గెలుపుంచుకో వాలని కోరారు. అనంతరం జాతీయ స్థాయిలో ప్రతిభ కనభరిచిన క్రీడాకా రులకు స్పోర్ట్సుకిట్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, ఎబీకెఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి పొలదాసు కృష్ణమూర్తి, జాతీయ కార్యదర్శి కూరగాయాల లక్ష్మిపతి, జాతీయ కార్యదర్శి మీసాబత్తుల శ్రీనివాస్‌రావు, రాష్ట్ర ప్రచార కన్వీనర్ వి. హరిబాబు, నాయకులు బొల్లెద్దుల రవీంద్ర కుమార్, సోముశేఖర్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గుర్రం భారతి, వి. లక్ష్మి గౌరీశ్వరి, కర్నూల్ జిల్లా అధ్యక్షుడు రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

అండగా ఉంటాం.. పోరాడండి

రౌండ్‌టేబుల్ సమావేశంలో పలు సంఘాల నాయకులు
విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల పోరాటానికి మద్దతు



విజయనగరం, న్యూస్‌లీడర్ : ' మీరేమి గొంతెమ్మ కోర్కెలు కోరడంలేదు... అదనంగా సౌకర్యాలు కల్పించాలని అడగడంలేదు.. ప్రభుత్వం ఇచ్చిన హామీలను, సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని కోరుతున్నారు. మీరు చేస్తున్నది న్యాయ పోరాటం. మీ పోరాటానికి అండగా ఉంటాం' అని విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు పోరాటానికి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా సంఘాల నాయకులు అన్నారు. సమస్యల పరిష్కారానికి సమ్మె చేస్తున్న విద్యుత్ కాంట్రాక్టు కార్మికులకు మద్దతుగా విద్యుత్ భవనం వద్ద సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టివి రమణ అధ్యక్షతన జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు సంఘాల నాయకులు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం వారికి కనీసవేతనాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం చూపుతోందన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు చెప్పినా ప్రభుత్వం అమలు చేయకపోవడం దారుణమన్నారు. రెగ్యులరైజేషన్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం, పీస్‌రేటు రద్దు, సంస్థలో విలీనం చేయాలని, విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు 20 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్‌చేశారు. లేదంటే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జెఎసి చైర్మన్ బిహెచ్‌ఎస్‌ఆర్ ప్రభాజి, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శేషగిరి, ఇప్టూ జిల్లా అధ్యక్షులు కె. సన్యాసిరావు, సర్వశిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంతారావు, మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సుధారాణి, అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.ఉమామహేశ్వరి, ఎస్‌డబ్ల్యుఎఫ్ రీజనల్ కార్యదర్శి వి.రాములు, పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కె. నారాయణ రావు, అప్పారావు, ఎల్‌ఐసి ఉద్యోగుల సంఘం నాయకులు పాపారావు, సిఐటి యు పట్టణ నాయకులు బి.రమణ, విద్యుత్ కాంట్రాక్టు కార్మిక సంఘాలు జెఎసి చైర్మన్ గోవిందరావు, సంతోష్ కుమార్, కార్మికులు పాల్గొన్నారు.

ఏఎస్ఐ జోగారావు సేవలు ప్రశంసనీయం

ఆత్మీయ సభలో స్పెషల్‌బ్రాంచి సీఐ రామకృష్ణ



జోగారావును సత్కరిస్తున్న రామకృష్ణ

విజయనగరం,న్యూస్‌లీడర్ : సుదీర్ఘ కాలం పోలీసుశాఖలో బాధ్యతాయుతంగా ఎంతో క్రమ శిక్షణతో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన స్పెషల్ బ్రాంచ్ ఎఎస్ఐ మేడిద జోగారావును స్పెషల్ బ్రాంచ్ పోలీసులు గురువారం సన్మానించి, ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ వీడ్కోలు సభకు స్పెషల్ బ్రాంచ్ సిఐ జి. రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పెషల్ బ్రాంచ్ సిఐ జి. రామకృష్ణ మాట్లాడుతూ విధి నిర్వహణలో నీతి, నిజాయితీ, నిబద్ధతతో సుదీర్ఘ కాలం పోలీసుశాఖకు ఎఎస్ఐ జోగారావు సేవలందిం చారన్నారు. విధి నిర్వహణలో ఒత్తిడులను తట్టుకుంటూ, నిబంధనలకు లోబడి పనిచేయడంఅందరికీ సాధ్యం కాదన్నారు. విధి నిర్వహణలో కేవలం అంకిత భావంతో పనిచేస్తేనే గుర్తింపు లభిస్తుందన్నారు. స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది శ్రీనివాసరావు, ప్రసాద్, శంకరరావు, శర్మ, స్రవంతి, పోలా రావ ,ఆదిత్యలు పోలీసుశాఖకు ఎఎస్ఐ జోగారావు అందించిన సేవలను ప్రసు తించారు. అనంతరం, స్పెషల్ బ్రాంచ్‌సిఐ జి.రామకృష్ణ ఆధ్వర్యంలో స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది, అధికారులు ఎఎస్ఐ ఎం. జోగారావును సాలువలతోను, పూలమాలలు, పుష్పగుచ్ఛాలుతోను సత్కరించి, . ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐలు ఇస్మాయిల్, సురేంద్ర నాయుడు, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది, అధి కారులు, కౌంటరు ఇంటిలిజెన్సు సిబ్బంది పాల్గొన్నారు.

అటవీశాఖాధికారుల తీరుపై గిరిజనుల ఆందోళన

వేపాడ : అటవీశాఖాధికారుల తీరు అంతుబట్టడం లేదని మండలంలోని చామలాపల్లి శివారు పోతుబందిపాలెం గిరిజనులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గిరిజనుల సంక్షేమాన్ని అటవీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నెల 14న రిజర్వు ఫారెస్టులోని సుమారు 8 ఎకరాల్లో గల టేకు తోట అగ్నికి ఆహుతైనా నేటి వరకు అటవీ శాఖాధికారులు కన్నెత్తి చూడకపోగా, అయ్యో మాకు తెలీదే? అంత నష్టం జరిగిందా? అని మొసలి కన్నీరు. కార్చడం విడ్డూరంగా ఉంది. వివరాల్లోకి వెళితే పోతుబందిపాలెం వి.ఎస్.ఎస్. చైర్మన్ పోతుబంది దేముళ్ళకు చెందిన ఆర్.ఎఫ్.ల్యాండ్‌లోని 8 ఎకరాలతో పాటు ఇతర రైతులకు చెందిన 9 ఎకరాల డి.ఫారం భూముల్లోని టేకుతోటలన్నీ భస్మీపటలమ య్యాయి. 2009లో వేసిన టేకు తోటంతా అగ్నికి ఆహుతి కావడంతో ఆందోళన చెందిన రైతులంతా స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయగా స్పందించిన యంత్రాంగం జరిగిన నష్టంపై పరిశీలన జరిపి రైతుల నుంచి నివేదికను సేకరించి ఉన్నతాధికారులకు సమర్పించారు. అదలా ఉంటే ఇంత నష్టం జరి గినా స్పందించాల్సిన అటవీశాఖాధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడంతో రైతుల తరుపున విఎస్ఎస్ చైర్మన్ పోతుబంది దేముళ్లు విలేకరుల వద్ద తమ గోడును వెల్లబోశాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గిరిజనులకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. లేకుంటే జిల్లా కలెక్టర్ దృష్టికి నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలకు నివేదిక సమర్పిస్తామని గిరిజనులు హెచ్చరిస్తున్నారు.

సినిమా థియేటర్లు బంద్



చీపురుపల్లి, న్యూస్‌లీడర్ : దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమ జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయం మేరకు సినీ పరిశ్రమకు అత్యంత భారంగా తయారైన డిజిటల్ ప్రొవైడర్ ఛార్జీలకు వ్యతిరేకంగా ప్రొడ్యూసర్లు, డిస్ట్రి బ్యూటర్, ఎగ్జిబిటర్స్ సంయుక్తంగా ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాలో థియేటర్ల బంద్ విజయవంతమైంది. జిల్లా మొత్తంగా 45 థియేటర్లు మూతపడ్డాయి. విజయనగరంలో 9 థియేటర్లు, చీపురుపల్లిలో ఐదు థియేటర్లు మూతపడ్డాయి. ఛార్జీల పెంపు నిర్ణయాన్ని ఉప సంహరించు కోవాలని డిస్ట్రిబ్యూటర్లు డిమాండ్ చేశారు.

ఘనంగా శ్రీకృష్ణ చైతన్య జయంతి ఉత్సవాలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : వుడా చిల్డ్రన్స్ థియేటర్ శ్రీకృష్ణ చైతన్య మహాప్రభువు జయంతి ఉత్సవాలను హరేకృష్ణ మూవ్ మెంట్ సంస్థ అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కృష్ణ భగవానుడికి అర్చలు, పుష్పాభిషేకాలు, పాలాభిషేకాలు ఘనంగా నిర్వహించారు ద్వాపరయుగం లోని శ్రీ కృష్ణ భగవానుడే శ్రీ కృష్ణ చైతన్య మహా ప్రభువుగా అవతరించారని శాస్త్రం వరాహ లక్ష్మీనరసింహస్వామివారి వైభవాని కీర్తిస్తూ చేసిన గానం భక్తులను పరవశింపజేసింది. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలు భక్తులు పాల్గొన్నారు

వృద్ధాశ్రమంలో హోలీ సంబరాలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : శ్రీవివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థలో గల వృద్ధాశ్రమంలో హోలీ సంబరాలను డాక్టర్ డిఎస్. అగర్వాల్ ఘనంగా నిర్వ హించారు. ఆశ్రమంలో గల వృద్ధులకు సంస్థ సభ్యులు రంగులు పూసి సీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పా రావు, సంస్థ సభ్యులు డి.ఎల్లాజి, పి.అప్పలకొండ, గోవిందు, మహిళలు పాల్గొ న్నారు.

పర్యాటక హబ్‌గా సీతంపేట



జలపాతం ప్రాంతాన్ని సందర్శించిన పీఓ శివశంకర్

సీతంపేట న్యూస్ లీడర్. పర్యాటక హబ్‌గా సీతంపేటను చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఐటీడీఏ పీఓ యల్.శివశంకర్ తెలిపారు .సీతం పేట మండలందారిమల్లి జలపాతాలను సందర్శించారు . పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు సాధ్యాసాధ్యాలను పీఓ పరిశీలించారు .అనంతరం రోడ్ల ను పరిశీలించారు .ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ డిఈ సింహాచలం ,ఏఈ వీర్రాజు పాల్గొన్నారు.



బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లో గల స్వాతీ ప్రమోటర్స్ కార్యాలయంలో హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో స్వాతిప్రమోటర్స్ అధినేత, టీడీపీ నేత మేడపాటి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.
- న్యూస్‌లీడర్, విశాఖపట్నం.

జీపు జాతా విజయవంతం చేయండి

సాలూరు, న్యూస్‌లీడర్ : ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జీపుజాతా శనివారం విజయనగరం జిల్లాలో కొనసాగుతుందని, దీన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని రాష్ట్ర యూటీఎఫ్ సహాధ్యక్షురాలు విజయగౌరి కోరారు. స్థానిక ఎన్జీవో హెూంలో విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వాలని, విభజన చట్టంలో అంశాలను అమలు చేయాలని డిమాండు చేస్తూ ఈజీపు జాతా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పై అంశాలపై ఉత్తరాంధ్ర ప్రజల్లో అవగాహన కల్పించి చైతన్యపరిచేందుకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విశాఖ రైల్వేజోన్ ఇస్తామని, పోలవరం జాతీయ ప్రాజెక్టుగా నిర్ణయించి నిధులు ఇస్తామని కేంద్రం హామీ ఇచ్చిందని అమలు చేయడం లేదన్నారు. దీనిపై ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమం ద్వారా సాధన కోసం ప్రజల్లో చైతన్యం తెస్తున్నట్లు తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి జీపుజాతా శనివారం ఇచ్ఛాపురం నుంచి బయల్దేరి ఉదయం 9.30 గంటలకు చీపురుపల్లి, 11 గంటలకు నెల్లిమర్ల, 12 గంటలకు విజయనగరం, మధ్యాహ్నం 3.30గంటలకు గజపతినగరం, సాయంత్రం 5.30 గంటలకు సాలూరు, 6.30 గంటలకు బొబ్బిలిలో జీపుజాతా కొనసాగుతుందన్నారు. యూటీఎఫ్ ప్రతినిధులు విజయకుమార్, సింహాచలం, అప్పా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల నిరాహార దీక్షలు

బొబ్బిలి, న్యూస్‌లీడర్ : గత 10 రోజులుగా న్యాయమైన కోర్కెల సాధన కోసం విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం దిగి రాక పోవడంతో స్థానిక 132 కెవివి వద్ద రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ సంఘం కో ఆర్డినేటర్ ప్రేమకిశోర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులు చేస్తున్న సమ్మెను నీరు గార్చేందుకు ప్రయత్నిస్తోందని, పది రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ పట్టించుకోపోవడం దుర్మార్గమని అన్నారు. మొండి వైఖరి విడనాడి సమస్య పరిష్కరించాలని కోరారు. లేదంటే దశలవారీగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సంఘం నాయకులు ఎం.సత్యనారాయణ, జి.శ్రీనివాసరావు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మరోసారి ఆర్థిక సంక్షోభంలో అమెరికా

(మొదటి పేజీ తరువాయి)

"అస్క్ మి ఎనీథింగ్(నన్నేమైనా అడగండి)" అనే కార్యక్రమంలో బిల్‌గేట్స్ ఈ విషయాన్ని తెలిపారు. 2008లో వచ్చిన ఆర్థిక సంక్షోభం లాంటిది సమీప భవిష్యత్తులో తలెత్తే అవకాశం ఉన్నదా? అని ఓ యూజర్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా బిల్‌గేట్స్.. అవును అని చెప్పడం కష్టమే అయినప్పటికీ అలాంటి సంక్షోభం తలెత్తడం తథ్యమని హెచ్చరికలు జారీచేశారు. 2008లో వచ్చిన ఆర్థిక సంక్షోభం వలన ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఇరకాటంలో కూరుకుపోయింది. దాదాపు 88 లక్షల ఉద్యోగాలను అమెరికన్ ప్రజలు కోల్పోయారు. అమెరికా ప్రజల నికర సంపద కూడా 19 ట్రిలియన్ డాలర్లకు పైగా(19 లక్షల కోట్ల డాలర్లు) హరించుకుపోయింది. గృహాలు లేనివారి సంఖ్య గణనీయంగా పెరిగింది. అయితే ఆర్థిక సంక్షోభం తలెత్తే అవకాశం ఉందని గేట్స్ చెప్పినప్పటికీ, ఇన్నోవేషన్, క్యాపిటలిజం మరింత మెరుగైతే దాన్ని నుంచి బయటపడటం సాధ్యమవుతుందని గేట్స్ చెప్పారు.

మంత్రి గంటా ఆకస్మిక తనిఖీ

విశాఖసిటీ, న్యూస్‌లీడర్:

రాష్ట్ర విద్యాశాఖామంత్రి శనివారం తన సొంతనియోజకవర్గం భీమిలీలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పర్యటనలో భాగంగా భీమిలి మండలం చేపలుప్పాడలోని బీసీ హాస్టల్‌ను సందర్శించారు. పరిశరాలు పరిశుభ్రంగా లేనందున వార్డెన్ కృష్ణారావును సస్పెండ్ చేయమన్నట్లు సంబంధిత శాఖా అధికారులను ఆదేశించారు. ఉద్యోగ నిర్వహణలో బాధ్యతగా లేకపోతే ఎంతటి వారైనా చర్యలు తప్పవన్నారు.

జీవశాస్త్ర పాఠం విని అసలు తండ్రిని కనుక్కొంది

ఢిల్లీ:

బడిలో చెప్పే సైన్సు పాఠాల మన జీవితంలో భాగమవుతాయి. పాఠానికి సంబంధించిన అనుభవాన్ని విద్యార్థులు ప్రత్యక్షంగా పొందడానికి ప్రయోగాలు ఎంతగానో ఉపయోగపడతాయి. అయితే జీవశాస్త్రంలో భాగంగా కళాశాలలో చెప్పిన రక్త వర్గ నమూనాల పాఠం ఓ విద్యార్థి జీవితాన్నే మార్చేసింది. ఢిల్లీకి చెందిన అన్య హెటిక్ అనే విద్యార్థి చదువుతోన్న కళాశాలలో ప్రాక్టికల్స్‌లో భాగంగా రక్త వర్గాల నమూనాలను కనుగొనే ప్రయోగాన్ని విద్యార్థులతో చేయించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు మరింత లోతుగా పాఠం అర్థం కావాలనే ఉద్దేశంతో ప్రతి విద్యార్థినీ వాళ్ల తల్లిదండ్రుల రక్తనమూనాలు సేకరించుకుని రమ్మన్నారు. అధ్యాపకులు చెప్పిన విధంగానే అన్య తన అమ్మానాన్నల రక్తనమూనాలను తీసుకుని కళాశాలకు వెళ్లింది. ఇందులో తల్లిరక్త వర్గం 'ఏ' అయితే తండ్రి రక్తం వర్గం 'ఓ' అని తేలింది. ఇప్పుడు అన్య రక్త వర్గం 'ఏ'అయినా ఉండాలి లేదా 'ఓ' ఉండాలి. అలా కాకుండా అన్య రక్త వర్గం 'ఏబీ' అని వచ్చింది. ఈ నమూనాలను తీసుకెళ్లి అధ్యాపకులకు చూపించగా ఎక్కడో ఏదో తప్పుజరిగి ఉంటుందని మళ్లీ తల్లిదండ్రుల రక్త నమూనాలను తీసుకురమ్మని సూచించారు. రెండోసారీ ఇదే ఫలితం తేలడంతో ఆమె తన తల్లికి విషయం చెప్పింది. తన తండ్రెవరో చెప్పమని నిలదీసింది. తన తండ్రి అన్య చిన్నతనంలోనే చనిపోయారని అప్పటినుంచి ఇప్పుడు తన తండ్రిగా చలామణి అవుతున్న ఆయనతో సహజీవనం చేస్తున్నట్లు ఆమె చెప్పడంతో నిర్ఘాంతపోవడం అన్య వంతైంది.

వన్ షాట్....త్రీ బర్డ్స్

(మొదటి పేజీ తరువాయి)

వక్రబుద్ధిగల అవినీతి ఉద్యోగులను వ్యూహాత్మకంగా ఏసీబీ వలపన్ని మరీ పట్టుకుంది. ముఖ్యంగా క్షేత్ర స్థాయిలో అవినీతికి అజ్యం పోస్తున్న గ్రామ రెవెన్యూ అధికారులు(వీఆర్వో), జీవీఎంసీ చైన్‌మెన్‌లను పట్టుకోవడం ద్వారా ఈ రెండు విభాగాల్లో అవినీతి ఉద్యోగుల గుండెల్లో దడ పుట్టించింది. ఇటీవల కాలంలో దూకుడు పెంచిన అవినీతి నిరోధకశాఖ అనేక మంది ఉన్నతాధికారులు, చిరుద్యోగుల అవినీతి వ్యవహారాన్ని బయటపెట్టిన విషయం విధితమే. ఇందులో భాగంగా తాజాగా శనివారం నగరంలో ఒకే సారి ముగ్గురు ఉద్యోగులపై తమ పంజా విసిరింది. నగరంలో ఒకే సారి 21 చోట్ల ఏసీబీ దాడులు నిర్వహించి, అక్రమ ఆస్తులను పెద్ద ఎత్తున బయటపెట్టింది.

ములగాడ గ్రామ పరిపాలనాధికారి (వీఆర్వో) సంజీవకుమార్, అర్బన్ వీఆర్వో వెంకటేశ్వరరావు, జీవీఎంసీ చైన్‌మెన్ నాగేశ్వరరావులపై దృష్టిసారించిన ఏసీబీ అధికారులు శనివారం ఉదయం నుండే దాడులు ప్రారంభించారు.ఏసీబీ డీఎస్పీ కింజరాపు రామకృష్ణ ప్రసాద్ నేతృత్వంలో సీఐలు,ఎస్‌ఐలు, ఇతర సిబ్బంది బృందాలుగా ఏర్పడి ఏక కాలంలో ఆ ముగ్గురు ఉద్యోగుల నివాసాలుతో పాటు, వారి బంధువుల ఇళ్లల్లో దాడులు చేసి అక్రమాస్తులను గుర్తిస్తున్నారు. ఈ సందర్భంగా బయటపడుతున్న ఆస్తులు ఏసీబీ అధికారులకు సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. తక్కువ వేతనాలతో పనిచేస్తున్న ఈ ఉద్యోగులు కోట్లాది రూపాయలు విలువచేసే స్థిర, చర ఆస్తులు కలిగి వుండడంతో పాటు, నగదు, బంగారం, వెండి, విలువైన గృహోపకరణాలు బయటపడడంతో వారు సైతం అవాక్కయ్యారు. నగరంలో పలు ఫ్లాట్లు, గ్రామీణప్రాంతాల్లో గృహాలు, భూములు, విలువైన ఖాళీ స్థలాలు ..ఇలా అనేక ఆస్తులు బయటపడుతున్నారు. ఏసీబీ తీగలాగుతూ వుంటే.. వారి డొంకంతా కదులుతునే వుంది... మరిన్ని ఆస్తులు గుర్తించేందుకు ఏసీబీ మరింత లోతుగా సోదాలు చేస్తోంది.

వెంకన్న ఆస్తులు లెక్కించతరమా..!
-కీలక పత్రాలు స్వాధీనం

గాజువాక: అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో వీఆర్వోగా పనిచేస్తున్న వెంకటేశ్వరరావు ఇంటిపై శనివారం ఏసీబీ అధికారులు దాడులు చేయగా ఆయన గారి అక్రమ ఆస్తులు మతిపోయేలా వున్నాయి.ఆదాయానికి మించి ఆస్తులు కలిగివున్నారన్న ఆరోపణపై గాజువాక శ్రామిక నగర్‌లోని ఆయన ఇంటిపై అధికారులు దాడులు నిర్వహించారు. ఏసీబీ ఇన్‌స్పెక్టర్లు రమేష్, మహేష్‌ల ఆధ్వర్యంలో సిబ్బంది ఇంట్లో సోదాలు చేశారు.ఈ సందర్భంగా కీలక డాక్యుమెంట్లు వారికి లభించాయి. బ్యాంక్ అకౌంట్లు, చెక్‌బుక్‌లు, భూమికి సంబంధించిన పలు డాక్యుమెంట్లతో పాటు కీలక పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకొన్నారు.ఈయనకు రెండు ఇళ్లు, తన కుమారుడు పేరిట రూ.30 లక్షలు బ్యాంకు ఖాతా. కాపులుప్పాడలో 5 ఎకరాలు భూమి వున్నట్లు తేలింది. గ్రామ పరిపాలనాధికారిగా వెంకటేశ్వరరావు 2008లో విధుల్లో చేరారు. అప్పటినుంచి దశాబ్దకాలంగా అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో వీఆర్వోగా పనిచేస్తున్నారు. అయితే మధ్యలో మూడు నెలలు పాటు పరవాడ తహశీల్దార్ కార్యాలయానికి బదిలీపై వచ్చినా తిరిగి అర్బన్ తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లారు. దశాబ్దకాలంలోనే వీఆర్వోగా ఆదాయానికి మించిన ఆస్తులు పెద్ద ఎత్తున కూడగట్టారన్న అభియోగం మేరకు ఏసీబీ రంగంలోకి దిగింది. ఈమేరకు వెంకటేశ్వరరావును అరెస్టు చేసి, కేసు నమోదు చేసి సోదాలు కొనసాగిస్తున్నారు.

ములగాడ వీఆర్వో "మహా"ముదురు

అవినీతి నిరోధకశాఖ దాడుల్లో ములగాడ గ్రామ పరిపాలనాధికారి సంజీవకుమార్ రెడ్ హ్యాండ్‌గా పట్టుబడ్డారు. శనివారం ఉదయం సీతమ్మధారలోని ఎన్ఆర్ ఆసుపత్రి సమీపంలో వున్న ఆయన నివాసంలో దాడులు చేసిన ఏసీబీ పెద్ద ఎత్తున ఆస్తులు వున్నట్లు గుర్తించింది.ఈయనకు సిమెంట్, ఇటుకల పరిశ్రమలు, నాలుగు ఇళ్లు కలిగివున్నట్లు ఏసీబీ గుర్తించారు. లక్షలాది రూపాయలు బ్యాంకు ఖాతాలున్నట్లు బయటపడింది. ఆయన నివాసంతో పాటు, పనిచేస్తున్న కార్యాలయం, ఆయన బంధువుల ఇళ్లలో దాడులు చేస్తోంది. చాలా కాలంగా సంజీవకుమార్‌పై అవినీతి ఆరోపణలున్నాయి. ప్రతి చిన్న పనికి లంచం ఇస్తే తప్పా, కాగితం కదలనీయరన్న విమర్శలున్నాయి.ఈ వ్యవహారానికి చాలా మంది ప్రజలు సైతం విసిగిపోయారు. ఫలితంగా ఏసీబీ దాడుల్లో సంజీవకుమార్ పట్టుబడడంతో ఆయన బాధితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

చైన్ తెగింది

మహావిశాఖనగరపాలక సంస్థలోని పట్టణ ప్రణాళికావిభాగం చైన్‌మెన్‌గా పనిచేస్తున్న నాగేశ్వరరావుకు పాపం పండింది. ఆ విభాగంలో చేసేది చిరు ఉద్యోగమే అయినా క్షేత్ర స్థాయిలో అత్యంత కీలకమైన బాధ్యతలు నిర్వర్తించాల్సి వుంది.వివిధ ప్రాంతాల్లో భవన నిర్మాణాలు జరగాలంటే రాయిపడిన, ఇసుక రాలిన ఖచ్చితంగా చైన్‌మెన్ దృష్టికి రావల్సిందే. అయితే నగరంలో జరుగుతున్న పలు అక్రమకట్టడాలు చైన్‌మెన్‌ల పుణ్యంగానే జరుగుతున్నాయన్నది అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో చైన్‌మెన్‌గా ఎంతో చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాల్సిన నాగేశ్వరరావు అక్రమ సంపాదనపై దృష్టి మళ్లించి అడ్డుగోలుగా,నిబంధనలకు విరుద్ధంగా భవనాల నిర్మాణానికి సహకరిస్తూ లక్షలాది రూపాయలు లంచాలు తీసుకుంటున్నట్లు ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం నగరంలోని కృష్ణాకాలేజ్ సమీపంలో ఆయన నివాసంలో ఏసీబీ అధికారులు దాడులు చేసి ఆయన భాగోతం బట్టబయలు చేశారు. కోట్లాది రూపాయలు ఆస్తులు, విలువైన వస్తువులు కలిగివున్నట్లు ఏసీబీ గుర్తించారు. ఈయన బ్యాంకు ఖాతాలో 50 లక్షల రూపాయలు, మూడు ఫ్లాట్లు వున్నట్లు గుర్తించారు. టౌన్‌ప్లానింగ్ విభాగంలో అయనకు వున్న పరిచయాలు, ఈయన తీసుకున్న లంచాల్లో ఆ విభాగం అధికారులకు కూడా ఏమైనా వాటాలున్నాయా ? అన్న కోణంలో ఏసీబీ పరిశీలిస్తోంది. పట్టుబడిన నాగేశ్వరరావుకు ఇంకా ఎక్కడెక్కడ ఆస్తులున్నాయన్నది ఏసీబీ ఆరా తీస్తోంది. ఏసీబీ డీఎస్పీ కె. రామకృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించారు.

దారి మళ్లించి దెబ్బతీసిన ఏసీబీ

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు తమ స్టయిల్ మార్చారు. కింది స్థాయి ఉద్యోగుల కంటే పెద్ద ఉద్యోగులపై దృష్టి మళ్లించింది. ఈ నేపథ్యంలో అటు పోలీస్ విభాగంలోని ఎస్‌ఐ స్థాయి పైన గల అధికారులపై దృష్టి మళ్లించింది. ఈ నేపథ్యంలో గతంలో విశాఖ నగరంతో పాటు, జిల్లాలో పలువురు ఎస్‌ఐలు, సీఐలపై వరుస దాడులు నిర్వహించడం , వారి అక్రమాలు బయట పెట్టిన విషయం విధితమే. అదే సందర్భంగా జీవీఎంసీపై కూడా దృష్టి మళ్లించింది. జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ విభాగంలో ఏళ్ల తరబడి పాతుకుపోయి కోట్లకు పడగెత్తి, పదోన్నతిపై వేరే ప్రాంతానికి వెళ్లిన టౌన్‌ప్లానింగ్ అధికారి రెహమాన్‌ను పట్టుకోవడం ద్వారా తమ సత్తా చాటిచెప్పింది.పలువురు తహశీల్దార్‌లు కూడా ఏసీబీ వలలో చిక్కుకున్నారు.పోలీస్, జీవీఎంసీ, రెవెన్యూ, డీఎంఅండ్‌హెచ్, వాణిజ్యపన్నులశాఖ వంటి పలు కీలకమైన విభాగాల్లో ఉన్నతాధికారులనే టార్గెట్ చేసిన విషయం తెలిసిందే. దీంతో "పెద్ద చేపలా తమకేమీ' చుట్టాలు కాదన్న సంకేతాలు ఇచ్చారు. అయితే మరో వైపు చిరు ఉద్యోగులు ఊపిరి పీల్చుకున్నారు. ఇక తమ వైపు ఏసీబీ దృష్టిసారించదని, కేవలం అధికారులనే వారు టార్గెట్ చేస్తున్నారంటూ తెగ సంబరపడిపోయారు. ఇక మళ్లీ తమ పనికి అడ్డంకి వుండదని యధేచ్ఛగా తమ అక్రమాలను కొనసాగిస్తునే వున్నారు. .. అయితే ఏసీబీ తమ దృష్టిని మళ్లించి కింది స్థాయిలో కూడా అవినీతి ఉద్యోగులను టార్గెట్ చేసింది. ఫలితంగానే " వన్ షార్ట్... త్రీ బర్డ్స్" గా ఒకే సారి ముగ్గురు ఉద్యోగులు రెడ్ హేండ్‌గా దొరికిపోయారు.

సిరియాలో ఆగని నరమేధం..

(మొదటి పేజీ తరువాయి)

సముదాయాలపై శుక్ర, శనివారాల్లో బాంబుల వర్షం కురిపించింది. తాజా దాడుల్లో 25 మందికిపైగా పౌరులు చనిపోయారు. ప్రస్తుతం తూర్పు గౌటాలో సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్న పలు ఏజెన్సీలు ఈ విషయాన్ని వెల్లడించాయి. ఫిబ్రవరి చివరివారంలో ఐక్యరాజ్యసమితి భద్రతామండలి.. 'తూర్పుగౌటాపై దాడులను తక్షణమే నిలిపేయాలి' అని ఏకగ్రీవ తీర్మానం చేసింది. నెల రోజుల కాల్పులు జరపరాదంటూ సిరియా-రష్యాలను ఆదేశించింది. ఆ నిర్ణయం తర్వాత పలు స్వచ్ఛంద సంస్థలు రంగంలోకి దిగాయి. మూడు నెలలుగా సరైన ఆహారం, వైద్యసేవలు లేక అలమటిస్తోన్న గౌటా వాసులను ఆదుకునే ప్రయత్నం చేశాయి. ఇంతలోనే కాల్పుల విరమణ ఒప్పందానికి విరుద్ధంగా అసద్ సైన్యాలు మళ్లీ జనావాసాలపై దాడులకు తెగబడ్డాయి. రాజధాని డమాస్కస్‌కు తూర్పుభాగంలో ఉండే గౌటా నగరంపై గడిచిన మూడు నెలలు భీకర దాడులు జరిగాయి. ఫిబ్రవరి 19 తర్వాత సిరియా సైన్యం-రష్యన్ వైమానిక దళాలు సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో 200 మంది చిన్నారులు, 150 మంది మహిళలు సహా మొత్తం 700 మంది వరకు చనిపోయారు. మరో 1500 మంది తీవ్రంగా గాయపడ్డారు. బాంబు దాడుల్లో 25 కుపైగా ఆసుపత్రి భవనాలు కుప్పకూలడంతో వైద్యం చేయించుకునే దిక్కులేక జనం అల్లాడిపోయారు. సిరియన్ బాలల ఆర్తనాదాలకు చలించిన మిగతా ప్రపంచం 'సేవ్ సిరియా' అంటూ గట్టిగా నినదించింది. ఈ నేపథ్యంలోనే సిరియా సంక్షోభంపై ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకోవడం తెలిసిందే.

ఎలకలు రైలు ప్రయాణం

(మొదటి పేజీ తరువాయి)

లేకుండానే రైలు ప్రయాణంతో పాటు, సుదీర్ఘ ప్రయాణం చేసే ప్రయాణీకులు తమ వెంట తీసుకువచ్చే పలు పిండివంటలు, పలు రకాల ఆహార పదార్థాలు, వారితో పాటు తెచ్చుకున్న లగేజీలను సైతం తమ పదునైన పంటితో టపాల్ మని కొరికిపారేస్తున్నాయి.ఒక్కోసారి తమకు కోపం వస్తే ప్రయాణీకులపై కూడా దాడి చేసి తమ సత్తా చాటిచెబుతున్నాయి. వీరి బాధ పడలేక ప్రయాణీకులు రైల్వే అధికారులకు ఫిర్యాదులు చేయడం, రంగంలోకి దిగిన రైల్వే యంత్రాంగం కోట్లాది రూపాయలు నిధులు తగలేసి ఎలకలను రొప్పేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నప్పటికీ వారి పప్పులు పందికొక్కులకు ధీటుగా తయారైన ఎలకలను రొప్పలేకపోతున్నాయి.

ఎలకలు, పందికొక్కుల వల్ల ఇళ్ళలో జరిగే నష్టం ఇంతా అంతా కాదు. ఎలకలు పాడుచెయ్యని వస్తువులు అంటూ దాదాపు ఏవీ ఉండవు. పళ్ళతో కొరకగలిగిన ప్రతి వస్తువునూ కొరికేయడం వాటి హాబీ. వీటి బెడద పడలేక పాపం ప్రజలు వీటి నియంత్రణకు అనేక ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఖాతరు చేయకుండా వాటి నచ్చినంతసేపు తిరిగి తిరిగి..దొరికినవాటిని కొరికి కొరికి వాటి సరదాను తీర్చుకుంటున్నాయి. అయితే ఈ సమస్య కేవలం ఇళ్ళకే పరిమితం కాదు. హోటళ్ళు, టిఫిన్ సెంటర్లు, దుకాణాలు, కార్యాలయాలు ఒకటని కాదు యధేచ్ఛగా తమకు నచ్చినంత సేపు నచ్చిన చోట సంచరిస్తుంటాయి. ఇళ్ళల్లోనైతే నిత్యావసర సరుకులు,ఇతరత్ర సామగ్రికి చిల్లుపెడితే.. కాస్త ఖర్చుతోనే సర్దుకుపోవచ్చు కాని.... వివిధ ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో ఎలకల వల్ల కలిగే నష్టం పూడ్చలేనిదని వేరేగా చెప్పనవసరం లేదు. కాగితాలు, ఫైల్స్ వంటి వాటిని ఎలకల నుంచి కాపాడుకోడానికి సిబ్బంది, ఉన్నతాధికారుల వరకు తల ప్రాణం తోకకొస్తుంది.వారు పడే పాట్లు ఇన్నీ అన్నీ కావు. ఎన్ని చర్యలు తీసుకుంటున్నా, ఎలకల ద్వారా జరిగే నష్టాన్ని నివారించడం అసాధ్యమవుతోంది.

ఇదిలావుండగా ఇప్పుడు ఎలకలు తమ స్టయిల్ మార్చాయి. ఒకే వీధి, ప్రాంతంలో వుండే కంటే జాతీయంగా తమకు గుర్తింపు రావాలని తాపత్రయం పడుతున్నాయి. వివిధ రాష్ట్రాలను కలియతిరిగేసి ఎంజోయ్ చేసే విధంగా, తమ స్వేచ్ఛగా, ఆహారానికి భంగం వాటిల్లకుండా ఇప్పుడు రైలు ప్రయాణంపై మోజుపడుతున్నాయి. ఇందు కోసం ముందుగా రైల్వే కార్యాలయాల్లో తమ సత్తా చాటి అక్కడి నుంచి తమదైన శైలిలో నచ్చిన రైలు, నచ్చిన బోగీ ఎక్కేసి అక్కడ తమ సత్తా చాటుకుంటున్నాయి. ఇళ్లు, కార్యాలయాల్లో నానా ఇబ్బందులు పెట్టిన మూషికాలు కనీసం రైళ్లలో కూడా ప్రయాణీకులకు, రైల్వే సిబ్బందికి కంట కునుకుతీయనీయడం లేదు. ఒకచోట స్థిరంగా ఉండే కార్యాలయాల్లోనే కాక, రైల్వేస్టేషన్ లోను, నిత్యం తిరుగుతూ ఉండే రైలు బండ్లలో కూడా ఎలకలు తిష్ట వేసి అటు ప్రయాణికులకు, ఇటు సిబ్బందికి తలనొప్పిగా మారుతున్నాయి. విశాఖ రైల్వే స్టేషన్‌లో ఎలకల వల్ల ప్రతి ఏటా రూ. కోట్లలో నష్టం వస్తోందంటే ఆశ్చర్యం కలుగుతుంది.

తినుబండారాలే కారణం:

తినుబండారాలు ఎక్కడ పడితే అక్కడ లభించడంతో ఎలకలు రైళ్ళను ఆశ్రయిస్తూ అక్కడే తిష్టవేస్తున్నట్లు తెలుస్తోంది. రైలు కంపార్ట్‌మెంట్లు, టాయిలెట్లు, మిగిలిన ఖాళీ స్థలాల్లోను ఎలకలు స్థావరాలు ఏర్పరుచుకుంటూ యథేచ్ఛగా సంచరిస్తున్నాయి. ఎలకల వల్ల రైళ్ళలో చాలా సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి, ప్రయాణికుల బ్యాగులు, ఇతర సామాన్లను కొరికి పాడుచేస్తూ, దొరికిన ఆహార పదార్థాలను తినేస్తున్నాయి. హ్యాండ్ బ్యాగులను, విలువైన వస్తువులను కొరికి పాడుచేస్తున్నట్టు ఇటీవల ఫిర్యాదులు కూడా అధికమౌతున్నాయి.అంతేకాకుండా వీటి వలన ప్రయాణికులు భయభ్రాంతులకు గురౌతున్నారు. రైల్వే సిబ్బందికి కూడా వీటివల్ల చాలా సమస్యలు కలుగుతున్నాయి. కంపార్ట్‌మెటులోని ముఖ్యమైన వైర్లు, పరికరాలు వంటి వాటిని ఎలుకలు పాడుచేయడంతో ఎప్పటికప్పుడు వీటిని మార్చుకోవలసి వస్తోంది. మార్చిన కొద్ది రోజుల్లోనే మళ్ళీ పాడు చేస్తున్నాయని రైల్వే సిబ్బంది వాపోతున్నారు. ఒక్కోసారి సిగ్నలింగ్, సమాచార వ్యవస్థకు సంబంధించిన వైర్లను, పరికరాలను పాడుచేయడం వల్ల మరింత ప్రమాదకర పరిస్థితులు ఎదురౌతున్నాయని చెబుతున్నారు.

రూ.కోట్లల్లో ఖర్చు:

ఎలకల వల్లకలిగే నష్టాలను దృష్టిలో ఉంచుకొని, రైల్వే వారు ఎన్నో రకాల చర్యలను చేపడుతున్నా ఫలితం అంతంత మాత్రంగానే ఉంటోంది. ఎలకల మందును తినుబండారాల్లో కలిపి, అవి సంచరించే చోట పెట్టడం ద్వారా వాటిని చంపే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఎలకలు వందల సంఖ్యలో ఉండడంతో ఫలితం ఆశించిన స్థాయిలో ఉండడంలేదు. ఎలక్ట్రిక్ వైర్లు, స్విచ్‌బోర్డులు, మొదలైన వాటివద్ద ఖాళీలు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. అయినా ఏదో ఒక చోటు నుంచి ఎలకలు వాటిలోకి ప్రవేశిస్తున్నాయి.

రైల్వేట్రాక్ పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నామని, అయినా ప్రయాణికులు పడేస్తున్న ఆహార పదార్థాల కారణంగా మళ్ళీ ఎలకలు వస్తున్నాయని అధి కారులు చెబుతున్నారు. ప్రయాణికులు కూడా పరిశుభ్రత విషయంలో సహకరిస్తే ఎలకల నివారణకు తోడ్పడుతుందంటున్నారు. సాధారణ బోగీల కంటే ఏసీ బోగీల్లో ఎలకల సంచారం ఎక్కువగా ఉంటోందని వారు చెబుతున్నారు. దీంతో ఎలకల నివారణ రైల్వేకి పెద్ద సవాలుగా మారింది. ఎలకల నివారణ కోసం ఒక్క విశాఖ రైల్వే స్టేషన్‌లోనే నెలకు సుమారు 60 వేలు ఖర్చు చేస్తున్నారంటే దేశం మొత్తంమీద ఎన్ని కోట్లు ఖర్చవుతోందో తెలుస్తోంది. కాని కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నా ఫలితం ఉండడం లేకపోవడం సర్వత్రా ఆందోళన రేకెత్తిస్తోంది.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన "దోమల దండోరా" మాదిరిగా కేంద్ర ప్రభుత్వం కూడా ప్రతిష్టాత్మకంగా " ఎలకల దండోరా " వంటి కార్యక్రమం చేపట్టాలేమో మరి..!

సమాజంలో మహిళల పాత్ర కీలకం

5 నుంచి కీళ్ల నొప్పులపై క్యూవన్ అవగాహన కార్యక్రమాలు
పోస్టర్ ఆవిష్కరణలో జాయింట్ కలెక్టర్ సృజన



డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: నేటి మహిళలు భారత సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని జాయింట్ కలెక్టర్ సృజనా అన్నారు. అరిలోవ క్యూ వన్ ఆసుపత్రిలో శనివారం మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె ముఖ్యఅతిథిగా హాజరై గోడపత్రికను ఆవిష్కరించారు. మోకాళ్ళనొప్పులపై అవగాహన చేసే కార్యక్రమ దిశగా ఈ నెల 5వ తేదీ నుండి 10 వరకు చేపడుతున్న క్యూ వన్ ఆసుపత్రి చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని ఆమె అన్నారు. మహిళలు శారీరక దుగ్ధతలు అవరోధంగా మారుతున్నాయన్నారు. వాటిలో ముఖ్యంగా కీళ్ళనొప్పులు అభివృద్ధి పదంలో అడ్డుగా నిలుస్తున్నాయన్నారు. రుమోటోలాజికల్‌తోనూ సహజంగా స్త్రీలలో వయస్సు ద్వారా వచ్చు మోకాళ్ళ అరుగుదల మగవారికంటే ఆడవారికే అధికంగా వుంటుందని అన్నారు. ఇప్పటికూనా దీనిపై అవగాహన కలిగించి వాటిని దరిచేరకుండా వుండాటానికి చర్యలు చేపట్టాలన్నారు. డాక్టర్ టి.రమణ మూర్తి మాట్లాడుతూ రెండు ఎముకలు కలిసిన ప్రదేశాన్ని కీళ్ళగా పరిగణిస్తామన్నారు. ఆ ఎముకుల చివరి భాగంలో తెల్లని మృదులాస్థి వలన నొప్పి లేకుండా నడవడం జరుగుతందన్నారు. కొన్ని కీళ్ళ నొప్పులకు ఆర్థోస్కోపిక్ ద్వారా కొంద వ్యాధి తీవ్రత తగ్గుతుందని కానీ పూర్తిగా అరిగిన కీళ్ళకు శస్త్ర చికిత్స ద్వారానే ఉపశమనం లభిస్తుందన్నారు. క్యాంప్‌లు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో

వన్య ప్రాణుల మనుగడకు అడవులు రక్షణ అవసరం



• ఔషదాలు తయారీలో కూడా అడవి మొక్కలు
• క్యూరేటర్ విజయకుమార్

అరిలోవ న్యూస్ లీడర్ :

మానవ మనుగడకు వన్యప్రాణులతో పాటు అడవుల్ని రక్షించవలసిన అవసరం ఎంతైన వుందని క్యూరేటర్ విజయకుమార్ అన్నారు. ఔషదాలు తయారి పరిశోధనలకు అడవి మొక్కలు ఎంతగానొ దోహదపడుతున్నాయన్నారు. ప్రపంచవన్య ప్రాణుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పార్క్‌లో పర్యావరణ మార్గదర్శి వైశాఖి, విశాఖ లవర్స్, అథారిటీస్ వన్యప్రాణుల ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. భూగోళంపై రోజు వందలు ఎకరాలు అటవీ స్థలాలు నివాస స్థలాలుగా మారి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు వన్యప్రాణుల సంరక్షణపై చిత్రాన్ని ప్రదర్శించి పలు సూచనలు చేశారు. అనంతరం ప్రదర్శనలో వుంచిన పక్షులు జంతువులకు సంబంధించిన నమూనాలను విద్యార్థులు తిలకించారు. అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిదులు పాల్గొన్నారు.

ఎనీ టైమ్ "నో" మనీ

ఖాతాదారులకు తప్పని పాట్లు
పలు ఏటీఎం సెంటర్లు ఖాళీ
మరికొన్ని చోట్ల భారీ క్యూలైన్లు


జగదాంబ వద్ద


స్వర్ణభారతి వద్ద పెట్రోల్ బంక్‌లో

విశాఖపట్నం, న్యూస్‌లీడర్:

తమ ఖాతాల్లో ఎప్పుడు కావాలంటే అప్పుడు డబ్బులు తీసుకోవచ్చు అంటూ ఆటోమేటిక్ టెల్లర్ మెషిన్ (ఏ.టి.ఎం)లు ప్రవేశపెట్టిన బ్యాంకర్లు, ఇప్పుడు ఎనీ టైం "నో" మనీ అంటూ ఖాతాదారులకు మొండిచేయి చూపిస్తున్నారు. ఏదో అత్యవసరం వచ్చి ఏటీఎం పట్టుకొని వెళ్లిన వారికి అక్కడ గంటలు తరబడి నిరీక్షించినా మెషన్‌లు కరెన్సీ ఇచ్చేందుకు ససేమిరా అంటున్నాయి.అందులో కరెన్సీ నిల్వలు లేకపోవడం మూలంగా పాపం ఏటీఎం మెషన్‌లు కూడా వినియోగదారులకు ఏ సహాయం చేయలేకపోతున్నాయి. బ్యాంకులు ఇచ్చిన భరోశాను ఆసరాగా చేసుకొని నేడు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా బ్యాంకు ఏటీఎంలను ప్రతి రోజు ఉపయోగించుకుంటున్నారు. తమ నిత్యావసర వస్తువుల కొనుగోలుకు సైతం ప్రతి రోజు ఏటీఎంలో డబ్బులు తీసి వెళ్లే అలవాటు పడ్డ జనం పాపం వారి సొమ్మంతా బ్యాంకుల్లో నిల్వవున్నప్పటికీ అందులో తమ అవసరాలు కోసం కొద్ది మొత్తం సొమ్ములు డ్రా చేసుకునేందుకు కూడా వీలు లేకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. ముఖ్యంగా ఏటీఎంలలో తొలి నుండి సమస్యలు తప్పడం లేదు. పలు సార్లు సాంకేతిక లోపాలు, మరి కొన్ని సార్లు వేరే కారణాలు చూపుతూ ఏటీఎంలలో నగదు నిల్వలు సరిపడ నంతగా వుంచడం లేదని అందరికీ తెలిసిందే. పెద్దనోట్లు రద్దు తరువాత పరిస్థితి మరీ దారుణంగా మారింది. దీంతో వినియోగదా రుల కు ఇబ్బందులు తప్పడం లేదు.ఒక పక్క ప్రభుత్వం నగదు రహిత చెల్లింపులు అంటూ ప్రచారం చేయడంతో చాలా మంది డబ్బులన్నీ బ్యాంకుల్లోనే వుంచుకొని తమ కార్యకలాపాలు చేస్తున్నారు. అయితే చేతిలో సొమ్ములు లేకుండా అడుగు ముందుకు వేయలేని స్థితిలో ఏటీఎంలో చేతులు పెడితే ఒక్క పైసా కూడా రాకపోవడంతో వారు అవాక్కవుతున్నారు. మరో వైపు వృద్ధులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. వారు తమ మందులు, ఇతరత్ర ఖర్చులు కోసం బ్యాంకులు, ఏటీంల నుంచి డబ్బులు తెచ్చుకునేందుకు వెళ్లినా ఫలితం లేకపోవడంతో వారు ఉసూరుమంటూ ఒట్టి చేతులతోనే పాపం ఇంటికి రావల్సి వస్తోంది. ఏటీఎం, బ్యాంకుల్లో ఇరుక్కుపోయిన నగదు అవసరానికి ఉపయోగం లేకుండా పోతోందంటూ వినియోగదారులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బ్యాంకు ఏటీఎం, బ్యాంకుల్లో నగదు నిల్వలు పెంచాలని, ఖాతాదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వారు కోరుతున్నారు.


లీలామహల్ వద్ద



దండు బజార్


గురుద్వార్ రోడ్డులో



సీతంపేట జంక్షన్ వద్ద



లీలామహల్ జంక్షన్ వద్ద

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం
ఆదివారం 4-3-2018

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తేజ్ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టి పదేళ్లు దాటిపోతోంది. ఇంతటి సుదీర్ఘమైన కెరీర్ లో చరణ్ ఖాతాలో సూపర్ హిట్లు ఉన్నాయి. డిజాస్టర్లు కూడా ఉన్నాయి. ఓవైపు అభిమానులను మెప్పిస్తూనే.. మరోవైపు నటుడిగా తనను తాను ప్రూవ్ చేసుకునే పాత్రలతో సక్సెస్ ఫుల్ గా ముందుకెళుతున్నాడు. ఇంత సాధించినా ఇంకా కొన్ని విషయాల్లో సొంత

చరణ్‌కు సొంత నిర్ణయాలు కష్టమే

నిర్ణయాలు తీసుకోలేక పోతున్నాడనే రిమార్క్ నుంచి చరణ్ బయటపడలేక పోతున్నాడు. దర్శక ధీరుడు రాజమౌళి బాహుబలి లాంటి బ్లాక్ బస్టర్ తరవాత ఎన్టీఆర్ - చరణ్ ల కాంబినేషన్ లో ఓ భారీ మల్టీస్టారర్ కు రెడీ అయ్యాడు. ఈ జనరేషన్ లో ఓ రకంగా ఇదే అతి పెద్ద మల్టీ స్టారర్ మూవీ. జక్కన్న ఈ రోల్ ఆఫర్ చెయ్యగానే చరణ్ వెంటనే ఎస్ అని చెప్పలేకపోయాడట. ఈ రోల్ చెయ్యాలా.. వద్దా అన్న డౌట్ లో పడి తండ్రి చిరంజీవి సలహా కోసం వెళ్లాడు. రాజమౌళి తీసే మల్టీ స్టారర్ మూవీ కెరీర్ లో ఓ మైలురాయిగా నిలిచిపోవడమే కాదు.. ఓ కొత్త ట్రెండ్ కు తెరతీస్తుందని చిరు ఫీలయ్యాడని తెలిసింది.




బీచ్ రోడ్‌లోని కాళీమాత ఆలయం వద్ద శనివారం ఉదయం "జాయిన్ వాక్ -ఏ- థాన్" కార్యక్రమం ఉత్సాహంగా, ఉల్లాసంగా సాగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ నటి అభినయ హాజరై అందరికీ ఉత్సాహాపరిచారు. పినాకిల్ హాస్పటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నగరానికి చెందిన వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, విద్యార్థిని, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. - విశాఖపట్నం, న్యూస్‌లీడర్

శ్రీదేవి మళ్లీపుట్టడమేమంటండీ ?



యావత్ భారత దేశం అందాల తారగా కొలిచే శ్రీదేవి మనకి ఇక లేరు. ఫామిలీ ఫంక్షన్ కోసం దుబాయ్ వెళ్లిన ఈమె తరలి రాని లోకాలకు వెళ్ళిపోయింది. ఫిబ్రవరి 24 ఆమె తుది శ్వాస విడిచిన రోజు. మీడియా ఎన్ని రకాల కథలు అల్లినా ఆమె చావు అకస్మాత్తుగా జరిగిందే తప్ప ఎవరి హస్తం లేదని తేల్చి చెప్పేసింది. దానిని బేస్ చేసుకుని సోషల్ మీడియాలో ఇప్పుడు ఒక వీడియో హల్ చల్ చేస్తోంది. అందులో ఒక చిన్నపాప అచ్చు గుద్దినట్టు శ్రీదేవి లాగానే ఉంది. ఇంక కొందరు ఇదే ఛాన్స్ అన్నట్టు చాలా కథలు సృష్టించేస్తున్నారు. శ్రీదేవి మళ్ళీ పుట్టిందని ఈ పాప శ్రీదేవి కి మరో జన్మ అంటూ పుకార్లు మొదలుపెట్టారు. శ్రీదేవి మరణం తర్వాత మళ్ళీ కనిపించిన ఆ వీడియో ఇప్పుడు అనేకానేక రూమర్లు రావడానికి తావిచ్చింది. అయినా ఎప్పుడో వచ్చిన వీడియోని పట్టుకుని మొన్న జరిగిన శ్రీదేవి మృతితో లింక్ చేసేసి కథలు అల్లేయడం ఏంటి బాస్. కాకపోతే ఇక్కడ మరో జన్మ ఉండదా అంటూ దైవ చింతన కలవారు.. అబ్బే అదంతా ట్రాష్ అంటూ నాస్తికులు డిస్కషన్లు చేయడం కూడా మనం చూస్తున్నాం.

మహేష్ మూవీకి మోహనుడి కన్ను



భారీ సినిమాల నిర్మాతలు దిల్ రాజు అశ్వినిదత్ సంయుక్తంగా నిర్మించబోతున్న మహేష్ బాబు 25వ సినిమాకు రంగం సిద్ధమవుతోంది. వంశీ పైడిపల్లి దర్శకత్వం వహించబోతున్న ఈ సినిమా క్వాలిటీ విషయంలో రాజీ అనే ప్రశ్నే రాకుండా అన్ని రకాలుగా టీంను సెట్ చేసుకుంటున్నారు. ఒక్కొక్క టెక్నీషియన్‌ను సెట్ చేసుకుంటూ వెళ్తున్న దర్శకుడు వంశీ దీనికి కెమెరామెన్‌గా కెయు మోహనన్‌ని తీసుకు రావడం ప్రాజెక్ట్ వేల్యూని అమాంతం పెంచే సింది. ఇప్పటి దాకా తెలుగు సినిమాలకు పనిచేయని మోహనన్ ను టాలీవుడ్‌కు మహేష్ సినిమా ద్వారా పరిచయం చేయబోతున్నారు. షారుఖ్ ఖాన్ మొదలుకొని ఎందరికో ఫేవరేట్ టాప్ మోస్ట్ ని నీ వ మా టో గ్రా ఫ ర్. మాగ్నిఫిశియంట్ రన్ లాంటి పాపులర్ టీవీ సిరీస్ కు ఈయనే కెమెరా పనితనం అందించారు. ఇప్పుడు మహేష్ మూవీ మోహనన్‌కు సెట్ చేయటం ద్వారా ప్రాజెక్ట్‌కు ఇంకాస్త వెయిట్ వచ్చేసింది. ప్రస్తుతం భరత్ అనే నేను షూటింగ్ కీలక దశలో ఉన్న మహేష్ అది అవ్వగానే ఇందులో పాల్గొంటాడు. పూజా హెగ్డే మహేష్ కు జోడిగా కడుతున్న ఈ మూవీలో అల్లరి నరేష్ ఒక కీలక పాత్రలో కనిపిస్తాడని సమాచారం. మ్యూజిక్ డైరెక్టర్ గా దేవి శ్రీ ప్రసాద్ నే వర్క్ చేయబోతున్నాడు.

రెడియోసిటీ 91.1 ఎఫ్‌ఎంలో

సినీనటి అభినయ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, శంభో శివ శంభో, దమరుకం వంటి చిత్రాల్లో నటించి ప్రేక్షకుల మన్ననలు పొందిన క్యారక్టర్ ఆర్టిస్ట్ అభినయ శనివారం రేడియోసిటీ 91.1 ఎఫ్ఎంలో సందడి చేశారు. పుట్టుకతోనే తనకి మాట రాకపోయినా చెవులు వినిపించకపోయిన తన తల్లి సాయంతో సోదరుల ప్రోత్సాహంతో సినిమా రంగంలో రాణిస్తున్నదని అభినయ తల్లి హేమలత శ్రోతలకు తెలియజేశారు. తెలుగు, కన్నడ, మలయాళం, తమిళ చిత్రాల్లో చేసిన ఆమె చాల నిగర్వి అని, భవిష్యత్తులో అభినయ మరింత ఎత్తుకు ఎదగాలని తల్లిగా తాను ఆశిస్తున్నట్లు తెలియజేశారు. అభినయ కూడా కొన్ని ప్రశ్నలకి తన సైగలతో ముద్దు ముద్దు మాటలతో సమాధానాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జే బాల, ఆర్‌జే షర్మిల, నరేన్ పాల్గొన్నారు.

అలా నటించడానికి రీజన్ అదే !



మలయాళంలో 'ప్రేమమ్' సినిమాతో తన కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ సాయిపల్లవి. కాలేజీ లెక్చ రర్‌గా ఆమె పోషించిన పాత్రతో దేశ వ్యాప్తంగా అభి మానులను తన సొంతం చేసుకుంది. మలయాళ కుట్టి అయిన ప్పటికీ.. ఫిదా సినిమాలో అచ్చు తెలంగాణ అమ్మాయిలా నటించి ఇటు తెలుగు వారి మనసుకు దగ్గరైపోయింది. ప్రస్తుతం కణం సినిమాతో మరోసారి తెలుగు ప్రజలను అలరించబోతుంది. అయితే ఆమె నటించిన తొలి సినిమా దగ్గరి నుంచి సాయిపల్లవి మేకప్ వేసుకోకుండా నటించడం మనం చూస్తూ ఉన్నాం. ఆమె మేకప్‌కు ప్రాధాన్యత ఇ?వ్వదని ఇట్టే తెలిసిపోతుంది. తాను మేకప్ వేసుకోకుండా నటించడానికి గల కారణాన్ని సాయిపల్లవి టైమ్స్ ఆఫ్ ఇండియాకు రివీల్ చేసింది. ముఖంపై మొటిమలు చూసి భయపడిన టీనేజర్లలో తానూ ఉన్నానని, కొన్నిసార్లు నా ముఖాన్ని చున్నీతో దాచుకునే దాన్ని అని తెలిపింది. అయితే 'ప్రేమమ్' షూటింగ్ సమయంలో తన ఆలోచనలో మార్పు వచ్చిందని, ప్రేమమ్ డైరెక్టర్ ఆల్ఫోన్స్ పుతరెన్, తనను కాస్మొటిక్స్ వాడకుండా సహజంగా నటించడానికి ప్రోత్సహించారని ఆమె చెప్పింది. ఇలా డైరెక్టర్లందరూ తనలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి, మేకప్ వాడకుండా నటించడానికి ప్రోత్సహించారని పేర్కొంది. తనలాంటి అమ్మాయిలందరికీ ఆత్మస్థైరాన్ని నింపడానికి ఇది ఒక ప్రయత్నమని సాయిపల్లవి తెలిపింది. భవిష్యత్తులో కూడా మేకప్ లేకుండా నటించడానికే ఇష్టపడతానని చెప్పింది.

ఆరోగ్యభాగ్యం క్రీడలతో సాధ్యం

స్వాతి ప్రమోటర్స్ మేడపాటి కృష్ణారెడ్డి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్:

క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటూ ఆరోగ్యాన్ని అందిస్తాయని స్వాతీ ప్రమోటర్స్ ఛైర్మన్ మేడపాటి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. స్వాతి ప్రమోటర్స్ సంస్థ సౌజన్యంతో ఎంవీపీ కాలనీలోని ఆళ్వార్‌దాస్ మైదానంలో వైజాగ్ ఫిజియో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా స్వాతి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఫిజియో థెరపిస్టులుగా అందరికీ ఆరోగ్యం పంచే వైద్యులు స్వయంగా క్రీడలు ఆడుతూ స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. అందులోనూ ప్రపంచ ఆదరణ కలిగిన క్రీడ క్రికెట్ టోర్నమెంట్ ఫిజియో థెరపిస్టులకు తొలి సారిగా నిర్వహించడం అందులో స్వాతి సంస్థ భాగస్వామ్యం కలిగి ఉండడం ఆనందంగా ఉందన్నారు. సమాజానికి ఆరోగ్యం ఇచ్చే వైద్యులు తామూ ఆరోగ్య ప్రదాయినిగా క్రీడలను ఎంచుకుని ఉత్సాహంగా పాల్గొని ఇతర రంగాలకూ మార్గదర్శకంగా నిలిచారని కొనియాడారు. ఆద్యంతం ఆహ్లాదంగా జరిగిన ఈ పోటీలలో రెడ్, ఎల్లో, బ్లూ జట్లు పాల్గొన్నాయి. ప్రథమ ఇన్నింగ్‌లో బ్లూకి ఎల్లోకి జరిగిన మ్యాచ్‌లో బ్లూ విజయం సాధించింది. అనంతరం రెడ్‌కి ఎల్లోకి జరిగిన మ్యాచ్‌లో ఎల్లో విజేతగా నిలిచింది. అనంతరం ఫైనల్స్ బ్లూ ఎల్లో జట్లు ఆడాయి. మొదటి ఇన్నింగ్‌లో బ్లూ టీమ్ 15 ఓవర్లు ఆడి 116 పరుగులు చేసింది. రెండవ ఇన్నింగ్‌లో ఎల్లో టీమ్ 13.1 ఓవర్లు ఆడి 118 పరుగులు చేసి విజయం సాధించింది. బ్లూ జట్టు కెప్టెన్‌గా డాక్టర్ హేమంద్, ఎల్లో జట్టు కెప్టెన్‌గా డాక్టర్ ఎన్. ప్రదీప్ వ్యవహరించారు. మ్యాన్ ఆఫ్‌ది సీరీస్ కార్తీక్ రెడ్డి అందుకున్నారు. టోర్నమెంట్ కో-ఆర్డినేటర్‌గా డాక్టర్ ఎన్. ప్రదీప్, టోర్నమెంట్ పి.ఆర్.ఓగా డాక్టర్ ఎం. రవిరాజ్ వ్యవహరించారు.



చుక్కలు చూపిస్తున్న హీరోయిన్



కొంతమంది హీరోయిన్లు దర్శక నిర్మాతలకు చుక్కలు చూపిస్తున్నారు. గొంతెమ్మ కోర్కెలు కోరుతూ షూటింగ్ సరిగా సాగనీయకుండా అడ్డుకుంటున్నట్టు ప్రవర్తిస్తున్నారు. అలాంటి వారిలో మొదటిస్థానం బాలీవుడ్ ముద్దుగుమ్మ ఊర్వశి రౌతెలాకే ఇవ్వాలి. మోడల్ ఊర్వశి రౌతెలా ప్రస్తుతం భానుమతి అనే సినిమాలో నటిస్తోంది. మహేంద్ర దరివాల్ దర్శకత్వం వహిస్తున్న సినిమా. వర్జినిటీపై వస్తున్న సినిమా ఇది. ఊర్వశికి కోస్టార్ గా యంగ్ నటుడు గౌతమ్ గులాటి నటిస్తున్నాడు. ఈ చిత్ర షూటింగ్ ముంబైలో జరుగుతోంది. ఈ షూటింగ్లో ఊర్వశి ముప్పతిప్పలు పెడుతోంది. తనకు తాను ఎంచుకున్న కొన్ని ఫైవ్ స్టార్ హోటల్స్ నుంచి ఫుడ్ తెప్పించాలని పట్టుబడుతోంది. షూటింగ్ కువస్తూ కారులో ప్రయాణిస్తూనే పీఏ చేత ఆ రోజు తనకు కావాల్సిన మెనూ ని ఆర్డర్ ఇస్తోంది. షూటింగ్ జరుగుతున్న దగ్గర్లో ఉన్న రెస్టారెంట్‌ల నుంచి కాకుండా... కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉన్న హోటల్స్ నుంచి ఫుడ్ తెప్పించమని గొడవ చేస్తోంది. రోజుకు కేవలం ఆమె ఫుడ్ బిల్లే అయిదువేల రూపాయలు దాటిపోతోందట. ఒక్కోసారి తన తల్లిదండ్రులకు కూడా ఫుడ్ బుక్ చేసి... చిత్ర యూనిట్ చేతే ఇంటికి చేరేలా చేస్తోంది. తాను తినగా మిగిలిన ఆహారాన్ని కూడా ప్యాక్ చేసి ఇంటికి పంపేస్తోంది. ఆమె చీప్ ప్రవర్తనకు చిత్రయూనిట్ మొత్తం విసిగిపోతోంది. గంటన్నర సేపు బ్రేక్ తీసుకుని... షూటింగ్ ముందుకు సాగనీయడం లేదు. ఊర్వశి రౌతెలా అంటేనే ఇప్పుడు ఆ చిత్రయూనిట్ చిరాకు పడుతోంది.

కాలాకి ఎఫెక్ట్ తప్పేలా లేదు!!



సౌత్ సూపర్ స్టార్ రజినీ కాంత్ సినిమా కాలాపై ప్రస్తుతం అంచనాలు ఏ రేంజ్‌లో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. టీజర్ ఇప్పటికే సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. అయితే రజినీకాంత్ సినిమాలకు విదేశాల్లో కూడా మంచి క్రేజ్ ఉన్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఓవర్సీస్ లోని యూఎస్ లో రజినీకాంత్ ప్రతి సినిమా డాలర్ల వర్షాన్ని కురిపిస్తుంది. ఇక ఏప్రిల్ 27న రిలీజ్ కాబోయే కాలా సినిమాను కూడా అక్కడ బారి స్థాయిలో రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. అయితే కాలా సినిమాకు ఒక భారీ సినిమా ఎఫెక్ట్ పడనుంది. ఆ సినిమా ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ 4న రిలీజ్ చేయాలని అనుకున్నారు. ఏప్రిల్ 27న రిలీజ్ చేయాలని ఆ సినిమా నిర్మాణసంస్థ మార్వెల్ స్టూడియోస్ వారు రీసెంట్ గా తెలియజేశారు.



Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832**

విద్యుత్ సలహా సంఘం సమావేశం వాయిదా

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
పట్టణంలోని గవరపాలెం సంతబయలు ఎదురుగా ఇండోర్ సబ్‌స్టేషన్‌లో అనకాపల్లి నియోజకవర్గం విద్యుత్ ఉప కేంద్రం సలహా సంఘం సమావేశం శనివారం జరగవలసిన సమావేశం ఈ నెల 8వ తేదీకి వాయిదా పడిందని ఎలక్ట్రికల్ ఏఈ సూర్యప్రకాశ్ తెలిపారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గ్రహించాలని కోరారు.



రహదారికి మోక్షం

తీరనున్న సత్యవరం గ్రామస్తుల కష్టాలు

మాడుగుల, న్యూస్‌లీడర్:
సత్యవరం గ్రామం నుంచి వమ్మలి కాటా వరకు ప్రయాణం చేయాలంటే నరకప్రాయంగా ఉండడంతో ఆందోళన చెందుతున్న రైతులు, విద్యార్థుల కష్టాలు తీరనున్నాయి. ఈ రహదారికి మాడుగుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గవిరెడ్డి రామానాయుడు రూ.85లక్షలు నిధులు మంజూరు చేయడంతో రహదారి పనులు ప్రారంభమయ్యాయి. ఎన్నో సంవత్సరాలుగా ఈ రహదారి నిర్మాణానికి నోచుకోలేదు. ఈ రహదారిపై ప్రయాణం చేయాలంటే రైతులు, విద్యార్థులు భయపడేవారు. గతుకులతోను, మట్టితోను ఉన్న కారణంగా వర్షాకాలంలో వాహనాలు బురదలో దిగబడిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఎట్టకేలకు రహదారిపై తారురోడ్డు నిర్మాణం జరుగుతుండడంతో వమ్మలి కాటాకు చెరకు రవాణా చేసే రైతులు, కింతలి వమ్మలి గ్రామాలలో చదువుకునే విద్యార్థులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రైతుల కష్టాలు తీరాయి



ఎన్నో సంవత్సరాలుగా రైతులు ఈ రహదారిపై చెరకును కాటాకు తీసుకొని వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడేవారు. తారురోడ్డు నిర్మించడం వలన రైతుల కష్టాలు తీరాయి.

గవిరెడ్డి శ్రీనివాసరావు,
రైతు, సత్యవరం.

గ్రామస్తుల కష్టాలు తీరాయి



సత్యవరం గ్రామం నుంచి ప్రయాణం చేసే విద్యార్థులు వాహనదార్లు మట్టిరోడ్డు వలన చాలా కష్టాలు పడేవారు. ఈ రహదారి నిర్మించడం వలన వారి కష్టాలు గట్టెక్కాయి.

జాజిమొగ్గల నర్సింహమూర్తి,
గ్రామస్తుడు, సత్యవరం.

ముగిసిన వడ్డాది వెంకన్న కళ్యాణోత్సవాలు

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్:
మండలంలోని వడ్డాదిలో ఆరు రోజుల పాటు నిర్వహించిన వెంకటేశ్వరస్వామి 145వ వార్షిక కళ్యాణోత్సవాలు ప్రశాంతంగా ముగిసాయి. గత నెల 25వతేదీ ఆదివారం రాత్రి స్వామివారి దొంగపెళ్లితో ప్రారంభమైన ఉత్సవాలు శనివారం రాత్రి పుష్పయాగోత్సవంతో ముగియనున్నాయి. చివరిరోజున ఈ సందర్భంగా స్వామివారికి వివిద రకాల పుష్పాలతో పుష్పాంజలి, పవళింపు సేవ నిర్వహించారు. స్వామివారిని, అమ్మవార్లను ఊయలలో వేసి, అద్దాలలో భక్తులకు చూపించారు. చివరి రోజు శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఉత్సవాలలో భాగంగా ఆరు రోజుల పాటు అఖండ హరినామ సంకీర్తనలు నిర్వహించారు. వడ్డాదికి చెందిన అల్లంకి మహాలక్ష్మి, కోవెల వెంకటరమణల ఆధ్వర్యంలోని భజనబృందం భక్తులకు సేవలు చేస్తూ వినసొంపైన కీర్తనలు వినిపించారు. వీరిని దర్మకర్త దొండా కన్నబాబు , తదితరులు అభినందించారు. ఉత్సవాలలో ఆరు రోజుల పాటు శ్రీవారి భక్తులకు ఉచిత అన్నసమారాధన నిర్వహించారు. కొండపైకి రోడ్డు నిర్మించడం వలన గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది భక్తుల సంఖ్య పెరిగిందని దేవాదాయ అధికారులు తెలిపారు. వసంతోత్సవం సందర్భంగా శుక్రవారం జంక్షన్ నుండి ఆలయం వరకు రోడ్లన్నీ భక్తుల రద్దీతో కనిపించాయి. శ్రీవారికి శుక్రవారం వసంతోత్సవం, చక్రస్నానం శనివారం పుష్పాంజలి సేవ ఘనంగా నిర్వహించారు.


శ్రీవారికి పుష్పాంజలి సేవ

ఘనంగా ప్రపంచ వన్య ప్రాణి దినోత్సవం


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నర్సీపట్నం, న్యూస్‌లీడర్: మార్చి 3న ప్రపంచ వన్య ప్రాణి దినోత్సవం సందర్భంగా నర్సీపట్నం డిఎఫ్ఓ డాక్టర్ జి.శేఖర్‌బాబు ఆధ్వర్యంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. వన్య ప్రాణాలను సంరక్షిద్దాం..పర్యావరణ సమతూల్యతను కాపాడుదామని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డిఎఫ్ఓ మాట్లాడుతున్న ప్రతీ ఏడాది మార్చి 3న ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. పులుల, సింహాల సంరక్షణ కోసం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. దేశం మొత్తం మీద 2200 పులులు ఉన్నాయని, వాటి సంరక్షణ కేంద్రాలు 50 ఉన్నాయన్నారు. ఏపిలో నాగార్జునసాగర్‌లో ఒకటే ఉందని, దానిలో 40 పులలు మాత్రమే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కేడిపేట ఫారెస్ట్ రేంజర్ మహ్మద్ షఫీ, నర్సీపట్నం రేంజర్లు, జెడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు, పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిజి.నాథ్ పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు రైతు దుర్గాప్రసాద్

మాడుగుల, న్యూస్‌లీడర్:
వృద్ధాప్యంలో ఎవరైనా విశ్రాంతి తీసుకోవాలని అనుకుంటారు. కాని మాడుగులకు చెందిన రైతు దుర్గా ప్రసాద్ 72 సంవత్సరాల వయస్సులో ఒక్కరే స్వంతంగా పూలమొక్కలు, జామతోటలకు నీరు పోసి తానే స్వయంగా పండిస్తున్నారు. ఐదు ఎకరాల స్థలంలో జామతోట, గులాబి జామ్ తోటలు వేసి చక్కెర వ్యాధి ఉన్నవారికి చౌకుగా తక్కువ ధరకే అందిస్తున్నారు. వీటితో పాటు మునగ, అరటితో పాటు కూరగాయలు పండిస్తున్నారు. 30 సెంట్ల భూమిలో గులాబి, మందార, నందివర్ధనం, సంపంగి, బంతిపువ్వులు తోటలు వేసి నిత్యం మోదకొండమ్మ అమ్మవారికి నిత్యపూజకు పువ్వులు 15 సంవత్సరాలుగా అందిస్తున్నారు. వీటితో పాటు కనకంబరాలు, కాగడ మల్లి, విరజాజి పూలచెట్ల పెంపకం చేసి బయట ప్రాంతాలకు పంపే ఏర్పాటు చేశారు. తానే స్వయంగా పనిచేస్తూ తోటలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ ఆదర్శవంతమైన రైతుగా పేరు సంపాదించారు.



సమావేశానికి హాజరుకాని అధికారులపై

చర్యలు తీసుకోవాలి: ఎమ్మెల్యే అనిత

నక్కపల్లి, న్యూస్‌లీడర్:
మండల పరిషత్ సమావేశానికి హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అనిత ఎంపీడీవోకి ఆదేశించారు. మండల కేంద్రమైన నక్కపల్లిలో శనివారం జరిగిన ఎంపీపీ లావణ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే అనిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ గృహ నిర్మాణాలు చేపట్టినపుడు ఎన్నో అవకతవకలు జరిగాయని, దీనివలన పేదలు ఎంతోమంది నష్టపోయారని అన్నారు.
నష్టపోయిన పేదలకు గృహ నిర్మాణాలు చేపట్టడానికి ముఖ్యమంత్రితో మాట్లాడుతానని అన్నారు. గ్రామ స్థాయిలో గృహ నిర్మాణాలు చేపట్టినప్పుడు జన్మభూమి కమిటీ సభ్యులకు తెలియపరిచి పనులు చేపట్టాలని ఆమె అన్నారు. ఈ నియోజకవర్గంలో గృహ నిర్మాణానికి సంబంధించి ఇంతవరకు డీఈ లేకపోవడంపై జిల్లా పీడీతో ఫోనులో మాట్లాడి వెంటనే డీఈని నియమించాలని ఆదేశించారు. మండలంలో గల హైస్కూళ్లకు ప్రహరీగోడలు నిర్మించడానికి, మరుగుదొడ్లు నిర్మించడానికి, పాడైపోయిన పాఠశాల భవనాల స్థానంలో కొత్త భవనాలు నిర్మించడానికి 43కోట్లు నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే అన్నారు. ఉపాధి హామీ పథకంలో కూలీలకు వేతనాలు ఇచ్చేటప్పుడు వారికి ఏ పని నిమిత్తం ఇస్తున్నారో తెలియపరచాలని ఏపీవోకి తెలిపారు.
నక్కపల్లి విద్యుత్‌శాఖ ఏఈ ఏనాడూ ఈ సమావేశాలకు హాజరుకాలేదని వెంటనే ఏఈకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఎంపీడీవోకి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాణి అమ్మాజీ, ఈవోపీఆర్డీ పీఎస్‌కుమార్, మండల ఉపాధ్యక్షుడు వై.రమణ, జిల్లా కోఆప్షన్ సభ్యుడు కె.కొండబాబు, సర్పంచులు, అధికారులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

డ్రైవింగ్ లైసెన్సుల మేళా

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
పట్టణంలో దైట్ ఇంజనీరింగు కళాశాలలో శనివారం డ్రైవింగు లైసెన్సుల టెస్ట్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు ప్రారంభించారు. జిల్లా ట్రాన్స్‌పోర్టు కమిషనర్ వెంకటేశ్వరరావు, అనకాపల్లి ఆర్టీవో ఖాన్ పాల్గొని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులకు, కారు డ్రైవింగు లైసెన్సులు పొందే విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఎల్ఎల్ఆర్ ఉన్న విద్యార్థిని విద్యార్థులకు డ్రైవింగు లైసెన్సు పొందేందుకు ఈ మేళాను ఏర్పాటు చేశామని కళాశాల కరస్పాండెంట్ దాడి రత్నాకర్ తెలిపారు. సుమారు ఐదు వందల మంది విద్యార్థులు ఈ మేళాలో పాల్గొన్నారు. టెస్ట్‌లో పాసైన విద్యార్థులకు లైసెన్సులు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.నాగేశ్వరరావు, డీన్ కె.రామారావు, కళాశాల ఎన్‌హెచ్‌ఎస్ సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.


మేళాను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ చలపతిరావు

సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
పట్టణంలోని సుబ్రహ్మణ్యం కాలనీలో శనివారం ఉదయం నూతన దేవాలయంలో శ్రీసీతారామ లక్ష్మణ హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానాలు, దేవదాయ ధర్మదాయశాఖ ఆర్థిక సహకారంతో హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ సహకారంతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన దేవాలయంలో సీతారామ లక్ష్మ, హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ అతి వైభవంగా జరిగింది. వేద పండితుల నడుమ గత మూడు రోజుల నుంచి విగ్రహాకు ప్రత్యేక పూజలు జరిపించి శనివారం గోపూజ, యజ్ఞ, యాగాదులు నడుమ ఈ విగ్రహాలు ప్రతిష్టా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గంగుపాము నాగేశ్వరరావు, కోరుకొండ సాంబశివరావు, మండల కమిటీ నుంచి దాడి వెంకటరావు, విత్తనాల వెంకటలక్ష్మి, పెద్దలు, వెంకట కుటుంబ కేశవదార్యులు, అనకాపల్లి డివిజన్ ప్రచారక్ ఆడారి గంగాధర్, మండల ధర్మ ప్రచారక్ గంగుపాము తాతారావు, గ్రామస్తులు, రాజు, దేవాలయ కమిటీవారు పాల్గొన్నారు.


విగ్రహాలు ప్రతిష్టిస్తున్న దృశ్యం

6న మోదకొండమ్మ అమ్మవారి తీర్థం



మాడుగుల, న్యూస్‌లీడర్:
ఉత్తరాంధ్ర ఇలవేల్పు మాడుగుల మోదకొండమ్మ తీర్థ మహోత్సవం ఆరవ తేదీ మంగళవారం ఘనంగా నిర్వహించడానికి ఆలయ కమిటీ పూర్తి ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమంలో శనివారం ఉదయం ఆలయ కమిటీ ఛైర్మన్ పుప్పాల అప్పలరాజు మాట్లాడుతూ తీర్థంలో తెల్లవారు నుంచి అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు, అభిషేకాలు ఏర్పాటు చేశామని తెలిపారు. మధ్యాహ్నం తీర్థంలో ఎడ్ల పందాలు, గుర్రం పందాలతో పాటు నేల వేషాలు, మందుగుండు ఏర్పాటు చేశామన్నారు. రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సాయంత్రం ఆరు గంటల నుంచి తొమ్మిది గంటల వరకు ఎన్‌టిఆర్ కళాక్షేత్రం స్టేజ్‌పై డ్యాన్సు బేబీ డ్యాన్సు, రాత్రి పది గంటలకు ప్రేమ్‌కుమార్ ఆర్ట్స్ రికార్డింగ్ డ్యాన్సు, దసరా స్టేజ్‌పై పౌరాణిక వార్ సీన్‌లు, సతకంపట్టు వద్ద డ్యాన్స్ హంగామా ఏర్పాటు చేశామని తెలిపారు.

వేసవిలో తాగునీటి సమస్య నివారించాలి

ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు



మాట్లాడుతున్న ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు

నాతవరం, న్యూస్‌లీడర్:
వేసవి సమీపించడంతో గ్రామాల్లో తాగునీటి సమస్య నివారించాలని ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు అధికారులను ఆదేశించారు. శనివారం వెలుగు భవనంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ వేసవిలో నీటి కొరత తీవ్రంగా ఉంటుందన్నారు. కావున ఇప్పటి నుంచే సంబంధిత అధికారులు గ్రామాల్లో నీటి సౌకర్యాలను పరిశీలించి వాటి మెరుగుకు కృషి చేయాలన్నారు. తాగునీటి కొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో పారిశుద్యం మెరుగుపర్చాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వాటిని అర్హులైన వారికి అందేలా చూడాలన్నారు. అనంతరం ఏపిఎం మంగ, ఎంఇఓ టి.అమృతకుమార్, వివిధ శాఖల అధికారులు వారివారి శాఖలకు సంబంధించిన సమాచారాలను సమావేశంలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, తాండవ జలాశయ చైర్మన్ పారుపల్లి కొండబాబు, వైస్ ఎంపిపి వీసం చిట్టిబాబు, సూపరిండెండెంట్ సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా సాధనకై దీక్షలు



దీక్షలు చేస్తున్న సిపిఐ, సిపిఎం నాయకులు

నాతవరం, న్యూస్‌లీడర్:
ప్రత్యేక హోదా సాధనకై నాతవరంలో సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో దీక్షలు చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా వెంటనే ఇవ్వాలని, కేంద్రం హామీలు వెంటనే నెరవేర్చాలని, ప్రత్యేక హోదా ఏపి సంజీవని అని, ఏపికి కేంద్రం వెంటనే ప్రత్యేక హోదా, రైల్వేజోన్ ప్రకటించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి డి.అజయ్‌బాబు, సిపిఎం మండల కార్యదర్శి అడిగర్ల రాజు, సిపిఐ నాయకులు మాసర్ల రాజు, ఇ.మాణిక్యం, వి.వరహాలరావు, సిపిఎం నాయకులు పి.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీల విజేత విశాఖ

రోలుగుంట, న్యూస్‌లీడర్: కుసర్ల పూడి గ్రామంలో శ్రీదేవీ పెద్దింట మ్మ తల్లి జాతర మహోత్సవాల సందర్భంగా స్థానియ యువత సౌజన్యంతో సర్పంచ్ గండి తాతాజి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో చోడవరం, రోలుగుంట, రావికమతం, మాకవరపాలెం, విశాఖపట్నం, గొలుగొండ నుంచి 14 టీములు పాల్గన్నాయి. ఎస్ఐ సిహెచ్.హరికృష్ణ, సర్పంచ్ తాతాజీ ఆటగాళ్లను పరిచయం చేసుకొని ప్రారంభించారు. ఎంతో ఉత్సాహంగా పాల్గన్న ఆటగాళ్ళు తమ ప్రతిభ చూపించారు. అంపైర్‌గా పితాని నాగేశ్వరరావు వ్యవహరించారు. ఈ పోటీల్లో విశాఖ(ప్రథమం), పిఎస్‌పేట (ద్వితీయ), దొనూరు తృతీయ స్థానాలు దక్కించుకున్నారు. నిర్వా హకులు ప్రకటించిన మాదిరిగా నగదు బహుమతిని ముఖ్య అతిధుల చేతుల మీదుగా పంపిణీ చేస్తామని నిర్వాహకులు పైల రమేష్, పోలిరెడ్డి గణేష్ చెప్పారు.

5నుంచి కొత్త భవనంలోకి కోర్టులు


నర్సీపట్నం, న్యూస్‌లీడర్: నర్సీప ట్నంలో రూ.3.5కోట్ల ఖర్చుతో నిర్మించిన భవన సముదాయంలో ఈ నెల 5వ తేదీ నుంచి న్యాయ స్థానాలన్నీ నిర్వహించనున్నారు. పట్టణంలోని చింతపల్లి రోడ్డులో అయ్యన్న కాలనీ ఆనుకొని ప్రభు త్వ డిగ్రీ కళాశాల పక్కన కొత్త భవనాలు నిర్మించారు. హైకోర్టు న్యాయమూర్తి ఇటీవల వీటిని ప్రారంభించారు. రికార్డులు, ఫర్నీ చర్ తరలింపు తదితర పనులు ఇప్పుడు జరుగుతున్నాయి. సీనియ ర్ సివిల్ జడ్జి కోర్టు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఇకపై ఈ కొత్త భవనంలోనే నిర్వహిస్తారని బార్ అసోసియేషన్ కార్యదర్శి రుత్తల అప్పారావు, ఉపాధ్యక్షులు తమరాన గంగరాజు తెలిపారు.

బొజ్జన్న కొండ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడంపై హర్షం

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
ప్రముఖ బౌద్ధ క్షేత్రం బొజ్జన్నకొండను 7 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేసేందుకు శ్రీకారం చుట్టడం అభినందనీయమని సిద్దార్థ సోషల్ సర్వీస్ కల్చరల్ అసోషియేషన్ అధ్యక్షుడు బల్లా నాగభూషణం అన్నారు. శనివారం బొజ్జన్నకొండవద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రఖ్యాతిగాంచి ఈ క్షేత్రాన్ని అభివృద్ధి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడం హర్షనీయమన్నారు. అలాగే ఈ క్షేత్రాన్ని అభివృద్ధిచేసి ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ సమావేశంలో మొల్లి గంగాధరరావు, ఆర్.రామకృష్ణ, ఎం.బాబూరావు, ఇ.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాగభూషణం

రవీంద్రభారతిలో ఇంగ్లీషు క్లబ్


విద్యార్థులతో స్కూలు ప్రిన్సిపాల్ సాగర్

అనకాపల్లి, న్యూస్‌లీడర్: స్థానిక దాసరగెడ్డ రోడ్డులో ఉన్న వీరంద్రభారతి స్కూలులో శనివారం ఇంగ్లీషు క్లబ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజేతలైన విద్యార్థులకు వారి తల్లిదండ్రులు చేతులమీదుగా ప్రశంసాపత్రాలను అందజేశారు. విద్యార్థులలో ఇంగ్లీషు పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచడం, వారిలో ఆత్మవిశ్వసాన్ని నెలకొల్పడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని స్కూలు ప్రిన్సిపాల్ పి.సాగర్ తెలిపారు. విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలంటే ప్రస్తుత సమాజంలో ఇంగ్లీషు అవశ్యకతను గుర్తించి ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ కె.రవికుమార్, డీఐ మూర్తి, జోనల్ డీన్ వసంత, జోనల్ ఇన్‌ఛార్జి వెంకటేష్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను నెరవేర్చిన సీఎం

ఎమ్మెల్యే బండారు

పరవాడ, న్యూస్‌లీడర్: మండలంలోని ఈబోనంగి పంచాయతీ బొద్దపువానిపాలెం గ్రామంలో ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను శనివారం పెందుర్తి శాసన సభ్యులు బండారు సత్యనారాయణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బోనంగిలో చెత్తతో సంపద తయారీ కేంద్రం, శ్మశాన వాటిక, సీసీరోడ్లకు సుమారు 20 లక్షల రూపాయలు, బొద్దపువానిపాలెంలో కళ్యాణ మండపంనకు 27లక్షల రూపాయల ప్రభుత్వ నిధులు మంజూరయ్యాయన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఎన్నికలలో ఇచ్చిన హామీలను 90శాతం నెరవేర్చారన్నారు. టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, జెడ్పీటీసీ పైలా జగన్నాథరావు, ఎంపీడీవో కరుణకుమారి, ఈవోఆర్డీ హేమసుందర్, గ్రామ సర్పంచ్ బొద్దపు నూకరత్నం, ఎంపీటీసీ గొర్లి శ్రీనివాసరావు, బూడిద గోవింద, మేడిశెట్టి బాలజీ పాల్గొన్నారు.


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బండారు

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: మండలంలోని వడ్డాది వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవాలలో ముఖ్యఘట్టమైన నాగవల్లి వసంతోత్సవం సందర్భంగా శుక్రవారం ఆలయం వద్ద, స్థానిక నాలుగు రోడ్ల కూడళ్లలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. బులితెర,సినీ నృత్య కళాకారుల ఆట పాటలతో సభా ప్రాంగణాలు దద్దరిల్లాయి.జాన్సీ వ్యాఖ్యానం, రమేష్ డ్యాన్స్ బృందం ఆటపాటలు, కామెడీ డ్యాన్సులు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగా ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త దొండా కన్నబాబు, వైస్ ఎంపీపీ దాడి సూర్యనాగేశ్వరరావులు రమేష్ డ్యాన్సు బృంధాన్ని, యాంకర్ జాన్సీలను అభినందించారు. తెల్లవారు వరకు గ్రామంలో రోడ్లన్నీ జనంతో కిక్కిరిసాయి.


ఢిల్లీలో ధర్నాకు బయలుదేరి వెళ్లిన వైసీపీ నాయకులు



అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
రాష్ట్ర ప్రతిపక్షనేత, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్‌మంతర్‌వద్ద నిర్వహించే ధర్నాకు అనకాపల్లి నియోజకవర్గం నుంచి వైసీపీ నాయకులు శనివారం బయలుదేరి వెళ్లారు. ఏపీకి ప్రత్యేక హెూదా, విభజన చట్టంలోని హామీలు తదితర అంశాలను కోరుతూ జగన్ ఈ ధర్నాను చేపట్టడం జరిగిందని వైసీపీ నాయకులు తెలిపారు. ఈ ధర్నాకు రాష్ట్రం నలుమూలల నుంచి వైసీపీ కార్యకర్తలు, నాయకులు వస్తున్నార న్నారు. ఢిల్లీకి బయలుదేరి వెళ్లినవారిలో పట్టణ వైసీపీ అధ్యక్షుడు మందపాటి జానకీరామరాజు, అనకాపల్లి, కశింకోట మండలాల వైసీపీ అధ్యక్షులు గొర్లి సూరిబాబు, గొల్లవిల్లి శ్రీనివాసరావు, వైసీపీ నాయకుడు శ్రీధర్‌రాజులు ఉన్నారు.

నూకాంబిక అమ్మవారి ఘటాల ఊరేగింపు ప్రారంభం

16న కొత్త అమావాస్య జాతర



అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు గవరపాలెం శ్రీ నూకాంబిక అమ్మవారి ఘటాల ఊరేగింపు కార్యక్రమం ప్రారంభమైంది. అమ్మవారి కొత్త అమావాస్య జాతరలో భాగంగా 15రోజులపాటు అమ్మవారి ఘటాలను ఊరిగింపు నిర్వహించారు. ఈ ఘటాలను ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ శిరస్సుపై ఉంచుకొని ఆలయ ప్రాంగణంలో ఊరేగింపు నిర్వహించారు. అదేవిధంగా ఈ నెల 16 అమ్మవారి కొత్త అమావాస్య జాతర, 17న పండగను, 18న ఉగాది ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పీలా తెలిపారు. అలాగే ఏప్రిల్ 16వ తేదీన అమ్మవారి నెలపండగను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో ఎస్.సుజాత, కొణతాల వెంకటరావు, పీలా వెంకటజగ్గారావు, మళ్ల సురేంద్ర, బీఎస్ఎంకే జోగినాయుడు, ఆడారి జగన్నాథరావు, పచ్చికోరు రాము పాల్గొన్నారు.